RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

18 జూన్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:16



## గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించండి...

**ముగ్గురు అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**తొలి దశలో నాలుగు ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు**

**అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి రాష్ట్రంలో గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సీఎం నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని... స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సీఎం సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలని సీఎం సూచించారు. భక్తులు అత్యధిక భక్తిశ్రద్ధలతో సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సీఎం సూచించారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని సీఎం తెలిపారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని సీఎం స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సీఎంకు అందజేశారు. సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దంపతులను కలిసిన మంత్రి వివేక్ దంపతులు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 17:తెలంగాణ రాష్ట్ర గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డ వివేక్ వెంకటస్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులను జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్రాభివృద్ధి, రైతుల సంక్షేమం, కార్మికుల హితానికి సంబంధించి పలు అంశాలపై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి వెంట ఆయన సతీమణి సరోజ కుమారుడు పెద్దపల్లి ఎంపీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ లు ఉన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయ కుట్రలో భాగంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది

**టీపిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**

**2018లో ఫోన్ ట్యాపింగ్ కారణంగానే కాంగ్రెస్ ఓడిపోయింది.**

**650 మందికి పైగా కాంగ్రెస్ కీలక నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారు.**

**కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాదు, బీజేపీ, టీడీపీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు**




హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో స్పందించారు. రాజకీయ కుట్రలో భాగంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ హేయమైన చర్యలకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ కార్యాలయంలో వాగ్మూలం అనంతరం మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. "ఫోన్ ట్యాపింగ్ కేసులో నా నెంబర్ కూడా ఉందని అధికారులు సమాచారం అందించారు. నిష్పక్షపాతంగా సిట్ అధికారులకు నా వాంగ్మూలాన్ని అందించాను" అని టీపీసీసీ చీఫ్ తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్ ఒక ప్రజాస్వామ్య విరుద్ధ చర్యగా, మహేష్ గౌడ్ అభివర్ణించారు. 2023 ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తో కలిసి వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో సీఎస్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకునే విధంగా వ్యవహరించింది. ఇతర రాజకీయ పార్టీలు లేకుండా చేయాలనే దురుద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నేతల ఫోన్లను ట్యాప్ చేశారు.2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ఫోన్ ట్యాపింగ్ ఒక ముఖ్య కారణమని వివరించారు. "కేవలం కాంగ్రెస్ నాయకులే కాకుండా మొత్తం 650 మందికి పైగా ఫోన్లు ట్యాప్ చేశారు" అని తెలిపారు.

ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ నేతలు హార్డ్ డిస్కులను ధ్వంసం చేసినట్టుగా ఆరోపించారు. మేము ఓడిపోయిన ప్రతి నియోజకవర్గంలో మా ఫోన్లను ట్యాప్ చేశారు. అప్పటి సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ, హోం సెక్రటరీలు రాజకీయ నేతలకు తలొగ్గి ట్యాపింగ్ జరిపించారు.

ప్రభాకర్ రావు వంటి హోదా లేని అధికారిని ఐజీ హోదాలో కూర్చోబెట్టి ట్యాపింగ్ చేయించారు.మమ్మల్ని నక్సలైట్ల సానుభూతిపరులుగా చూపించాలన్న కుట్రలో భాగంగా ఈ చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడ్డారు.

ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్‌తో పాటు సంబంధిత అధికారులను శిక్షించాలి.ఎవరినీ ఉపేక్షించేది లేదు. దేశంలో ఫోన్ ట్యాపింగ్ కేసును ప్రత్యేకంగా సుప్రీంకోర్టు కూడా చూసింది.

## నేడే గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రెసెంటిషన్.

**ముఖ్య అతిథిగా పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి 18వ తేదీన బుధవారం నాడు సాయంత్రం 4 గంటలకు సచివాలయంలోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి కార్యాలయంలో అల్ పార్టీ పార్లమెంట్ సభ్యులకు గోదావరి.. బనకచర్ల ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రెసెంటిషన్...

అఖిలపక్ష ఎంపీ లను అన్ని పార్టీల లోక్ సభ, రాజ్యసభ స్వయంగా ఆహ్వానించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతోపాటు బీజేపీ, బి ఆర్ ఎస్, ఎం.ఐ.ఎం లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు లేఖలు పంపి స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి ప్రతిపాదించిన గోదావరి - బంకచర్ల ప్రాజెక్టుపై ప్రదర్శన మరియు చర్చ - తెలంగాణలోని అన్ని పార్టీల గౌరవనీయ పార్లమెంటు సభ్యుల నుండి సూచనలు ఆహ్వానించబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బంకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదించింది మరియు ఈ ప్రతిపాదనలను భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖలు మరియు ఆర్థిక మంత్రిత్వ శాఖకు సమర్పించింది. ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డు మరియు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోంది. ఊహించిన విధంగా ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజల నీటి హక్కులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

గోదావరి బంకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొంటూ, నేను జనవరి 22, 2025న గౌరవనీయులైన కేంద్ర ఆర్థిక మరియు జలశక్తి మంత్రులకు భారత ప్రభుత్వానికి లేఖలు రాశాను మరియు దానికి కారణాన్ని కూడా చెప్పాను. (లేఖ జతచేయబడింది)

గోదావరి-బంకచర్ల అనుసంధాన పథకం యొక్క DPR భారత ప్రభుత్వానికి అందలేదని మరియు అది అందిన తర్వాత, GoI దానిని "ప్రస్తుత మార్గదర్శకాలు, ప్రస్తుత ట్రిబ్యునల్ అవార్డులు/అంతర్ రాష్ట్ర ఒప్పందాలు మరియు APRA, 2014 కింద వివిధ నిబంధనల ప్రకారం" పరిశీలిస్తుందని హామీ ఇస్తూ, గౌరవనీయ కేంద్ర జల శక్తి మంత్రి శ్రీ CR పాటిల్ జీ 2025 మే 28న నాకు సమాధానం ఇచ్చారు.

నేను, గౌరవనీయ ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రభుత్వం మరియు A. రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి C R పాటిల్‌ను కలిశాము జూన్ 03, 2025న న్యూఢిల్లీలో జల్ శక్తి కోసం మరియు ఇతర సమస్యలతో పాటు, గోదావరి బంకచర్ల ప్రాజెక్టుపై మా అభ్యంతరాలను తెలియజేసాము (పేరా 4లో గోదావరి - బంకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రాసిన లేఖ: 03 మార్చి 2025 జతచేయబడింది).

గోదావరి-బంకచర్ల లింక్ పథకంపై మా అభ్యంతరాలను తెలుపుతూ నేను మళ్ళీ జూన్ 13, 2025న కేంద్ర జలశక్తి మంత్రి కి లేఖ రాశాను (లేఖ జతచేయబడింది). ఈ లేఖలో,

జూన్ 03, 2025న న్యూఢిల్లీలో జల్ శక్తికి మరియు ఇతర సమస్యలతో పాటు, గోదావరి బంకచర్ల ప్రాజెక్టుపై మా అభ్యంతరాలను తెలియజేశాము (గౌరవనీయ ముఖ్యమంత్రి తేదీ: 03 మార్చి, 2025న గోదావరి - బంకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాసిన లేఖ పేరా 4లో జతచేయబడింది).

గోదావరి-బంకచర్ల లింక్ పథకంపై మా అభ్యంతరాలను తెలుపుతూ గౌరవనీయులైన కేంద్ర జల శక్తి మంత్రి గోల్డ్‌మన్‌కు నేను మళ్ళీ జూన్ 13, 2025న ఒక లేఖ రాశాను (లేఖ జతచేయబడింది). ఈ లేఖలో, ప్రస్తుతం జల్ శక్తి మంత్రిత్వ శాఖ %జబొజ% సమీక్షలో ఉన్న గోదావరి-బంకచర్ల పథకం యొక్క ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని నేను అభ్యర్థించాను.

పైన పేర్కొన్న అంశాలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి చర్యలు తీసుకోవడానికి లిజూన్ 18, 2025న సాయంత్రం 4:00 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో జరిగే సమావేశంలో పార్లమెంటు సభ్యులందరి (లోక్‌సభ మరియు రాజ్యసభ రెండూ) అభిప్రాయాలు/సూచనలను తీసుకోవాలని ప్రతిపాదించబడింది.

తెలంగాణ ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. భారత ప్రభుత్వ బొగ్గు మరియు గనుల శాఖ కేంద్ర క్యాబినెట్ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు భారత ప్రభుత్వ హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లను కూడా అతిథిగా ఆహ్వానిస్తున్నాము మరియు వారి విలువైన సూచనలను కోరుతున్నాము.

## కేంద్ర ప్రభుత్వం కావాలనే కులగణనను ఆలస్యం చేస్తోంది': కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్



ఢిల్లీ, జూన్ 17 కేంద్ర ప్రభుత్వం కుల గణనను ఆలస్యం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ ఆరోపించాడు హెడ్ లైన్స్?లో నిలవడం, కథనాలు సృష్టించడం, వార్తల్లో నిలవడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని విమర్శించింది. కులగణన లక్ష్యం ఒక వ్యక్తి కులం డేటాను సేకరించడం మాత్రమే కాదని, ఆ కుటుంబాల జీవన పరిస్థితులను అర్థం చేసుకోవడం, వారి జీవనోపాధిని గణనీయంగా మెరుగుపరచడానికి విధానాలను రూపొందించడమని అభిప్రాయపడింది. ఈ క్రమంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్?పై మంగళవారం మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ కారణంగానే కులగణన' గురించి ప్రభుత్వ నిర్ణయాలపై తమకు సందేహాలు ఉన్నాయని సచిన్ పైలట్ఆరోపించారు. దేశవ్యాప్త జనాభా గణనకు రూ.10,000 కోట్లు అవసరమవుతాయని, కానీ కేంద్ర సర్కార్ రూ.574 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. కుల గణన అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చాలా ఏళ్లుగా లేవనెత్తుతున్నారని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ బలమైన డిమాండ్ కారణంగా మోదీ ప్రభుత్వం కుల గణనను ప్రకటించిందని పేర్కొన్నారు.

కులగణనకు డిమాండ్ చేస్తే అర్బన్ నక్సల్స్?గా ముద్ర వేశారు అని అన్నారు కేంద్రం 2027లో కుల గణనను ప్రారంభించాలని యోచిస్తోంది. అయితే జనాభా గణనకు రూ.10,000 కోట్లు నిధులు అవసరమైతే ప్రభుత్వం రూ.574 కోట్లు మాత్రమే కేటాయించింది. కులగణన అంటే ఒక వ్యక్తి కులం డేటాను సేకరించడం మాత్రమే కాదు. ఆ కుటుంబాల జీవన పరిస్థితులను అర్థం చేసుకోవడం, వారి జీవనోపాధిని గణనీయంగా మెరుగుపరచడానికి విధానాలను రూపొందించడం కులగణన లక్ష్యం. కులగణన గురించి డిమాండ్ చేస్తే బీజేపీ మమ్మల్ని అర్బన్ నక్సల్స్?గా ముద్రవేసింది. ఇప్పుడు దేశ ప్రజల ఆలోచనను గ్రహించి కులగణనకు అంగీకరించింది. జనగణన, కులగణన విషయంలో గందరగోళం, అసంతృప్తి ఉన్నట్లు కనిపిస్తోంది. అందువల్ల ప్రభుత్వం స్పష్టంగా, పారదర్శకంగా కులగణన చేపట్టాలి. దేశంలో నివసిస్తున్న ప్రజల స్థితిని కచ్చితంగా అంచనా వేయడం కులగణన ఉద్దేశ్యం."

# ప్రజాబలం

18 జూన్ 2025 బుధవారం


## విమానయానం గాలిలో దీపం

ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సీజన్‌లో వరసగా చోటు చేసుకొంటున్న హెలికాప్టర్ ప్రమాదాలు ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఆదివారం కేదార్‌నాథ్‌నుంచి గౌరీకుండ్‌కు వస్తున్న హెలికాప్టర్ గుప్తకాశి వద్ద కూలిపోవడంతో పైలట్, రెండేళ్ల చిన్నారి సహా హెలికాప్టర్‌లోని మొత్తం ఏడుగురూ చనిపోయారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన నెలన్నర రోజుల్లోనే ఇది అయిదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఇంతకు ముందు కూడా గత మే 8న ఉత్తర కాశీలో గంగోత్రికి యాత్రికులను తీసుకు వెళ్తున్న హెలికాప్టర్ లోయలో పడిపోవడంతో ఆరుగురు ప్రయాణికులు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో మూడు హెలికాప్టర్ ప్రమాదాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే నెలన్నర వ్యవధిలోనే ఇన్ని హెలికాప్టర్ ప్రమాదాలు ఎందుకు జరిగాయి? దీనికి కారణాలేమిటి? అన్న ప్రశ్నలు ప్రతిఒక్కరిలో తలెత్తుతున్నాయి. ఆదివారం జరిగిన ప్రమాదానికి వాతావరణం హటాత్తుగా ప్రతికూలంగా మారడమే కారణమని తెలుస్తోంది. పైలట్ దట్టమైన పొగమంచు మధ్యలోకి వెళ్లి ఉండవచ్చని, ఎదురుగా ఏముందో కూడా కనిపించని స్థితిలో హెలికాప్టర్ కొండను ఢీకొని కూలిపోయి ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ప్రమాదం తెల్లవారు జామున 5.17 గంటల సమయంలో జరిగింది. వాస్తవానికి కేదార్‌నాథ్‌లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 6 గంటలతర్వాతినుంచి సాయంత్రం వరకు మాత్రమే హెలికాప్టర్ సేవలకు అనుమతి ఉంది. దీనికి భిన్నంగా ఆర్యన్ ఏవియేషన్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ తెల్లవారుజామునే బయలుదేరడాన్ని గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం అవుతుంది.

కేదార్‌నాథ్ ఆలయం హిమాలయ పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ వాతావరణం క్షణాల్లో మారిపోతూ ఉంటుంది. పైగా అంతా నిటారయిన కొండలు, లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం. అలాంటప్పుడు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఉత్తరాఖండ్ ప్రభుత్వం హెలికాప్టర్ సేవలకు అనుమతించింది కానీ భద్రత విషయాలను పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించదు. కంట్రోల్ టవర్స్ కానీ, వాతావరణానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని అందించే ఏర్పాట్లు కానీ లేకపోవడంతో హెలికాప్టర్ ఆపరేటర్లు తమ ఇష్టానుసారం హెలికాప్టర్ సర్వీసులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెలికాప్టర్ ప్రమాదం తర్వాత ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేసిన ప్రకటన సైతం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అత్యవసర సమావేశం నిర్వహించాక రెండు రోజులు పాటు కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలకోసం కఠినమైన నిబంధనావళిని (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)ను రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా డిజిసిఎ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కూడా ఏవియేషన్ కంపెనీలను ఆదేశించారు. హెలికాప్టర్ సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటుగా ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. ఇదంతా బాగానే ఉంది కానీ చార్‌ధామ్ యాత్రకోసం చాలా ఏళ్ల క్రితమే హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వం ఇంతకాలంగా ఈ అంశాలపై ఎందుకు దృష్టిపెట్టలేదనే ప్రశ్న ఎవరికైనా వస్తుంది. 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి కానీ ఇప్పటివరకు భద్రత విషయాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించదు. వాస్తవానికి కేదార్‌నాథ్ యాత్ర అత్యంత శ్రమతో కూడుకున్నది. గతంలో దుర్గమమైన పర్వత మార్గలో కాలినడకన, వృద్ధులు, పిల్లలు లాంటి వారయితే గుర్రాల మీద ఆలయానికి చేరుకునే వారు.

అయితే హెలికాప్టర్ సర్వీసును ప్రవేశపెట్టిన తర్వాత రోజు రోజుకు దానికి ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ ఏజన్సీ ఐఆర్‌సిటిసితో పాటుగా పలు ప్రైవేటు ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్ బుకింగ్‌తో పాటు సర్వీసులను కొనసాగిస్తున్నాయి. యాత్రికులు సైతం ఈ సర్వీసులకే ఎక్కువ మొగ్గు చూపుతుండడంతో ఏవియేషన్ కంపెనీల మధ్య అనారోగ్యకరమైన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఏటా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ ఏడాది కేవలం 40 రోజుల్లోనే అయిదు ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దాదాపు 280 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా కళ్ల ముందు మెదులుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. దట్టమైన మంచు కారణంగా చార్‌ధామ్ యాత్రలో భాగమైన నాలుగు ఆలయాలను ఏడాదిలో ఆరు నెలల పాటు మూసి ఉంచుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పర్యాటకం ప్రధాన ఆదాయ వనరు కావడంతో ఈ యాత్ర కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ ఉంటుంది. దీంతో భక్తుల సంఖ్య కూడా ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. అదే ఇప్పుడు సమస్యలకు కారణమవుతోంది. ఆదాయంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపైన కూడా శ్రద్ధ చూపించాల్సి ఉంటుంది. వరస ప్రమాదాల తర్వాతనైనా రాష్ట్రప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించడం మంచి పరిణామమే. హెలికాప్టర్ సేవలపై నిఘాతో పాటుగా వాటి క్రమబద్ధీకరణ, వాతావరణంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలాంటి చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు. ఎంతో శ్రమకు ఓర్చి చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులు క్షేమంగా, యాత్ర ముగించుకుని స్వస్థలాలకు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

## పాక్ 'అణుబాంబు'పై ఇజ్రాయెల్‌కూ ఆందోళనలు– ఆదిలోనే పాక్ అణు కార్యక్రమాన్ని చిదిమేసేందుకు ఇజ్రాయెల్ స్కెచ్



న్యూఢిల్లీ, జూన్ 17 పాకిస్థాన్ లాంటి దేశం చేతిలోకి అణుబాంబు చేరాలని ఎవరూ కోరుకోరు. ఇజ్రాయెల్ అయితే అస్సలు కోరుకోదు. అందుకే 1980వ దశకంలో పాకిస్థాన్ అణు కార్యక్రమాన్ని మొదలుపెట్టగానే ఇజ్రాయెల్ అలర్ట్ అయింది. ఆ సమాచారాన్ని వెంటనే తన మిత్రదేశం భారత్‌కు చేరవేసింది. భారత్, ఇజ్రాయెల్ కలిసి పాక్‌లోని కహుతా పట్టణంలో ఉన్న అణు పరిశోధనా కేంద్రంపై దాడికి ప్లాన్‌ను రెడీ చేశాయి. చివరకు ఈ ప్లాన్‌ను నాటి ప్రధాని ఇందిరా గాంధీ నిలిపివేశారు. నాటి ఘటన ఇప్పుడు రాజకీయ విమర్శలకు కేంద్ర బింధువు కావడంతో ఈ అంశం మళ్లీ చర్చకు వచ్చింది. పాక్ అణు పరిశోధనా కేంద్రంపై దాడి చేసే ప్లాన్ నిలిపివేయడం చారిత్రక తప్పిదమంటూ తాజాగా అసోం సీఎం హిమంత బిస్వ శర్మ విమర్శించారు.'పాకిస్థాన్ అణుబాంబు'– ఇజ్రాయెల్‌కు ఇరాన్ వార్నింగ్ఇరాన్ – ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నడుమ 'పాకిస్థాన్ అణుబాంబు' అంశాన్ని తాజాగా ఇరాన్ తెరపైకి తెచ్చింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు దాడి చేస్తే ఇజ్రాయెల్‌పై పాకిస్థాన్ అణుబాంబు వేస్తుందని ఇరాన్‌కు చెందిన ఐఆర్?జీసీ జనరల్ మొహసిన్ రెజాయి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. పాకిస్థాన్? వద్ద ఉన్న అణ్వాయు ధులను మరో దేశం బలంగా భావించడం దురదృష్టకరం. పొరుగు దేశం భారత్?కు అయితే ఇది అత్యంత ప్రమాదకరం. పాకిస్థాన్ అణ్వస్త్ర ప్రయోగాలకు ఆనాడే బ్రేక్ వేసి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసోం సీఎం హిమంత బిస్వ శర్మ కూడా ఈ కోణంలోనే కామెంట్స్ చేసినట్లు స్పష్టమవుతోంది. "నాడు భారత గూఢచార విభాగం పాక్ అణు కార్యక్రమం సమా చారా న్ని నిర్ధారించింది. సాయం చేయ డానికి ఇజ్రాయెల్ ముందుకొ చ్చింది. అయినా పాక్‌పై దాడికి రూపొం దించిన ప్లాన్‌ను ఆనాటి భారత సర్కారు అమలు చేయ లేదు. అంతర్జాతీయ శక్తుల ప్రభావం, రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ ఆపరేషన్‌ను అటకెక్కిం చారు" అని హిమంత ఆరోపిం చారు. ఇంతకీ ఆనాడు ఏం జరిగింది? పాక్ అణు కార్యక్రమం గురించి ఇజ్రాయెల్ ఎందుకు కలత చెందింది? భారత్‌తో కలిసి పాక్‌పై దాడి చేయడానికి ఎందుకు ముందుకొచ్చింది? తెలుసు కుందాం.

పాక్ అణుబాంబుపై ఇజ్రాయెల్‌కు ఆందోళన– ఎందుకు?

పాకిస్థాన్ చేతిలోకి అణుబాంబు చేరితే అది ఇస్లామిక్ బాంబుగా మారుతుందని, అది తమ దేశ ఉనికికే పెనుముప్పును సృష్టిస్తుందని 1980వ దశకంలోనే ఇజ్రాయెల్ గుర్తించింది. రావల్పిండి జిల్లా కహుతా పట్టణంలో 'కహుతా రీసెర్చ్ లేబొరేటరీ' వేదికగా న్యూక్లియర్ రీసెర్చ్ ప్రోగ్రాంను పాకిస్థాన్ 1974లో మొదలుపె ట్టింది. ఈ విషయాన్ని గుర్తించిన వెంటనే భారత్‌ను ఇజ్రాయెల్ అలర్ట్ చేసింది. పాక్ చేతిలోకి అణ్వాయుధాలు చేరితే భారత్‌తో పాటు యావత్ పశ్చిమాసియా ప్రాంతం ముప్పు అంచుల్లోకి వెళు ్తందని ఇజ్రాయెల్ ఆందోళన చెందింది. ప్రత్యేకించి నాటి లిబియా పాలకుడు కల్నల్ గడాఫీకి అణ్వాయుధాలను పాకిస్థాన్ అందిస్తుందేమో అనే కలత ఇజ్రాయెల్‌కు ఉండేది. ఇదే అం శంపై 1979 మేలో నాటి ఇజ్రా యెల్ ప్రధానమంత్రి మెనాకెమ్ బెగిన్ పలుమార్లు బ్రిటన్ ప్రధాన మంత్రి మార్గరెట్ థాచర్‌కు లేఖలు రాశారు. అదే సమయంలో 1981లో ఇరాక్‌లో ఉన్న ఒసిరాక్ అణు రియాక్టర్‌పై ఇజ్రాయెల్ విజ యవంతంగా దాడులు చేసింది.

పాక్‌పై దాడికి ప్లాన్– ఎందుకు అమలు కాలేదు?

ఇజ్రాయెల్ ఆందోళనలను నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం అర్థం చేసుకుంది. పాక్‌లోని కహుతాలో ఉన్న న్యూక్లియర్ రీసెర్చ్ సెంటర్‌పై భారత్ – ఇజ్రాయెల్ జాయింట్ మిలిటరీ ఆపరేషన్‌కు పచ్చజెండా ఊపింది. ఇజ్రాయెలీ ఎఫ్–16, ఎఫ్–15 యుద్ధ విమానాలు ఈ దాడిని చేస్తాయని, వాటికి భారత్‌కు చెందిన జాగ్వార్ డీప్ స్ట్రైక్ విమానం సహాయం చేస్తుందనే ప్లాన్‌ను సిద్ధం చేశారు. గుజరాత్‌లోని జామ్‌నగర్, జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్‌లలో ఇజ్రాయెలీ ఫైటర్ జెట్లు ఇంధనం నింపుకుంటాయని ఆ ప్రణాళికలో ప్రస్తావించారు. అయితే అమెరికా ఒత్తిడి, ప్రాంతీయ ఉద్రిక్తతలు, దేశీయ అశాంతిని దృష్టిలో ఉంచుకొని ఈ ప్లాన్‌ను నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ నిలిపివే శారు. ఈ వివరాలను 'డిసెప్షన్ పాకిస్థాన్, ది యూఎస్, అండ్ ది గ్లోబల్ వెపన్స్ కాన్స్పిరసీ' అనే పుస్తకంలో రచయితలు అడ్రియన్ లెవీ, క్యాథరీన్ స్కాట్ – క్లార్క్ ప్రస్తావించారు.భారత్‌ను అమెరికా ఎందుకు అడ్డుకుంది?1980వ దశకంలో ఓ వైపు న్యూక్లియర్ ప్రోగ్రాం దిశగా పాక్ అడుగులు వేస్తుండగా. మరోవైపు భారత్‌లో కీలక పరిణామాలు చోటుచేసు కున్నాయి. అప్పట్లో భింద్రన్‌వాలే తిరుగు బాటుతో పంజాబ్ అట్టుడికింది. జమ్ముకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేకేఎల్ఎఫ్) సహ వ్యవస్థాపకుడు మక్బూల్ భట్‌ను ఉరితీసిన తర్వాత కశ్మీరులో నిరసనలు, ఉగ్రదాడులు పెరి గాయి. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ (1975 జూన్ 25 – 1977 మార్చి 21) వల్ల ఏర్పడిన ప్రతికూల ప్రభావాలను 1980వ దశకంలోనూ ప్రజలు చవిచూ శారు. సియాచిన్‌లో భారత్, పాక్ సైన్యాలు బాహా బాహీగా దిగడం సైనిక ఉద్రిక్తత లను పెంచింది. ఆ సమయంలోనే పాక్‌కు అమెరికా ఎఫ్–16 యుద్ధ విమానాలను అందించింది. ఆఫ్ఘనిస్థాన్?లోని ముజాహిదీన్లను సోవియట్ దళాలకు వ్యతిరేకంగా సన్నద్ధం చేసే బాధ్యతను ఆనాడు పాక్‌కు అమెరికా అప్పగించింది. ఈ పరిస్థితుల్లో పాక్‌లోని అణు పరిశోధనా కేంద్రంపై భారత్ – ఇజ్రాయెల్ దాడి చేస్తే, ఆఫ్ఘనిస్థాన్?లోని సోవియట్ దళాలకు వ్యతిరేకంగా తాను వేసిన ప్లాన్‌కు భంగం కలుగుతుందని అమెరికా భావించింది. అందుకే ఆనాడు పాక్‌పై దాడి చేయొద్దని ఇందిరాగాంధీపై అమెరికా ఒత్తిడిని పెంచి ఉండొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్ – ఇజ్రాయెల్ గీసిన స్కెచ్‌పై అప్పట్లో పాకిస్థాన్‌కు అమెరికా గూఢచార సంస్థ సీఐఏ నుంచి సమాచారం చేరిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నడుమ 1984లో నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. తదుపరి ప్రధానిగా రాజీవ్ గాంధీ బాధ్యతలు చేపట్టా రు.ఏ.క్యూ ఖాన్ దొంగతనం– పాక్ చేతిలోకి అణుబాంబుఇదిలా ఉండగా, పాకిస్థాన్ అణు కార్యక్రమం వేగాన్ని పెంచడంలో ఆ దేశ అణు శాస్త్రవేత్త ఏ.క్యూ ఖాన్ కీలక పాత్ర పోషించారు. నెదర్లాండ్స్‌లోని ఒక అణు పరిశోధనా కేంద్రంలో పనిచేసిన ఆయన, అక్కడి నుంచి కీలకమైన బ్లూప్రింట్‌ను దొంగిలించి పాకిస్థా న్‌కు అందించారు. దానితో పాటు చైనా, ఉత్తర కొరియా లాంటి దేశాల సహకా రంతో పాకిస్థాన్ అణ్వస్త్ర కార్యక్రమం సక్సెస్ అయింది. దాని చేతిలోకి అణు బాంబు వచ్చింది. 1988లో నాటి భారత్, పాక్ ప్రధానులు రాజీవ్ గాంధీ, బెనజీర్ భుట్టోలు పరస్పర అణ్వస్త్ర ప్రయోగాన్ని నిరోధించే ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి. పాక్‌కు ఇజ్రాయెల్ ఆ హామీ ఇచ్చిందా?'అణు' వ్యవహారం ఇంతటితో ఆగలేదు. 1998లో పోఖ్రాన్–2 అణు పరీక్షలను భారత్ నిర్వహించింది. ఆ వెంటనే కొన్ని వారాల్లోనే పాక్ ఐదు అణుపరీక్షలు చేసింది. అయితే తమ అణు స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తుందనే ఆందోళనలో పాకిస్థాన్ ఉండేది. దీంతో అలాంటిదేం చేయమని నాటి ఇజ్రాయెల్ పాలకవర్గంలోని ఉన్నతాధికారులు పాకిస్థానీ దౌత్యవేత్తలకు ప్రైవేటుగా హామీ ఇచ్చారని పొందుపరిచారు. అసలు పాక్‌పై దాడి చేయాలనే ప్లానే తమకు ఎన్నడూ లేదని నేటి బెంజమిన్ నెతన్యాహూ సర్కారు వాదిస్తోందని ఆ బుక్‌లో ప్రస్తావించారు. మొత్తం మీద 1980వ దశకంలోనే కహుతా రీసెర్చ్ సెంటర్‌పై భారత్ దాడి చేసి ఉంటే పాక్ అణు కార్యక్రమం ఆదిలోనే ఆగిపోయి ఉండేదనే చర్చ నేటికీ కొనసాగుతోంది.

## సివిల్ కోర్టుల్లో ఉన్న వివాదాల్లో పోలీసుల జోక్యం పై : హైకోర్టు

### 30 పిటిషన్‌లలో 25 సివిల్ వివాదాలు – కోర్టులో పెండింగ్ ఉంటే మీరెలా ఆదేశాలిస్తారు? – పోలీసుల తీరుపై హైకోర్టు అసహనం



హైదరాబాద్, జూన్ 17 సివిల్? వివాదాల్లో పోలీసుల జ్యోకంపై హైకోర్టు సోమవారం మరోసారి అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా తీరు మారడంలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టులో ఇప్పటికే పోలీసులపై 30 పిటిషన్లు దాఖలవుతుంటే వాటిలో 25 సివిల్? వివాదాల్లో జోక్యానికి సంబంధించినవే ఉంటున్నాయి. సివిల్ కోర్టుల్లో ఉన్న వివాదాల్లో మీరెందుకు జోక్యం చేసుకుంటున్నారు? అన్ని పనులు మీరే చేస్తే కోర్టులపై భారం కూడా ఉండదు. ఇళ్లు, స్థలాలను ఖాళీ చేయించడం, రెంట్? కంట్రోల్ యాక్ట్ బాధ్యతలన్నీ పోలీసులకు అప్పగించేలా రాబోయే శాసనసభ సమావేశాల్లో చట్టాన్ని సవరించాలని ప్రభుత్వానికి కోరింది. విల్లు, గిఫ్ట్‌డీడ్‌ల అమలులోనూ మీ జోక్యం ఉంటోంది" అని వ్యాఖ్యానించింది.

పోలీసులు బెదిరిస్తూరంటూ హైకోర్టులో పిటిషన్? హైదరాబాద్? బార్కాస్?లోని 256 గజాల ఇంటి స్థలానికి సంబంధించి సివిల్? కోర్టులో దావాను వేశారు. ఈ మేరకు ఆ దావాను ఉపసంహరించుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారంటూ మొహిసిన్ బఫానా హైకోర్టులో పిటిషన్? వేశారు. దీనిపై జస్టిస్? టి.వినోద్?కుమార్? విచారణ చేపట్టారు. అయితే ఆ పిటిషనర్? తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ మొహిసిన్ సోదరుడు సలాం బిన్ సయీద్ బఫానా ఒత్తిడితో పోలీసులు తమ క్లయింట్‌ను బెదిరిస్తున్నారన్నారని తెలిపారు. హెూంశాఖ తరపు న్యాయవ్యాది వాదనలు వినిపిస్తూ దాడి జరిగినట్లు తమకు ఫిర్యాదు అందడంతోనే కేసు నమోదు చేశామన్నారు.దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ "సివిల్ కోర్టులో దావాను ఉపసంహరించుకోవాలని ఎలా చెబుతారు? పోలీసులు ప్రజల్లో విశ్వాసం నింపడంలో విఫలమవుతున్నారు. వారిని చూస్తే ఏ తప్పు చేయని సామాన్యులూ భయపడుతున్నారు. ఖరీదైన ప్రాంతంలో ఉన్న గచ్చిబౌలి ఠాణా స్టేషనరీ తెచ్చివ్వాలని పోలీసులు అడిగినట్లు ఓ వ్యక్తి మాకు చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే ప్రాథమిక విచారణ లేకుండా న్యాయం చేయాలని చూస్తారు. పోలీసు చట్టంలోని సెక్షన్ 19 పోలీసు విధులేంటో చెబుతోంది. మీరు వాటిని దాటి కొత్త పాత్రలు పోషిస్తున్నారు. పోలీసుల విధులకు సంబంధించి 2002లోనే ఇదే హైకోర్టు స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసినా పట్టించుకోవడంలేదు. సివిల్ వివాదానికి సంబంధించి ఫిర్యాదు వస్తే సివిల్ కోర్టును ఆశ్రయించాలంటూ సలహా ఇచ్చి పంపాలి. ఈ దావాలో ఎస్‌హెచ్‌వోపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు మేం ఎందుకు ఆదేశాలు జారీ చేయరాదు?" అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాది దీనికి సమాధానమిస్తూ పోలీసులు సివిల్ వివాదంలో ఇకపై జోక్యం చేసుకోరని, ఫిర్యాదు నమోదైనందున ఈ కేసును చట్టప్రకారం దర్యాప్తు చేస్తారని హామీ ఇచ్చారు. దీంతో న్యాయమూర్తి పిటిషన్‌పై విచారణను మూసివేస్తూ పోలీసులు దాడికి సంబంధించిన క్రిమినల్ కేసుపైనే దర్యాప్తు చేపట్టాలని ఉత్తర్వులిచ్చారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును శ్రీకాంత్‌రెడ్డి సన్మానించారు

ఆదిలాబాద్ ఖానాపూర్ ఎమ్మెల్యే, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెడ్మ బొజ్జ గారి జన్మదిన వేడుకలు ఉట్నూర్ హెచ్ కె జి ఎన్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ క్యాడర్లతో కలిసి వెడ్మ బొజ్జ గారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. నిండు నూరేళ్లు వారు సుఖ సంతోషాలతో ప్రజా జీవితంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండల అధ్యక్షులు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ గుడిహత్నూర్ మండల అధ్యక్షులు మల్యాల కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మావల మండల మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, సినియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, యాకుబ్ భాయ్, కుదురుపాక సురేష్, గౌతమ్, మాధవ్ రావు పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి కలం పట్టిన మహాశిల్పి

రష్యా విప్లవ సాహిత్యానికి శిల్పి, కార్మిక వర్గపు మౌనమైన ధ్వనికి శబ్దరూపం ఇచ్చిన గొప్ప రచయిత మాక్సిం గోర్కీ. ఆయన అసలు పేరు అలెక్సీ మక్సిమోవిచ్ పేశ్కోవ్. 1868 మార్చి 28న నీజ్నీ నోవ్గొరోడ్ పట్టణంలో జన్మించిన గోర్కీ, 1936 జూన్ 18న మాస్కోలో మరణించాడు. తన రచనల ద్వారా సామాజిక వాస్తవికతకు స్థాపకుడిగా నిలిచిన గోర్కీ, అంతర్జాతీయ స్థాయిలో సాహిత్యానికి, విప్లవాలకు ఒక ధ్రువ తారగా మారాడు. బాల్యం నుంచి ఎదురైన కష్టాలే అయన రచనా శక్తికి మూల పునాది. తల్లిదండ్రులను చిన్న వయసులో కోల్పోయి అనాథుడిగా మిగిలిన గోర్కీ, ఎన్నో కష్టాలు తలపడి, వివిధ పని వర్గాల్లో పనిచేస్తూ జీవితాన్ని అనుభవించాడు. యాచకుడిగా, ముద్రణ కార్మికుడిగా, నౌకల్లో సహాయకుడిగా ఎన్నో జీవన పాత్రలు పోషిస్తూ, సమాజంలోని అట్టడుగు వర్గాల జీవితాన్ని దగ్గరగా గమనించాడు. ఇదే అనుభవ సంపత్తి అతని రచనలకు జీవన వివేకాన్ని అందించింది. 1892లో "మకార్ చుద్రా" కథతో రచనా ప్రస్థానాన్ని ప్రారంభించిన గోర్కీ, అనంతరం అనేక నవలలు, నాటకాలు, కథలు, వ్యాసాలు రచించాడు. వాటిలో ముఖ్యమైనవి ం "అమ్మ" (1906), "నా బాల్యం", "నా విశ్వవిద్యాలయాలు", "ది లోయర్ డెప్త్స్", తదితర రచనలు. "అమ్మ" నవల ప్రపంచ విప్లవ సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన కావ్యం. ఒక కార్మికుడి తల్లి, తన కొడుకు విప్లవ మార్గంలో పయనించడాన్ని చూసి, తానూ ఆ ఉద్యమంలో భాగమవడం అనే ఇతివృత్తం ద్వారా విప్లవ భావజాలాన్ని గుండెల్లో నాటుతుంది. ఈ నవల లెనిన్ చేత మెచ్చుకో బడింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక భాషల్లో అనువాదమై, తెలుగులోనూ విస్తృత ప్రచారం పొందింది. ఎప్తవ రాశీఫవతీ ఇవజూస్త్రం నాటకంలో గోర్కీ, పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న వర్గాల జీవితాన్ని నిర్మొహమాటంగా చిత్రించాడు. మానవ అశక్తి, ఆశ, నిరాశలను గాఢంగా దర్శించిన ఈ నాటకం, తాత్వికతకు చేరువైన వాస్తవిక చిత్రణగా నిలుస్తుంది. "నా బాల్యం", "నా విశ్వవిద్యాలయాలు" వంటి స్వీయ చరిత్రాత్మక రచనలు గోర్కీ జీవితాన్ని అక్షర రూపంలో చెరిపి వేయకుండా నిలిపే ప్రయత్నంగా పేర్కొనవచ్చు. రచయిత గానే కాక, రాజకీయ చింతన కారుడిగా గోర్కీ ప్రభావం విశేషం. సోషలిస్ట్ భావజాలాన్ని సమర్థించిన గోర్కీ, బోల్షెవిక్ విప్లవానికి మద్దతు తెలిపాడు. లెనిన్‌తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నా, కొంతకాలం స్టాలిన్ విధానాలను విమర్శించాడు. కానీ తరువాత అధికారంతో మెలగడం ప్రారంభించాడు. ఈ మార్పు ఆయన వ్యాపకమైన విప్లవ ఆత్మ చింతనకు సంకేతంగా మారింది. గోర్కీ రచనలు కాలాతీతమైన సామాజిక సందేశాల ప్రతి రూపాలు. వాస్తవికత, మానవతా స్పర్శ, శ్రమ జీవుల జీవన పోరాటాలే ఆయన సాహిత్య శైలికి మూలాధారాలు. సోవియట్ యూనియన్‌లో ఆయన పేరు మీద నగరాలు, వర్సిటీలు, సంస్థలు స్థాపించ బడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా విప్లవ కారులకు, సామాజిక సంస్కర్తలకు ఆయన రచనలు ప్రేరణగా నిలిచాయి. గోర్కీ జీవితం మనకు ఒక మూల సందేశాన్ని అందిస్తుంది ం సాహిత్యం వినోదానికి మాత్రమే కాదు, సమాజాన్ని మేల్కొలిపే శక్తిగా నిలవాలన్నది నిజమైన రచయిత ధర్మం. దుఃఖాల దారుల్లో నడిచి వెలుగుకు దారిచూపిన ఆయన జీవితమే ఈ ధర్మానికి ప్రత్యక్ష సాక్ష్యం. అన్యాయానికి ఎదిరించిన కళాన్ని, సమాజ మార్పుకు శబ్దాన్ని అందించిన కలాన్ని గోర్కీ కలం మలిచింది. అలాంటి కలం నుంచి జారిన ప్రతి అక్షరం ం సమాజపు మార్పు కోసం శ్రమజీవుల గుండె చప్పుళ్ళ ప్రతిధ్వనిగా మారింది. మాక్సిం గోర్కీ రచనలు యుగయుగాలకూ సామాజిక సమరానికి శబ్దరూపంగా నిలుస్తాయి.

# గండవరం జీవితం నాటక రంగానికి అంకితం

గండవరం సుబ్బరామిరెడ్డి (1937 – జూన్ 18, 2017) ప్రముఖ నాటక రచయిత, నటులు, దర్శకులు, నిర్వాహకులు, విమర్శకులు. ఆయన 1937 సంవత్సరంలో జానకమ్మ, బలరామిరెడ్డి దంపతులకు నెల్లూరు జిల్లా లోని గూడూరులో జన్మించారు. ఉన్నత పాఠశాల చదువు గూడూరులో పూర్తిచేసి, నెల్లూరు లోని వి.ఆర్.కాలేజీలో బి.ఏ పట్టభద్రులయ్యారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహాయ కార్యదర్శిగా పనిచేసి, 1995లో పదవీ విరమణ చేశారు. 1952నుండే రంగస్థలంతో అనుబంధం ఉంది. విద్యార్థిగా ఉన్నప్పుడే మమత అనే నాటిక రాసి స్కూలు వార్షికోత్సవాలలో ప్రదర్శింప చేసారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో ఏది మార్గం అనే నాటిక రాసి ప్రదర్శింపచేసి, ఉత్తమ నిర్వహణ బహుమతి పొందారు. నాటక రచన, పాత్ర పోషణ, విమర్శ, పరిశోధన వీరి ప్రత్యేకతలు. మన ఊరు, శిఖరం కూలింది, వెంటాడే నీడలు అనే రంగస్థల నాటికలు, నీరు పల్లమెరుగు, చీమలు పెట్టిన పుట్టలు, నయనతార అనే రేడియో నాటకాలు రాశారు. వెలుగు పూలు అనే కార్యక్రమానికి 105 ఎపిసోడ్‌ల స్క్రిప్ట్ రాశారు. నాటకరంగం పై సుమారు 300 వ్యాసాలు వివిధ పత్రికలకు రాశారు. తెలుగు నాటకరంగం పైన, అటు పాశ్చాత్య నాటకరంగం పైన పరిశోధన చేసి ఆధునిక తెలుగు నాటకం అనే పుస్తకంగా 1860నుంచి 1985 వరకు వచ్చిన మార్పులు రాశారు. గ్లింప్సెస్ ఆఫ్ తెలుగు డ్రామా అనే పేరుతో ఇంగ్లీషులో తెలుగు నాటక రచయితల రచనలపైన గ్రంథం రచించారు. మూడు ప్రసిద్ధ నాటకాలు అయిన వరవిక్రయం, నిజం, గయోపాఖ్యానం పైన విమర్శనాత్మక గ్రంథాలు రాశారు. ఆంధ్రదేశంలోని తెలంగాణ, ఆంధ్రా రాయలసీమ జిల్లాలలోనే కాక రాష్ట్రేతర పరిషత్తుల్లో కూడా నిర్వహించిన ఎన్నో నాటక పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అనేక ప్రతిష్ఠాత్మక పరిషత్ నాటకాలకు 77సార్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అమెరికాలోని తెలుగు సంస్థ ఆటావారు 1998లో నిర్వహించిన ప్రపంచ నాటక రచన పోటీలకు కూడా న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. సుమారు మూడుసార్లు అమెరికాలో పర్యటించి అక్కడి రంగస్థల విశేషాలను గమనించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించిన గ్రంథానికి సంగ్రహ సంపాదకులుగా వ్యవహరించి నాటక విజ్ఞాన సర్వస్వం అనే గ్రంథాన్నినాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఉత్తమ సాహితీ విమర్శకునిగా ఆరాధనా జవ్వాది ట్రస్ట్, లలిత కళాసమితి వారి ఉగాది పురస్కారం, విశేష నాటక రంగ కృషీవలుడుగా నార్ల ఫౌండేషన్‌వారి పురస్కారం, అభినయ స్టేజ్ అవార్డ్ తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డులు పొందారు. జీవన సాఫల్య పురస్కారం (ప్రగతి కళామండలి, సత్తెనపల్లి– త్యాగరాయ గానసభ, హైదరాబాదు, 8 ఆగస్టు 2016 తదితర అవార్డులు అందు కున్నారు. గూడూరులోని సాంస్కృతిక సమ్మేళనం, కాళిదాసు కళానికేతన్ లకు వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ సుమారు 50 సంవత్సరాలపాటు రాష్ట్రస్థాయి నాటక పోటీలు, సంగీత పోటీలు నిర్వహించారు.

ఆయన 2017, జూన్ 18న హైదరాబాద్ లో మరణించారు

# ప్రకృతి పరవశించే పర్వదినం

ప్రతి సంవత్సరం జూన్ 18న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ విహార దినోత్సవం ఒక చిరస్మరణీయమైన సందర్భం. ఇది కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులతో కలిసి ప్రకృతి మధ్య సుఖంగా గడిపే అవకాశాన్ని కల్పించే పర్వ దినం. ప్రకృతిలో మనుషుల అనుబంధాన్ని, విశ్రాంతిని, ఉల్లాసాన్ని ప్రతిబింబించే ఈ దినోత్సవం, వాస్తవానికి మన ఆరోగ్యానికి, భావోద్వేగాలకు, సమాజానికి విశేషంగా ఉపయోగపడే ఒక ప్రకృతి పండుగ లాంటిది. ఈ దినోత్సవం వెనక ఉన్న చరిత్ర స్పష్టంగా లిఖితంగా లేనప్పటికీ, 19వ శతాబ్దం నుంచే పాశ్చాత్య దేశాల్లో వేసవి కాలంలో కుటుంబాలు, స్నేహితులతో కలిసి పచ్చిక బయళ్లలో భోజనం చేస్తూ సమయం గడిపే సంప్రదాయం ప్రారంభమైంది. అప్పటి నుంచే ఇది ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ప్రజల జీవనశైలిలో భాగమైపోయింది. విహార దినోత్సవానికి అనేక ప్రకృతి నిర్మిత ప్రయోజనాలున్నాయి. ఆధునిక జీవితపు యాంత్రికత మధ్య ఒత్తిడిని తగ్గించేందుకు, ప్రకృతిలో ఒక రోజు గడిపితే మనసుకు ప్రశాంతత కలుగుతుంది. తాజా గాలిని పీల్చడం, పచ్చదనాన్ని వీక్షించడం, పక్షుల కిలకిల ధ్వనులను వినడం విహారాలు మన ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే కాక, కుటుంబ బంధాలను బలపరిచే, మానవ సంబంధాలకు ఉత్సాహాన్ని అందించే వినూత్న మార్గంగా నిలుస్తాయి. ఈ రోజును సార్థకంగా చేసుకోవాలంటే, పార్కులు, సరస్సుల తీరాలు, జలపాతాలు, పర్వత ప్రాంతాలు వంటి పచ్చని ప్రదేశాలను ఎంచుకోవాలి. ఇంట్లోనే తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకెళ్లి ప్రకృతి సన్నిధిలో భోజనం చేయడం ఒక విశిష్ట అనుభవం. ఆటలు ఆడటం, పుస్తకాలు చదవటం, గానం చేయడం, పిల్లలతో సమయాన్ని గడపటం అంతేకాదు, ఈ సందర్భాన్ని పర్యావరణ జాగ్రత్తల కోసం ఉపయోగించు కోవాలి. ప్లాస్టిక్ వాడకం నివారించాలి, శుభ్రత పాటించాలి, చెట్లను నాటి ప్రకృతికి కృతజ్ఞత తెలియ జేయాలి. విహారం అనేది చిన్న విరామం, నిత్య జీవిత ఆందోళనల నుంచి విముక్తి పొందే మార్గం. ఇది పర్యటన కన్నా మరింత సహజమైన, స్వేచ్ఛానుభూతిని కలిగించే అనుభవం. సాంకేతికత మధ్య చిక్కుకు పోయిన ఆధునిక మానవుడు సహజత్వాన్ని తిరిగి గుర్తుచేసుకునే అద్భుతమైన అవకాశం ఇది. ఈ దినోత్సవం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రకృతితో మమేకమై, జీవితాన్ని హర్షభరితంగా ఆవిష్కరించు కోవచ్చు. ఈ రోజును కుటుంబ సమేతంగా, ప్రకృతి మధ్యలో గడిపితే, కేవలం మధుర జ్ఞాపకాలు మాత్రమే కాదు, జీవన శైలిలో ఒక మేలైన మార్పు కూడా ఏర్పడుతుంది. మనిషి మానవత్వాన్ని, ప్రకృతి ప్రేమను, మరియు అనుబంధాలను తిరిగి గుర్తు చేసే ఈ దినోత్సవాన్ని, ప్రతి ఒక్కరిమీ సమయాన్ని, సహృదయతను, పరిసరాలను పంచుకునే రోజుగా మార్చుకుందాం.

# టీడీపీకి కోవర్టుగా వాసుపల్లి

విశాఖపట్టణం, జూన్ 17, మాజీ ఎమ్మెల్యే కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయా? ఆయన మాటలు ఇప్పుడే ఎందుకు తేడాగా వినిపిస్తున్నాయి? మామీద మీ పెత్తనం ఏంటి? ఎక్కువ చేస్తే? పార్టీ ఆఫీస్ మెట్లు కూడా ఎక్కబోమని ఎందుకు అంటున్నారు? చచ్చేదాకా వైసీపీలోనే ఉంటానని ఒకవైపు చెబుతూనే? మరోవైపు స్వరం మారుస్తున్న ఆ మాజీ ఎవరు? ఆయనకు వచ్చిన ఇబ్బంది ఏంటి? ఉత్తరాంధ్ర వైసీపీలో ఒక్కొక్కటిగా అసమ్మతి స్వరాలు పెరుగుతున్నాయా అంటే? అవును, అలాగే కనిపిస్తోందంటున్నారు పొలిటికల్ పండిట్స్. అందుకు తాజా ఉదాహరణగా? విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ని చూపిస్తున్నారు. అంతకు ముందు సంగతి ఎలా ఉన్నా?. ఇటీవల వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ వేదికగా ఆయన అన్న మాటలు, లేవనెత్తిన ప్రశ్నలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వ్యవస్థ పార్టీ అధినేతకు, తమకు మధ్య అడ్డుగోడగా మారిందన్న మాటల చుట్టూ రకరకాల విశ్లేషణలు పెరుగుతున్నాయి. గతంలో ఆ పోస్ట్‌లో ఉన్న విజయసాయిరెడ్డి చర్యలవల్ల ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10వేల ఓట్లు కోల్పోయామన్న రాజకీయ సూత్రీకరణను తెరపైకి తెచ్చారు వాసుపల్లి. అలాంటి వ్యవస్థ ఇప్పటికీ అవసరమా?? అన్న అభిప్రాయంతో?. ప్రస్తుత కో ఆర్డినేటర్ కన్నబాబును కోట్ చేస్తూ? మాట్లాడ్డాన్ని కాస్త తేడాగానే చూస్తున్నాయట వైసీపీ వర్గాలు. ఇప్పుడు కూడా పాత పద్ధతులనే కొనసాగిస్తామని చెబితే? పార్టీ ఆఫీసులోకి కూడా అడుగు పెట్టబోనంటూ?. తీవ్రమైన వ్యాఖ్యలే చేశారు మాజీ ఎమ్మెల్యే. దీంతో వాసుపల్లి ఆలోచన ధోరణి వైసీపీ లో విస్తృత చర్చ జరుగుతోందట. ఓవైపు కూటమి ప్రభుత్వం ఏడాది వైఫల్యాలపై పోరాటానికి సమాయత్తం అవుతున్న టైంలో?. వాసుపల్లి లాంటి వాళ్ళు పాత చేదు జ్ఞాపకాలతోనే సహవాసం చేయడం ఏంటని మాట్లాడుకుంటున్నాయట పార్టీ వర్గాలు. ఇక్కడ టీడీపీతో పోలిక తీసుకురావడం మరింత ఇబ్బంది మారిందట వైసీపీ నాయకత్వానికి. వాసుపల్లి గణేష్ రాజకీయంగా ఎదిగింది, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది టీడీపీలోనే. 2014, 2019లో విశాఖ దక్షిణ స్థానం నుంచి గెలిచారాయన. ఆ సమయంలో నేరుగా చంద్రబాబుతో మాట్లాడే అవకాశం ఉండేదని?కానీ? వైసీపీ అధికారంలో ఉన్నా?ప్రతిపక్షం లో కూర్చున్నా?. నియోజకవర్గ సమస్యల గురించి పార్టీ అధ్యక్షుడు జగన్‌కు నేరుగా రిపోర్ట్ చేసే అవకాశం లేకుండా పోయిందని, అదే అతిపెద్ద సమస్య అంటున్నారట ఈ మాజీ.వాస్తవానికి 2024 ఎన్నికల ఫలితాలు మిగిలిన నియోజకర్గాలతో పోలిస్తే వాసుపల్లికి అతిపెద్ద షాక్. జనసేన పోటీ చేయడం, ప్రత్యర్థి వంశీకృష్ణ పొరుగు నియోజకవర్గం నుంచి రావడం, రెండు సార్లు గెలిచిన తన అనుభవం అన్నీ కలిసొచ్చి స్వల్ప మెజారిటీతో అయినా.. బయటపడతానని అనుకున్నారట ఆయనకానీ? ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ? ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ 64వేలకు పైగా మెజార్టీతో గెలవడం చూసి వాసుపల్లి నిజంగానే షాకయ్యారన్నది లోకల్ వాయిస్. ఆ తర్వాతనే ఆయన పార్టీలోని అత్యంత కీలకమైన వ్యవస్థని టార్గెట్ చేస్తూ మాట్లాడటం యాధృచ్ఛికం కాకపోవచ్చని అంచనా వేస్తున్నారు విశ్లేషకులు. 2019లో టీడీపీ నుంచి గెలిచి ఏడాది కాలానికే జెండా పీకేశారు ఈ మత్స్యకార నేత. వైసీపీ అధినాయకత్వం సాదరంగా స్వాగతించినప్పటికీ నియోజకవర్గ రాజకీయాలు కంట్లో నలుసుగా మారాయట. అప్పటి వైసీపీ నేత, బ్రాహ్మణ కార్పొరే షన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ వర్సెస్ వాసుపల్లిగా వ్యవహారం నడిచేది. అప్పటి పార్టీ ముఖ్యనేత విజయ సాయిరెడ్డి ప్రమేయంతోనే తాను ఇబ్బంది పడాల్సి వచ్చిందన్న అభిప్రాయం ఆయనలో ఉందట. ఇక ఎన్నికలకు ముందు సుధాకర్ పార్టీ మారిపోయి దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అయ్యారు. ఇక దక్షిణ నియోజకవర్గం వైసీపీలో తనకు ఇబ్బంది లేదనుకుంటున్న టైంలో చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఇప్పుడు ఆయన స్వరం ఎందుకు మారిందన్న చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో అధికారం మారిన వెంటనే ఆయన తిరిగి కూటమికి దగ్గరవుతారని అనుకున్నారు అంతా. గణేష్ కుమార్ మాత్రం ప్రాణం వున్నంత వరకు వైసీపీలోనేనని తేల్చేశారు. అలాంటప్పుడు ఈ అసంతృప్త స్వరం ఎందుకంటే? అందుకు వేరే బలమైన కారణాలున్నాయన్న విశ్లేషణలు నడుస్తున్నాయి. విశాఖ దక్షిణంలో బలపడేందుకు మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ కుటుంబం ప్రయత్నం చేస్తోందట. అలాగే? ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు కూడా యాక్టివేట్ అవుతున్నట్టు సమాచారం. వాళ్ళకు పార్టీలోని సీనియర్లు సహకరిస్తున్నారన్న అనుమానమే ఆయన అసహనానికి కారణం కావచ్చంటున్నారు. అందుకే కో ఆర్డినేటర్ వ్యవస్థను కూడా ప్రశ్నిస్తుండవచ్చన్నది ఓ వాదన. మొత్తం మీద వైసీపీలోని అత్యంత కీలకమైన వ్యవస్థ టార్గెట్‌గా వాసుపల్లి సంధించిన అసంతృప్తి అస్త్రం ఎన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# తెలుగు భాషకు 'వేదం' ఎనలేని సేవ

పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్ర వ్మాయమున క్రొత్త యుగానికి సూచిక అయింది. వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయన చూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపిన మార్గములు అనేకాలు. నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం. సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు, నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి... వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్థ వంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతం లలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పరవస్తు చిన్నయసూరికి సహపాఠు లైన, సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించే వారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు. 1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్త మాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త మాల్యద వ్యాఖ్య శతాధిక వసంతాలను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు. ఆముక్తమాల్యద – సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము–నాటకము

కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర – ప్రథమ సంపుటం, చరిత్ర రచన – ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణము వ్యామోహము తదితరాలు అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము – చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణీయము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనము, తానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు. 1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహోపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వ తంత్ర స్వతంత్ర', 'మహా మహోపాధ్యాయ', 'విద్యా దాన వ్రత మహోదధి' అనే సత్కారాలు పొందారు. 1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది. వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు.

# మళ్లీ ఐ ప్యాక్ టీమ్ తోనే...

విజయవాడ, జూన్ 17, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరొకసారి ఐప్యాక్ పై ఆధారపడుతున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. ఈసారి కూడా ఐ ప్యాక్ టీంతో నే ఎన్నికలకు వెళ్లాలని ఆయన నిర్ణయించినట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకుని తనకు అప్పగించడమే కాకుండా ఎప్పటికప్పుడు నివేదికలను అందించడానికి ఐ ప్యాక్ టీం ను తిరిగి యాక్టివ్ చేయాలని వైఎస్ జగన్ నిర్ణయించారు. ఈ మేరకు గత ఎన్నికల్లో పనిచేసిన వారిని ఈసారి కూడా వినియోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. మరోసారి సర్వేలకు రెడీ అవ్వాలని ఐ ప్యాక్ టీంను ఆదేశించినట్లు తెలిసింది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత ఐప్యాక్ కార్యాలయాన్ని కూడా తీసి వేశారు. అయితే తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. జనంలో మంచి ఊపు ఉందని, అయితే ఫీల్డ్ లెవెల్ లో తనకు ఖచ్చితమైన సమాచారం తెలియాలంటే ఐ ప్యాక్ టీం అవసరాన్ని గుర్తించిన జగన్ మరోసారి దానిని రంగంలోకి దించాలని నిర్ణయించారని తెలిసింది. త్వరలోనే ఐ ప్యాక్ టీం తిరిగి ఆంధ్రప్రదేశ్ లో కార్యక్రమాలను ప్రారంభిస్తుందని కూడా పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు 2019లో అధికారాన్ని తెచ్చిపెట్టిన ఐ ప్యాక్ సంస్థ మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత దుకాణం మూసివేసింది. ఈ సంస్థ బీహార్ కు చెందిన ప్రశాంత్ కిషోర్ దే అయినప్పటికీ ఆయన 2019 ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన బీహార్ రాజకీయాలకు పరిమితమయ్యారు. దీంతో ఐప్యాక్ సంస్థలో పనిచేసిన వారు దానిని నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికలకు కూడా వైఎస్ జగన్ మరోసారి గెలిచేందుకు ఐప్యాక్ సంస్థను కొనసాగించారు. ఐప్యాక్ సంస్థకు రుషిరాజ్ నేతృత్వం వహించారువారి ఖాతాల్లో మరికొంత నగదు మళ్లీ రుషిరాజ్ నేతృత్వంలోనే? తిరిగి రుషిరాజ్ నేతృత్వంలోనే ఐ ప్యాక్ సంస్థ పనిచేసేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. జనాభా గణన మొదలు కానుండటంతో పాటు 2027లో ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారంతో జమిలి ఎన్నికల నేపథ్యంలో ఐ ప్యాక్ ను త్వరగానే రంగంలోకి దించాలని వైఎస్ జగన్ భావిస్తున్నార.

# పహల్గమ్ లో పెరుగుతున్న రద్దీ

శ్రీనగర్, జూన్ 17, (న్యూస్ పల్స్) జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తరువాత అక్కడి పర్యాటక ప్రదేశాలన్నీ మూతపడ్డాయి. భద్రతా చర్యల కారణంగా మూసివేసిన పర్యాటక ప్రాంతాలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం మళ్లీ తెరిచింది. దాదాపు రెండు నెలల తర్వాత పహల్‌గామ్ పరిసర ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ కనిపిస్తోంది. రహదారులపై వాహనాలు తిరుగుతున్నాయి. మార్గమధ్యంలో ప్రజలు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సెల్ఫీలు దిగుతున్నారు. పహల్గాంతో సహా చుట్టు పక్కల ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి పెరిగింది. పర్యాటకుల రద్దీతో పలు చోట్ల వాహనాల రద్దీ ఏర్పడింది. పర్యాటక శాఖ పునరుద్ధరణకు చర్యలు వేగవంతం చేసింది. జమ్మూ–కశ్మీర్‌లో ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఎప్పుడూ పర్యాటకులతో రద్దీగా ఉండేది. అక్కడి స్థానికులు దాదాపు టూరిజం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ, ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడి కాశ్మీర్ లోయలోని పర్యాటక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. గతంలో మాదిరిగా ప్రస్తుతం పర్యాటకుల రావడంలేదని స్థానికులు చెబుతున్నారు. ఈనెల 17 నుంచి మూసీవున్న ప్రాంతాలను తిరిగి పర్యాటకుల సందర్శనార్థం అనుమతిస్తే కొంత మేర పరిస్థితి మెరుగవుతుందని అక్కడి స్థానికులు, చిరు వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్కా, చెల్లెళ్ల మధ్య పెరిగిన దూరం

కర్నూలు, జూన్ 17, ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందిన ఆ అక్కచెల్లెళ్ళ మధ్య ఏదో జరుగుతోందా? ఇబ్బంది వచ్చినప్పుడు కూడా కనీసం ఒకర్ని ఒకరు పరామర్శించుకోలేనంత అగాధం పెరిగిపోయిందా? సినిమా, రాజకీయం కలగలిసిపోయినట్టుగా ఉండే ఆ సిస్టర్స్ ఎవరు? వాళ్ళ మధ్య సఖ్యత లేదన్న అనుమానాలు ఇప్పుడెందుకు వచ్చాయి? నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిలప్రియను వివాదాలు చుట్టుముడతాయో? లేక ఆమే వివాదాలను వెతుక్కుంటూ వెళ్తారో తెలీదుగానీ? ఎప్పుడూ ఏదోఒక వివాదాస్పద టాపిక్‌తో చర్చల్లో వుంటున్నారు ఆమె. ఆ పరంపరలోనే? తాజాగా వివాదం ఆమె ఖాతాలో పడింది. కాకుంటే? ఈసారి ఇది మరింత తీవ్రమైనది, రక్త సంబంధానికి సంబంధించినదని చెప్పుకుంటున్నారు నియోజకవర్గంలో. దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన ఓ కార్యక్రమానికి వెళ్ళారు అఖిల. అక్కడే? అనుకోకుండా స్పృహ తప్పి పడిపోయారామె. గోవిందిన్నెలో మూలపెద్దమ్మ దేవర గండ దీపం మోశాక స్పృహ తప్పి పడిపోయారు ఎమ్మెల్యే. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి నంద్యాల ఆసుపత్రికి తరలించారు. మరుసటి రోజు వరకు అన్ని పరీక్షలు చేయించుకొని ఎలాంటి అనారోగ్యం లేదని నిర్ధారించుకున్న తర్వాత డిశ్చార్జ్ అయ్యారామె. అటు మూల పెద్దమ్మ దేవర ఉత్సవాలకు అఖిలప్రియ సొంత చెల్లెలు మౌనిక, ఆమె భర్త మంచు మనోజ్ కూడా వచ్చారు. అఖిల పెదనాన్న భూమా బ్రహ్మానంద రెడ్డి ఆహ్వానం మేరకు వాళ్ళు కూడా ఉత్సవాలకు హాజరయ్యారట. కానీ? బ్రహ్మానంద రెడ్డి ఇంటికి అఖిలప్రియ వెళ్ళలేదు. అది వేరే సంగతి. ఇక అఖిల స్పృహ తప్పి పడిపోయిన సమయంలో మౌనిక దంపతులు కూడా అదే ఊళ్ళో ఉన్నారట. కానీ? వాళ్ళు అదేమీ పట్టించుకోకుండా? అమ్మవారి దర్శనం చేసుకొని వెళ్లిపోయారు. అఖిల స్పృహ తప్పి పడిపోయి ఒక రోజంతా ఆసుపత్రిలో వున్నా? సొంత చెల్లి దంపతులు పరామర్శించక పోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే అఖిలను మంత్రి ఫరూక్, ఇతర ముఖ్య నేతలు, ఆళ్లగడ్డ టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అయినాసరే?. ఘటన జరిగినప్పుడు అక్కడికి దగ్గర్లోనే ఉన్న సొంత చెల్లి మౌనిక పరామర్శించకపోవడం ఏంటన్నది ప్రస్తుతం నంద్యాల పొలిటికల్ సర్కిల్స్‌లో బిగ్ కృశ్చన్.ఆ మధ్య జరిగిన దివంగత భూమా శోభానాగిరెడ్డి వర్ధంతి కార్యక్రమానికి మౌనిక, మంచు మనోజ్ వెళ్లిన సందర్భంలోనూ అక్కచెల్లెళ్ళ మధ్య మాటలు లేవు. కేవలం భూమా ఘాట్ కు వెళ్లి నివాళులు అర్పించి అటు నుంచి ఆటే వెళ్లిపోయారు మౌనిక దంపతులు. అప్పుడు అఖిలప్రియ ఇంటికి వెళ్ళలేదట. రెండేళ్ల క్రితం కూడా ఇలాగే భూమా ఘాట్‌కు వెళ్లి అఖిలను కలవకుండానే మౌనిక దంపతులు వెళ్లిపోయారు. వాటన్నిటిని ఇప్పుడు జరిగిన తాజా ఎపిసోడ్‌తో పోల్చి చూసుకుంటున్నవాళ్ళు?. భూమా సిస్టర్స్ మధ్య సత్సంబంధాలు లేవా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట. కొన్నేళ్లుగా ఇద్దరూ కలిసిన సందర్భాలు కూడా లేవట. దీంతో గ్యాప్ గట్టిగా ఉందనే ప్రచారం ఊపందుకుంది. వాస్తవంగా? భూమా కుటుంబానికి సంబంధించి ఇది వ్యక్తిగత విషయమే అయినా? రాజకీయ, సినీ రంగంతో ఉన్న సంబంధాల కారణంగా చర్చనీయాంశం అవుతోంది. అటు తనను పరామర్శించకుండానే మౌనిక, మనోజ్ దంపతులు వెళ్లిపోవడంపై అఖిలప్రియ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు. నేను కళ్ళు తిరిగి పడిపోయి హాస్పిటల్ లో ఉంటే? ఆ విషయం వదిలేసి పరామర్శలకు ఎవరు వచ్చారు, ఎవరు రాలేదని మాట్లాడుకోవడం కరెక్ట్ కాదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారామె. అంతవరకు ఓకే అనుకున్నా?. చెల్లెలు తర్వాత ఫోన్లో అయినా పరామర్శించిందా అన్న విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వడంలేదు ఎమ్మెల్యే.

ఈ విషయంలో మౌనిక వైపు వాదన మరోలా ఉందట. అఖిల ఆసుత్రిలో చేరే సమయానికి తాము అక్కడి నుంచి వచ్చేశామని, ఆమె పడిపోయిన విషయం తమకు తెలియదని మంచు మనోజ్ వ్యక్తిగత సిబ్బంది చెబుతున్నట్టు సమాచారం. మొత్తమ్మీద ఎమ్మెల్యే భూమా అఖిల అనారోగ్యం ప్రస్తుతం పొలిటికల్ కలర్ పులుముకుంటోంది. అక్క చెల్లెళ్ళ మధ్య ఏదో ఉందని ఊహాగానాలు పెరుగుతున్న క్రమంలో అలాంటిదేం లేదని ఇద్దరూ ఖండించకపోవడాన్ని ప్రత్యేకంగానే చూడాలంటున్నారు.

# ఏడాది సంబురాల్లో కనిపించని కమలం

విజయవాడ, జూన్ 17, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయింది. ఈ ఏడాది కాలంలో జరిగిన పాలనపై రాష్ట్ర ప్రభుత్వం సంబరాలకు సిద్ధమైంది. ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. అయితే కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది. కేంద్రంలో ఈరోజు మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది. ఇది అందరికీ తెలిసిందే.ఇలాంటి సమయంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తున్న చంద్రబాబుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలన్నటువంటి ఆలోచన బిజెపికి రాకపోవడం చాలా శోచనీయం. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఏడాదిపాలనపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నా.. బిజెపి నాయకులు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా తల్లికి వందనం వంటి పథకాన్ని అమలు చేసినప్పుడు కూడా దీనిపై ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించలేదు. దీనివల్ల అనేకమంది మహిళలకు లబ్ధి జరుగుతోందని ఒక ప్రెస్ మీట్ గాని ఒక ప్రకటన గాని విడుదల చేయలేదు.అలాగే పింఛన్ల పెంపు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి వాటిపై కూటమి పాలకులు ఒకవైపు ప్రకటనలు చేస్తున్న బిజెపి పక్షాన ఎవరు నోరు ఎత్తటం లేదు. మరి దీన్ని ఎలా చూడాలి? ఏ విధంగా అర్థం చేసుకోవాలి అంటే రేపు ఏదైనా ప్రజల్లో అసంతృప్తి రగిలి అసంతృప్తి కారణంగా విమర్శలు చేస్తే మా తప్పులేదు అని తప్పించుకునే దారి బిజెపిలో కనిపిస్తోందా? లేకపోతే రేపు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తే దానికి మాకు సంబంధం లేదు మేము నిమిత్త మాత్రులం అని తప్పించుకునే దారి కనిపిస్తోందా అంటే అవునని అంటున్నారు పరిశీలకులు.కూటమి ప్రభుత్వంలో ఏం చేసినా అది మూడు పార్టీలకు వర్తిస్తుంది. రేపు ఓట్లు అడిగే విధానాన్ని పరిశీలిస్తే మూడు పార్టీల పరంగానే ప్రజల్లోకి వెళ్లాలి. మూడు పార్టీల పరంగానే ప్రజలను ఓట్లు అభ్యర్థించాలి. ఈ విషయంలో బిజెపి నాయకులు అనుసరిస్తున్న ధోరణి ప్రధానంగా చర్చగా మారింది. ఇది సరికాదని ప్రజల్లోకి రావాలనేది కూటమి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సూచిస్తున్నారు. నిజానికి గత ఎన్నికల్లో విజయం ఎలా ఉన్నా వచ్చే ఎన్నికల నాటికి ఈ ఐదేళ్ల పాలనను చూసి మాత్రమే ప్రజలు ఓటేస్తారు తప్ప జగన్ పై విమర్శలు చేయడం ద్వారా ఓట్లు ఎంతవరకు పడతాయి అనేది చూడాలి.కాబట్టి మళ్ళీ ఎన్నికల్లో విజయం దక్కించుకోవాలన్నా.. మళ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించాలన్నా కూడా అందరూ కలిసికట్టుగా సంయుక్తంగా ప్రజల మధ్య ఉండడం ప్రజల సమస్యలు పట్టించుకోవడం ముఖ్యం. సంతృప్తిని కూడా అంచనా వేసుకోవడం వంటివి బిజెపి నాయకులు కూడా చేయాల్సిన అవసరం ఉందనేది పరిశీలకులు చెబుతున్న మాట. మరి కమల నాథులు ఏమంటారో చూడాలి.

# అనవసర రాద్ధాంతంతో వైసీపీ

విజయవాడ, జూన్ 17, ఇంటిలో తిరుగుతున్న ఫ్యాన్ కు బేరింగులు బాగుంటేనే దాని నుంచి నలుదిక్కులా గాలి వస్తుంది. శబ్దం లేకుండా ఫ్యాన్ ఆహ్లాదాన్ని అందిస్తుంది. రాత్రి వేళ సుఖమయ నిద్రను అందిస్తుంది. ఫ్యాన్ లోని ఇతరత్రా పరికరాల కంటే బేరింగులే కీలక భూమిక పోషిస్తాయి. అలాంటి ఫ్యాన్ ను పట్టుకుని ఎన్నికల ప్రచారంలో వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్యాన్ ఇంటిలో ఉండాలి.. టీడీపీ గుర్తు సైకిల్ ఇంటి బయట ఉండాలి, ఇక జనసేన గుర్తు గ్లాసు సింకులో ఉండాలంటూ రిథమిక్ డైలాగులు చెప్పిన విషయం గుర్తుండే ఉంటుంది. అయితే ఇప్పుడు వైసీపీ పరిస్థితి చూస్తే? ఆ పార్టీ గుర్తు ఫ్యాన్ కే బేరింగులు పూర్తిగా పాడైపోయాయని చెప్పక తప్పదు.ఇక అసలు విషయంలోకి వస్తే? జగన్ అమలు చేసిన అమ్మ ఒడి మాదిరిగానే కూటమి సర్కారు ఇటీవలే తల్లికి వందనం పేరిట కార్యక్రమాన్ని ప్రారంబించింది. ఈ పథకంపై ఆది నుంచి కూడా తనదైన శైలి విమర్శలు గుప్పిస్తూ వస్తున్న వైసీపి ఎక్కడికక్కడ కూటమి పార్టీలను ప్రత్యేకించి టీడీపీని ఎద్దేవా చేసేందుకు వైసీపీ నేతలు చేయని యత్నం లేదంటే అతిశయోక్తి కాదు. ఈ విమర్శలన్నింటినీ తట్టుకుని మరీ కూటమి సర్కారు తల్లికి వందనాన్ని ఘనంగా ప్రారంభించింది. ముందుగా చెప్పినట్టుగా ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామన్న కూటమి మాట తప్పలేదు. ఫలితంగా ఒక్కో ఇంటిలో ఐదుగురు, ఆరుగురు, కొన్ని కుటుంబాల్లో అయితే ఏకంగా 12 మంది పిల్లలకూ ఈ పథకం అందింది.అయితే పథకం ప్రారంభం అయిన వెంటనే ఈ పథకం అమలు తీరుపై వైసీపీ తనదైన శైలి విమర్శలు గుప్పించడం మొదలు పెట్టింది. తల్లికి వందనం రూ.15 వేల అని చెప్పి రూ.13 వేలు మాత్రమే ఇచ్చారన్న వైసీపీ?మిగిలిన రూ.2 వేలు లోకేశ్ ట్యాక్స్ కింద లోకేశ్ ఖాతాలకు మళ్లాయని ఆరోపించింది. ఈ ఆరోపణలపై టీడీపీ చాలా వేగంగా రియాక్ట్ అయ్యింది. అమ్మ ఒడిలో మీరు కూడా రూ.2 వేలు కట్ చేశారు కదా..మరి నాడు జగన్ ఖాతాలోకి వెళ్లాయా? అని ప్రశ్నించిన టీడీపీ? లోకేశ్ ఖాతాలోకి రూ.2 వేలు చేరినట్లుగా నిరూపించాలని డిమాండ్ చేసింది. ఈ విషయంలో స్వయంగా లోకేశే రంగంలోకి దిగి డెడ్ లైన్ విధించడంతో వైసీపీ సైలెంట్ అయిపోయింది. సారీ చెప్పాలని లోకేశ్ హెచ్చరించినా ఏదో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ మిన్నకుండిపోయింది.ఇక ఆదివారం ఉదయం నుంచి వైసీపీ ఈ పథకంలో బారీ ఎత్తున అవినీతి జరిగిందంటూ ఊదరగొట్టింది. ఒక తల్లికి 360 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ తల్లికి వందనం కింద డబ్బులు వేశారని, అలాగే చాలా మంది పేర్ల కింద 150, 100.. ఇలా ఇష్టారాజ్యంగా పిల్లల పేర్లు రాసుకుని టీడీపీ నేతలు ఈ పథకం డబ్బులను కాజేశారంటూ ప్రచారం మొదలెట్టింది. అయితే ఈ ఆరోపణలపైనా టీడీపీ మరింత వేగంగా రియాక్ట్ అయ్యింది.

తల్లికి వందనం పథకాన్ని తాము అనాథ శరణాలయాల పిల్లలకూ అమలు చేస్తున్నామని చెప్పిన టీడీపీ? ఆ పెద్ద పెద్ద సంఖ్యలన్నీ రాష్ట్రంలోని ఆయా అనాథ శరణాలయాలకు చెందిన జాబితాలేనని తేల్చిచెప్పింది. అయినా ఏదో జాబితాల్లో దొరికింది కదా అని క్షేత్ర స్థాయి పరిశీలన లేకుండానే విమర్శలు చేస్తే ఇలానే ఉంటుంది మరీ.

## ఇప్పుడు కాకపోతే ఎప్పుడంటున్న జనసేన ఎమ్మెల్యేలు

ఏలూరు, జూన్ 17, 24 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తిరుగులేని ఆధిపత్యాన్ని చూపించింది జనసేన. జిల్లాలోని ఆరు సీట్లలో పోటీ చేసి అన్ని చోట్ల విజయం సాధించి కంచుకోటగా నిలబడింది. అలాంటి జిల్లాలో పార్టీ అధినేత ఆశించిందొకటి.. ఎమ్మెల్యేలు చేస్తున్నదొకటి అన్నట్టుగా తయారైందట పరిస్థితి. ఇక్కడి నుంచి తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన జనసేన నేతలు.. మళ్ళీ అవకాశం వస్తుందో లేదో? భవిష్యత్తు సంగతి మనకెందుకు, దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుందామన్నట్టు ఆత్రంగా వ్యవహరిస్తున్నారట. గీత దాటుతూ? ఇప్పుడు కాకుంటే ఇంకెపుడు అన్నట్టుగా చేస్తున్న పనులు చూసి జనసేన నేతలే అవాక్కవుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి తొలిసారి అసెంబ్లీకి వెళ్ళిన వారిలో నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉంగుటూరు శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు ఉన్నారు. ఇక సీనియర్ నాయకుల లిస్టులో భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, నిడదవోలు ఎమ్మెల్యే కమ్ మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఉన్నారు.సీనియర్ల సంగతి పక్కనపెడితే పోలవరం, నర్సాపురం, ఉంగుటూరు ఎమ్మెల్యేల అనుచరులు మాత్రం దున్నేస్తున్నారన్న టాక్ ఉంది జిల్లాలో. ఏ పనిచేయాలన్నా, ఏ కాంట్రాక్ట్ దక్కించుకోవాలన్నా, మద్యం వ్యాపారం చేయాలన్నా? షాడోలుగా మారిన ఎమ్మెల్యేల అనుచరగణానికి భారీగా ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. మంచా చెడా అన్నదాంతో సంబంధం లేదు. పని ఏదైనా సరే?? ఫిక్స్ చేసిన పర్సంటేజ్ ముట్టజెపితే చాలు?. పూర్తి స్థాయిలో సహకరిస్తారట. ఆయా నియోజకవర్గాల్లో ఇది ఓపెన్ టాక్ అంటున్నారు. నరసాపురంలో ఓం బొమ్మిడి నాయకర్ సోదరుడితో సహా మరికొంత మంది నేతలు ప్రతి పనికీ? ఓ రేటు ఫిక్స్ చేస్తున్నారన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఇటీవల సివిల్ తగాదాల్లో సైతం ఎమ్మెల్యే మనుషులు తలదూర్చి సెటిల్మెంట్స్ చేయడం వివాదాస్పదమవుతున్నట్టు చెబుతున్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఏ వ్యాపారం మొదలుపెట్టాలన్నా? ముందు నాయకర్‌కు కావాల్సిన వాళ్ళని కలిస్తేనే? పనవుతుందని, వాళ్ళకు సమర్పించుకోకుంటే? ఏ పనీ చేయలేరన్న ప్రచారం జోరుగా ఉంది. మట్టి తవ్వకాల విషయంలో జనసేన నేతల ఆగడాలపై? మిత్రపక్షం టీడీపీ నాయకులే ఫిర్యాదు చేసేవరకు వెళ్ళిందంటే? పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నది లోకల్ వాయిస్. ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు, తమ సామాజికవర్గానికి చెందిన వారితో సెటిల్మెంట్స్‌లాంటి ఆరోపణలు పెరుగుతున్నాయి. తొలిసారి ఎమ్మెల్యే అయిన నాయకర్ సలహాదారులు, సెటిల్మెంట్ చేసే బ్యాచ్‌తో పెద్ద కోటరీనే ఏర్పాటు చేసుకున్నారని జనసేన నేతలే గుసగుసలాడుకుంటున్నారట. ఇక పోలవరం విషయంలోనూ ఇదే పరిస్థితి.ఎమ్మెల్యే మనుషులమంటూ కొంతమంది అక్రమాలకు తెరలేపడంతో నియోజకవర్గంలో చులకన భావం ఏర్పడుతోందని తెగమధన పడిపోతున్నారట తెలుగు తమ్ముళ్ళు. జనసేన ఎమ్మెల్యే పనులు తమకు తలవంపులు తెస్తున్నాయన్నది వాళ్ళ వాదనగా తెలుస్తోంది. మొత్తం ఏడు మండలాల్లో ఎమ్మెల్యే షాడోస్‌ని పెట్టుకుని బీభత్సంగా వసూళ్ళకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు పెరుగుతున్నాయి. అయితే కొన్ని విషయాలపై ఎమ్మెల్యేకు అవగాహన తక్కువ ఉందని భావిస్తున్న కొందరు చోటామోటా నేతలు ఆయన దృష్టికి తీసుకురాకుండానే పర్సనల్‌గా పనులు చక్కబెట్టుకుంటూ? అందినకాడికి దోచుకుంటున్నారట. అటు ఉంగుటూరు నియోజకరర్గంలోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు చెప్పుకుంటున్నారు.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన పత్సమట్ల ధర్మరాజు చుట్టూ చేరిన ఆయన సొంత సామాజికవర్గ నేతలు?. పోలీసులు, ఇతర అధికార యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకుని అక్రమ చేపల చెరువులు నిర్వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఏడాది గడిచినా ఎమ్మెల్యేలకు కొన్ని శాఖలపై పట్టు రాకపోవడం? షాడోలకు వరంగా మారిందని, ఎమ్మెల్యేల పేరుతో వాళ్ళే ఆదేశాలిస్తూ?. తమ పబ్బం గడుపుకుంటున్నట్టు చెప్పుకుంటున్నారు. తీరా అవినీతి ఆరోపణలు వచ్చేసరికి ఆ నిందలన్నీ ఎమ్మెల్యేలపై పడుతున్నాయట. ఈ విషయంలో తెలిసి కూడా వాళ్ళేమీ చేయలేకపోతున్నట్టు ప్రచారం జరుగుతోంది. డ్యామేజ్ జరిగిపోతున్నా? నాయకులు సీరియస్ యాక్షన్ తీసుకోకపోవడానికి కారణాలు అనేకం ఉన్నట్టు తెలుస్తోంది. తాము పట్టుకోల్పోతే? ఆ స్థానంలో టిడిపి నేతలు ఎక్కడ అజమాయిషీ చెలాయిస్తారోనన్న భయం ఉందని, అందుకే? ఏదైతేనేం? నడిచేదేదో నడవనీ? మనది మనకి వస్తోంది కదా అనుకుంటున్నట్టు సమాచారం. కానీ? ఆ ఉదాసీనతవల్ల పార్టీకి చెడ్డపేరు వస్తున్నట్టు ఫీలవుతోంది కేడర్. ఈ డ్యామేజ్ కంట్రోల్‌కి హైకమాండ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి మరి.

## ట్రాక్టర్ పై విన్యాసాలుహడలేత్తిన వాహనదారులు
## కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

గద్వాల ట్రాక్టర్ పై ఓ యువకుడు సినిమా స్టైల్ లో స్టంట్ చేసాడు. దాంతో రహదారిపై వెళ్తున్న వాహనదారులు హడలిపోయారు. జాతీయ రహదారి 44 పై విన్యాసాలు చేస్తూ అందరిని హడలెత్తించి భయభ్రాంతులకు గురి చేశాడు.జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు నుండి ఉండవల్లి మండల పరిధిలోని జాతీయ రహదారిపై యువకుడు ట్రాక్టర్ పై సాఫీగా పడుకొని డ్రైవింగ్ చేసుకుంటూ పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు.జాతీయ రహదారిపై వందల వాహనాలు హై స్పీడ్ తో పరుగులు పెడుతూ ఉంటాయి.. ఈ క్రమంలో ఈ యువకుడు ట్రాక్టర్ పై సాఫీగా పడుకొని డ్రైవింగ్ చేయడంతో పలువురు విడిని సెల్ఫోన్లో చిత్రీకరించారు.జాతీయ రహదారిపై ప్రతిరోజు ఏదో ఒక చోట యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి. ఇలాంటి యువకులు చేసే స్టంట్ల వల్ల పలువురు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.ఈ ట్రాక్టర్ సంబంధించిన యువకుడు ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామం చెందిన వ్యక్తి...ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు సీరియస్ గా తీసుకొని ఆ వ్యక్తిని వెను వెంటనే మానవపాడు స్టేషన్ కు పట్టుకొచ్చారు.పుల్లూరు గ్రామానికి చెందిన రామకృష్ణగా గుర్తించారు..ట్రాక్టర్ ఓనర్ ను ట్రాక్టర్ డ్రైవింగ్ చేసిన రామకృష్ణను మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి మందలిస్తూ కౌన్సిలింగ్ ఇచ్చారు.తాను ఎప్పుడు భవిష్యత్తులో ట్రాక్టర్ ను నడపబోనని పోలీసులకు చెప్పాడు.ఈ సందర్భంగా మానవపాడ్ ఎస్సై చంద్రకాంత్ మాట్లాడుతూ? యూట్యూబ్ రిల్స్ కోసం ఎవరైనా సరే రోడ్లమీద బైక్ మీద గాని,ట్రాక్టర్ మీద గాని, కార్లపై గాని విన్యాసాలు చేస్తే చట్టవరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ఏదైనా సరే ఇలాంటి సస్టంట్లు చేస్తే కఠినమైన చర్యలతో పాటు జైలుకు తరలిస్తామని హెచ్చరించారు..

## అంగరంగ వైభముగా
## స్వామి వారి నిత్య కల్యాణం

సింహాచలం, ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# అసంతృప్తి నేతలపై గురి

ఒంగోలు, జూన్ 17, టిడిపిలోని అసంతృప్తి నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని చూస్తోంది. అందులో భాగంగా టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేసిన నేతలను టార్గెట్ చేసింది. వారికి రకరకాల ఆఫర్లను చూపి పార్టీలో చేర్చుకునే ప్రయత్నంలో ఉంది.రాయలసీమలో పొలిటికల్ సీన్ మారుతోంది. అక్కడ ఎలాగైనా పట్టు సాధించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. వైసీపీ ఆవిర్భావం నుంచి రాయలసీమ ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. 2014 ఎన్నికల్లో టిడిపి కంటే మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. 2019 ఎన్నికల్లో ఓ మూడు సీట్లు తప్పించి.. మిగతా చోట్ల సూపర్ విక్టరీ కొట్టింది. 2024 ఎన్నికల్లో మాత్రం దారుణంగా దెబ్బతింది. అందుకే తమ పార్టీకి ఆయువుపట్టుగా భావిస్తున్న రాయలసీమలో తిరిగి పూర్వవైభవం సాధించే ప్రయత్నంలో ఉంది. అందులో భాగంగా ఓ సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ వారిని ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు ఏడాది కూటమిపాలన పూర్తయిన క్రమంలో రాయలసీమలో వైసిపి పుంజుకుందని సర్వే సంస్థలు చెబుతున్నాయి. దీంతో రెట్టింపు ఉత్సాహంతో అక్కడ బలపడాలన్న ప్రయత్నంలో ఉంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.టిడిపిలోని అసంతృప్తి నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని చూస్తోంది. అందులో భాగంగా టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేసిన నేతలను టార్గెట్ చేసింది. వారికి రకరకాల ఆఫర్లను చూపి పార్టీలో చేర్చుకునే ప్రయత్నంలో ఉంది. ఇటీవల టిడిపికి మాజీ ఎమ్మెల్యే సుగవాసి బాలసుబ్రమణ్యం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపిలో నెలకొన్న వర్గ విభేదాలతో బాలసుబ్రమణ్యం ఇటీవల టిడిపికి రాజీనామా చేశారు. వాస్తవానికి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ ఓటమి చవిచూశారు. ఓడిపోయిన తర్వాత ఆయనకు ప్రాధాన్యం లేకుండా పోయింది. పార్టీలో ఆయన వ్యతిరేకులకు పెద్దపీట వేస్తుండడంతో.. పార్టీని వీడడం మేలు అన్న నిర్ణయానికి వచ్చారు. రాజీనామా చేస్తూ అధినేత చంద్రబాబుకు సుదీర్ఘ లేఖ రాశారు.సుగవాసి బాలసుబ్రమణ్య తండ్రి పాలకొండ్రాయుడికి సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకుడు. వారితో పాటే తొలిసారిగా 1978లో అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 1983లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. అనంతరం టిడిపిలో చేరి 1984 ఎన్నికల్లో రాజంపేట ఎంపీగా పోటీ చేసి గెలిచారు. 1999, 2004 ఎన్నికల్లో సైతం విజయం సాధించారు. రాయచోటి నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఆయన వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు సుబ్రహ్మణ్యం. 2024 ఎన్నికల్లో రాజంపేట నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఓడిన తర్వాత కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. సుబ్రహ్మణ్యం పార్టీకి రాజీనామా చేశారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక నిర్ణయం తీసుకున్న తర్వాతే ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.మరోవైపు సుగవాసి బాలసుబ్రమణ్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ఆయన జగన్మోహన్ రెడ్డితో భేటీ అయ్యే అవకాశం ఉంది. అధికారికంగా పార్టీలో చేరుతారని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా ఆయనకు అవకాశం ఇస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.మరువైపు సుగవాసి బాలసుబ్రమణ్యం బలమైన బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. అందుకే ఆయన కోసం జనసేన సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఆయన ఎటువైపు వెళ్తారో చూడాలి.

# కార్మికులపై నిర్బంధం ఆపాలి

విశాఖపట్నం విశాఖ స్టీల్ ప్లాంట్లో అక్రమంగా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధం ఆపాలని సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె. ఎస్.వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మదరావులు డిమాండ్ చేసారు. కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా జగదాంబ జంక్షన్లో అఖిలపక్ష కార్మిక సంఘా లు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసనలో నాయకులు పాల్గొని మాట్లాడుతూ స్టీల్ప్లాంట్ను కాపాడుతామన్న రాష్ట్ర కూటమి ప్రభుత్వ పెద్దలు కార్మికుల ఉపాధినే కాపాడలేకపోయారని విమర్శించా రు. 7.3 మిలియన్ టన్నుల సామ ర్థ్యంతో నడుస్తున్న స్టీల్ప్లాంట్లో అదనంగా ఆరువేల మంది కార్మి కుల అవసరం ఉన్నప్పటికీ పనిలో ఉన్న 4500 మంది కార్మికులను అక్రమంగా తొలగించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. కార్మికులు తమ ఉపాధిరక్షణకోసం పోరాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కక్షపూరి తంగా వ్యవహరించి పోలీసులతో నూ, బెదిరింపులతో ఉద్యమాన్ని అణిచివేయడాన్ని కార్మికవర్గం ముక్తకంఠంతో ఖండిరచిందన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ స్మార్ట్ ప్లాన్..

ఒంగోలు, జూన్ 17, ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు నడుం బిగించింది. పాత బస్సులకు కొత్త రూపును తీసుకురావడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించింది. దీనిలో భాగంగా చిరిగిన సీట్లు, పగిలిన అద్దాలను తొలగించి, సొంతంగా బస్సు బాడీలను తయారు చేయాలని నిర్ణయించింది. విజయవాడలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ ప్రక్రియ విజయవంతం కావడంతో, మిగిలిన జోనల్ వర్క్‌షాపుల్లోనూ అమలు చేయనున్నారు. ఈ చర్యల ద్వారా ఆర్టీసీకి ఖర్చు తగ్గడంతో పాటు, ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది.ఏపీఎస్ఆర్టీసీ మాస్టర్ ప్లాన్ చేసింది.. పాత ఆర్టీసీ బస్సులకు కొత్త లుక్ ఇస్తోంది. ఇకపై బస్సుల్లో చిరిగిన సీట్లు, పగిలిన అద్దాలు కనిపించకుండా పాత బస్సుల్ని బాగు చేసి కొత్తగా మార్చనున్నారు. అటు ఆర్టీసీకి డబ్బులు ఆదా కావడంతో పాటుగా ప్రయాణికులకు మంచి బస్సులు అందుబాటులోకి వస్తాయని ప్లాన్ చేసింది. దేశవ్యాప్తంగా అమల్లో ఉండే మోటారు వాహనాల చట్టం ప్రకారం బస్సులకు 15 ఏళ్ల వరకు అవకాశం ఉంటుంది. ఆర్టీసీ ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్ని ఏడేళ్ల వరకే నడుపుతోంది.. ఆ తర్వాత ఈ బస్సుల్లని దగ్గరి ప్రాంతాలకు నడిపిస్తోంది. ఈ బస్సుల్ని అవసరాన్ని బట్టి పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సులుగా మార్చేస్తోంది ఆర్టీసీగతంలో ఈ బస్సుల బాడీలను మార్చేందుకు ప్రైవేటు సంస్థలకు బాధ్యతల్ని అప్పగించే వారు.. దీనికి చాలా ఖర్చు అయ్యేది. తాజాగా ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ సొంతంగా బాడీలను తయారు చేయాలని నిర్ణయించింది. విజయవాడలో ముందుగా ప్రయోగాత్మకంగా బస్సు బాడీలను మార్చే ప్రక్రియను ప్రారంభించారు. ఆర్టీసీనే స్వయంగా బస్సు బాడీలను మార్చేస్తే ఒక్కో బస్సుకు రూ.2 లక్షలకు పైగా ఆదా అవుతాయంటున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ మియాపూర్ బస్ డిపోలో మాత్రమే బస్ బాడీ యూనిట్ (తయారీ) ఉండేది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేట్ సంస్థలకు బస్సు బాడీల బాధ్యతను అప్పగించింది.ఆర్టీసీ డ్రైవర్‌పై కానిస్టేబుల్ దాడి.. సీసీ కెమెరాలో దాడి దృశ్యాలుఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ సొంతంగా బస్సు బాడీలను తయారు చేయాలని చూస్తోంది.ఈ మేరకు మంచి నాణ్యతతో బాడీలను తయారు చేసేందుకు వర్క్‌షాపులను బస్‌బాడీ యూనిట్లుగా మార్చాలనే ఆలోచన చేస్తున్నారు. అయితే విజయవాడ-1 డిపోకు చెందిన ఒక సూపర్ లగ్జరీ బస్సును ఇటీవల సిటీ బస్సుగా మార్చారు. ఈ పనులు విజయవాడకు సమీపంలోని విద్యాధరపురంలోని జోనల్ వర్క్‌షాప్‌లో చేశారు. ఆర్టీసీ కూడా తక్కువ ఖర్చుతోనే బస్సు బాడీని తయారు చేయగా.. అధికారులు ప్రశంసలు కురిపించారు. ఇదే తరహాలో రాష్ట్రంలోని మిగిలిన 3 జోనల్ వర్క్‌షాపుల్లో కూడా కొత్త బస్సులకు సంబంధించిన బాడీలను తయారు చేయాలని భావిస్తున్నారు. ఆర్టీసీనే సొంతంగా బస్సు బాడీ తయారు చేసేందుకు అయ్యే ఖర్చు, నాణ్యతం, ఆదా గురించి అధికారులు ప్రభుత్వానికి ఒక నివేదికను పంపించారు.. అక్కడి నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో 342 సూపర్ లగ్జరీ బస్సులకు బాడీలను నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం మీద ఆర్టీసీ తక్కువ ఖర్చుతో బస్సు బాడీలను తరయారు చేయడంతో పాటుగా పాత బస్సులకు కొత్త లుక్ ఇస్తున్నారు.

# కార్గిల్ తరహా దాడులకు వ్యూహం

శ్రీనగర్, జూన్ 17, (న్యూస్ పల్స్) 1999లో జరిగిన కార్గిల్ యుద్ధం భారత్?పాకిస్తాన్ సంబంధాలలో ఒక కీలక ఘట్టం. పాకిస్తాన్ సైన్యం జమ్మూ కాశ్మీర్‌లోని కార్గిల్ ప్రాంతంలోని నియంత్రణ రేఖ (ఒసీఅ) వెంబడి రహస్యంగా చొరబాటు చేసి, భారత సైన్యంతో తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ యుద్ధం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఇప్పుడు, రెండు దశాబ్దాల తర్వాత, పాకిస్తాన్ మరోసారి ఇలాంటి దాడిని చేపట్టే అవకాశం ఉందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 1999లో, లాహోర్ ఒప్పందం తర్వాత శాంతి చర్చలు జరుగుతున్న సమయంలో, పాకిస్తాన్ సైన్యం, ఉగ్రవాద సమూహాలు కార్గిల్ రంగంలో చొరబాటు చేశాయి. ఈ దాడి భారత్‌కు ఊహించని దెబ్బగా మారింది. భారత సైన్యం ఆపరేషన్ విజయ్ ద్వారా ఈ చొరబాటును విజయవంతంగా అడ్డుకుంది, కానీ ఈ ఘటన రెండు దేశాల మధ్య విశ్వాస లోపాన్ని మరింత పెంచింది. ఈ చారిత్రక సంఘటన ఈ రోజు కూడా రెండు దేశాల సంబంధాలను విశ్లేషించడానికి ఒక ముఖ్యమైన సందర్భంగా నిలుస్తుంది.ప్రస్తుతం, భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఉద్రిక్తంగానే ఉన్నాయి. కాశ్మీర్ సమస్య, సరిహద్దు ఉగ్రవాదం, రెండు దేశాల రాజకీయ నాయకత్వం ఈ ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. అయితే, కొన్ని కీలక అంశాలు పాకిస్తాన్‌ను మరో కార్గిల్ లాంటి సాహసానికి దూరంగా ఉంచే అవకాశం ఉంది.

సైనిక సన్నద్ధత: కార్గిల్ యుద్ధం తర్వాత, భారత్ తన సరిహద్దు భద్రత, గూఢచర్య వ్యవస్థను గణనీయంగా బలోపేతం చేసింది. ఇది రహస్య చొరబాట్లను కష్టతరం చేస్తుంది.

అంతర్జాతీయ ఒత్తిడి: పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతోంది. అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలు, పాకిస్తాన్ సైనిక సాహసాలను సమర్థించే అవకాశం తక్కువ.

అణ్వాయుధ భయం: రెండు దేశాలూ అణ్వాయుధ శక్తులుగా ఉన్నందున, ఏదైనా సైనిక ఘర్షణ విపరీత పరిణామాలకు దారితీయవచ్చు.

పాకిస్తాన్ వ్యూహాత్మక లక్ష్యాలు

పాకిస్తాన్ విదేశాంగ, రక్షణ విధానాలు ఎక్కువగా దాని సైనిక నాయకత్వంపై ఆధారపడి ఉంటాయి. కొందరు విశ్లేషకులు పాకిస్తాన్ తక్కువ?స్థాయి ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగించే అవకాశం ఉందని, కానీ కార్గిల్ లాంటి బహిరంగ సైనిక దాడిని నివారించవచ్చని భావిస్తున్నారు. దీనికి కారణాలు ఉన్నాయి.

ఆర్థిక అస్థిరత: పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం సైనిక సాహసాలకు అవసరమైన వనరులను పరిమితం చేస్తుంది.

అంతర్గత రాజకీయ సవాళ్లు: పాకిస్తాన్‌లో రాజకీయ అస్థిరత, ప్రభుత్వ?సైనిక సంబంధాలలో ఉద్రిక్తతలు దేశాన్ని బాహ్య సంఘర్షణల నుంచి దృష్టి మళ్లించాయి.

చైనా, ఇతర మిత్రదేశాలు: కొందరు సోషల్ మీడియా వినియోగదారులు చైనా లేదా టర్కీ వంటి దేశాల నుంచి పాకిస్తాన్‌కు మద్దతు ఉండవచ్చని ఊహిస్తున్నారు. కానీ ఇవి ఆధారాలు లేని ఊహాగానాలు మాత్రమే.

భారతదేశం సన్నద్ధత..

భారతదేశం కార్గిల్ యుద్ధం నుంచి నేర్చుకున్న పాఠాలను దృష్టిలో ఉంచుకుని, సరిహద్దు భద్రతను మరింత బలోపేతం చేసింది. ఆధునిక డ్రోన్లు, శాటిలైట్ నిఘా, వేగవంతమైన సైనిక స్పందన వ్యవస్థలు భారత్‌ను ఏ రకమైన చొరబాట్లకైనా సిద్ధంగా ఉంచాయి. అదనంగా, భారత్ దౌత్య విధానం అంతర్జాతీయ సమాజంలో పాకిస్తాన్‌ను ఒంటరిగా చేయడంపై దృష్టి సారించింది.పాకిస్తాన్ మరో కార్గిల్ లాంటి సంఘర్షణను ప్రారంభించే అవకాశం ప్రస్తుత పరిస్థితులలో తక్కువగా కనిపిస్తుంది. అయితే, సరిహద్దు ఉగ్రవాదం చిన్న?స్థాయి ఘర్షణలు కొనసాగే అవకాశం ఉంది. భారతదేశం తన సైనిక సన్నద్ధతను కొనసాగిస్తూనే, శాంతియుత దౌత్య పరిష్కారాల కోసం కూడా కృషి చేయాలి. రెండు దేశాల మధ్య విశ్వాస నిర్మాణం, చర్చల ద్వారా మాత్రమే దీర్ఘకాలిక శాంతి సాధ్యమవుతుంది.

# టర్కీ కాస్కో....మోడీ దెబ్బ

భారత ప్రధాని నరేంద్ర మోదీ కేవలం 10 లక్షలోపు జనాభా ఉన్న చిన్న ద్వీప దేశమైన సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. తద్వారా టర్కీకి గట్టి సందేశం పంపించారు. టర్కీ, సైప్రస్ మధ్య దశాబ్దాలుగా వైరం ఉండగా.. సైప్రస్‌కు అండగా నిలవడం వ్యూహాత్మకంగా, ఆర్థికంగా భారత్‌కు ప్రయోజనకరం. మధ్యధరా సముద్రంలో మన ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి.. యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి సైప్రస్‌తో స్నేహం ఉపయోగపడుతుంది. ఇది భారతదేశానికి ఒక ముఖ్యమైన భాగస్వామిగా మారుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ సైప్రస్ అనే ఓ చిన్న దేశంలో పర్యటిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను మోదీ ఎక్స్ ద్వారా ప్రజలతో పంచుకున్నారు. మధ్యదరా సముద్రంలో చిన్న ద్వీప దేశమైన సైప్రస్ గురించి మనలో చాలా మందికి తెలియదు. ఆ మాటకొస్తే మన దేశాధినేతలు కూడా సైప్రస్‌కు అంతగా ప్రాధాన్యం ఇవ్వలేదు. కానీ ప్రపంచ శక్తిగా ఎదిగే క్రమంలో భారత్.. తనతో కలిసి వచ్చే ప్రతి దేశాన్నీ కలుపుకొని పోతోంది. అయితే సైప్రస్‌తో దోస్తీ మాత్రం అంతకు మించిన కొత్త సమీకరణలకు తెరతీయనుంది.ఎందుకంటే తుర్కియే గుర్తుంది కదా, అదేనండీ టర్కీ . గతంలో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు 'ఆపరేషన్ దోస్త్'తో భారత్ అండగా నిలిచింది. కానీ ఆపరేషన్ సింధూర్ సమయంలో టర్కీ పాకిస్థాన్‌కు మద్దతు ప్రకటించడంతోపాటు.. మనపై దాడులకు డ్రోన్లను సైతం ఇస్లామాబాద్‌కు అందించింది. ఇప్పుడు టర్కీకి ఓ బలమైన సందేశం ఇవ్వడం కోసం ప్రధాని మోదీ సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. సైప్రస్ పర్యటనకు వెళ్తే.. టర్కీకి మెసేజ్ ఎలా ఇస్తారని అనుకుంటున్నారా..? అక్కడికే వస్తున్నాం..టర్కీ, సైప్రస్ రెండింటి మధ్య వైరం ఉంది. 1974లో సైప్రస్ మీద దాడి చేసిన టర్కీ.. ఆ దేశంలో మూడో వంతు భూభాగాన్ని ఆక్రమించుకుంది. అదిగో అప్పటి నుంచి టర్కీ అంటే సైప్రస్‌కు ఏమాత్రం గిట్టదు. అలాంటి సైప్రస్‌కు ప్రధాని మోదీ వెళ్లడం, అది కూడా ఆపరేషన్ సింధూర్ తర్వాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే కావడం అంటే.. నా శత్రువుతో నువ్వు చెలిమి చేస్తే.. నీ శత్రువుతో నేను దోస్తీ చేస్తానని టర్కీకి బలంగా సంకేతాలు ఇచ్చినట్టే కదా. టర్కీ గనుక తన జోలికొస్తే.. భారత్ తనకు అండగా ఉంటుందనే భరోసా సైప్రస్‌కు దక్కినట్టే.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా, అత్యంత శక్తివంతమైన సైనిక శక్తుల్లో ఒకటిగా ఎదుగుతోన్న భారత్‌తో స్నేహం అనేది సైప్రస్‌కు కొండంత అండ అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. భారత్‌తో మరింత సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే ఉద్దేశంతో ఉన్న సైప్రస్.. ప్రధాని మోదీని తమ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకరియోస్ ఎఎఎ'తో సత్కరించి గౌరవించింది.సైప్రస్‌కు మన మద్దతు దొరుకుతుంది. టర్కీ మీద కోపంతో ఆ దేశానికి మద్దతు ఇవ్వడం వల్ల మనకు వచ్చే లాభం ఏంటి అనుకుంటున్నారా? వ్యూహాత్మకంగా, దౌత్యపరంగా, భౌగోళిక రాజకీయ పరంగానే కాకుండా ఆర్థికంగానూ సైప్రస్‌తో దోస్తీ భారత్‌కు ప్రయోజనకరం కానుంది.టర్కీ, సిరియాలకు దగ్గరగా ఉండే సైప్రస్ భౌగోళికంగా ఆసియాలో ఉన్నట్టుగా ఉంటుంది. కానీ ఆ దేశానికి యూరోపియన్ యూనియన్ (ఈయూ)లో సభ్యత్వం ఉంది. పశ్చిమ దేశాలతో దానికి మంచి సంబంధాలే ఉన్నాయి. అంతే కాదు 2026లో ఈయూ అధ్యక్ష పదవిని చేపట్టనుంది. అంటే యూరోపియన్ దేశాలతో మన సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి, మన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సైప్రస్ ఉపయోగపడనుంది. ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి కూడా ఈ ద్వీప దేశం మనకు ఉపయోగపడుతుంది.పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదం, కశ్మీర్ అంశంతోపాటు.. ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలనే డిమాండ్ విషయంలో సైప్రస్ ఇండియాకు మద్దతునిస్తోంది. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడిని సైతం సైప్రస్ ఖండించింది. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఈయూలో లేవనెత్తుతామని ప్రకటించింది.సైప్రస్‌తో స్నేహం చేయడం వల్ల మధ్యదరా సముద్రంలోని కీలక ప్రాంతంలో మన ప్రాబల్యాన్ని పెంచుకోవచ్చు. సైప్రస్‌లో ఆర్థిక సేవల రంగం చాలా అభివృద్ధి చెందింది. పన్ను విధానాలు అనుకూలంగా ఉంటాయి. షిప్పింగ్ పరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది. దీంతో భారత కంపెనీలు యూరప్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి ఇది అనువైన చోటు అని చెప్పొచ్చు. భారతదేశ వ్యాపారాలకు ఈయూలో గేట్ వేగా సైప్రస్ మారుతుంది. సైప్రస్‌లోని అతిపెద్ద బ్యాంకులలో ఒకటైన యూరో బ్యాంక్, ముంబైలో ఆఫీసును ప్రారంభిస్తామని ప్రకటించింది.భారతదేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టే విషయంలో సైప్రస్ కీలక పాత్ర పోషించనుంది. రెండు దేశాల మధ్య డబుల్ టాక్సేషన్ అవాయిడెన్స్ అగ్రిమెంట్ ఉంది. తూర్పు మధ్యధరా ప్రాంతంలోని నిక్షేపాల నుంచి సహజ వాయువును వెలికి తీయడంలో సైప్రస్ ముఖ్య పాత్ర పోషిస్తోంది. టర్కీ తవ్వకాల కారణంగా ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భవిష్యత్తులో భారత్, సైప్రస్ మధ్య ఎనర్జీ సెక్టార్‌లో భాగస్వామ్యానికి అవకాశం ఉంది. మన సహజవాయువు అవసరాలను తీర్చడానికి సైప్రస్ ఉపయోగపడే అవకాశం ఉంది.భారత్- పశ్చిమాసియా- యూరప్ ఎకానమిక్ కారిడార్‌లో సైప్రస్ కీలకమైన భాగం అయ్యే అవకాశం ఉంది. టర్కీ విస్తరణ వాదాన్ని అడ్డుకోవడానికి భారత్ సైప్రస్‌కు ఉపయోగపడితే.. సైప్రస్ ద్వారా మధ్యదరా సముద్ర ప్రాంతంలో భారత్ ప్రాబల్యం పెరుగుతుంది.

సైప్రస్‌లోని కొంత భూభాగాన్ని టర్కీ ఆక్రమించిన తర్వాత.. ఉద్రిక్తతలను నివారించడానికి ఐక్యరాజ్య సమితి 'గ్రీన్ లైన్' పేరిట బఫర్ జోన్‌ను ఏర్పాటు చేసింది. ఈ గ్రీన్ లైన్ ఏరియాను సైతం ప్రధాని మోదీ సందర్శించనున్నారు.

తద్వారా టర్కీ విస్తరణ వాదాన్ని ఎత్తి చూపడంతోపాటు.. సైప్రస్‌కు తాము అండగా ఉంటామని స్పష్టమైన సంకేతం ఇచ్చినట్లు అవుతుంది.ఆపరేషన్ సింధూర్ సమయంలో టర్కీ లాగే అజర్‌బైజాన్ సైతం పాకిస్థాన్‌కు మద్దుతు ఇచ్చింది. ఆ దేశానికి శత్రుదేశమైన ఆర్మేనియా సైతం భారత్‌తో దోస్తీ కోసం ఆశగా ఎదురు చూస్తోంది. మోదీ త్వరలోనే ఆ దేశంలోనూ పర్యటిస్తారేమో చూడాలి.

# అండమాన్ లో భారీగా చమురు నిల్వాలు

న్యూఢిల్లీ, జూన్ 17, (న్యూస్ పల్స్) ఇప్పటికే భారత్ నాలుగో ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. జపాన్ దేశాన్ని పక్కనపెట్టి.. జర్మనీని అధిగమించి.. మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తోంది. అదే గనక వాస్తవరూపం దాల్చితే జర్మనీ మన తర్వాతి స్థానంలోకి వెళ్లిపోతుంది.ఎలాగూ మూడో స్థానంలోకి వెళ్తాం కాబట్టి మన ముందు కేవలం డ్రాగన్, అమెరికా దేశాలు మాత్రమే ఉంటాయి. అప్పుడిక ఆ రెండు దేశాలను అధిగమించడానికి మనం ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. అయితే అన్నీ మంచి శకునములే అన్నట్టుగా.. భారత్ రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి చేస్తున్న ప్రయత్నం ఫలించే విధంగా కనిపిస్తోంది. ఒకవేళ అదే గనుక వాస్తవరూపం దాల్చితే.. ప్రపంచంలోనే మనం రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటాం. చైనాను సైతం పడగొట్టి.. అమెరికాకు సవాల్ విసిరేస్థాయిలో ఉంటాం. ఇంతకీ మన శాస్త్రవేత్తలు ఏం కనుగొన్నారు? కేంద్ర మంత్రి ఎలాంటి కీలక వ్యాఖ్యలు చేశారు? ఇంతకీ అండమాన్ సముద్రంలో ఏముంది? అది వెలికి తీస్తే ఏం జరుగుతుంది?ప్రపంచ గమనాన్ని మార్చుతుంది కేవలం ఒకటే ఒకటి. అదే ముడిచమురు. ఆ చమురు నిల్వలు ఉన్న దేశాలు ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్నాయి. దుబాయ్ ప్రపంచంలోనే అతిపెద్ద వాణిజ్య నగరంగా ఏర్పడిందంటే దానికి కారణం చమురు మాత్రమే. ఆ చమురు కోసమే అమెరికా ఇరాన్, ఇరాక్ వంటి దేశాలపై యుద్ధాలు చేసింది. చమురు నిల్వలపై గుత్తాధిపత్యాన్ని సాధించడానికి రకరకాల ప్రయత్నాలు చేసింది. చివరికి ఎంతో కొంత విజయం సాధించింది. ఇక ఉక్రెయిన్ తో ఏళ్ల పాటు యుద్ధం సాగిస్తున్న రష్యా.. ఆర్థికంగా ఇప్పటికీ అదే స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం చమురు మాత్రమే. అందువల్లే చమురు ప్రపంచ ఆర్థిక రంగాన్ని శాసిస్తోంది. అయితే ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా ఉన్న మనదేశంలో చమురు నిల్వలు అంతంత మాత్రమే. పైగా అవి మన దేశీయ అవసరాలకు సరిపోవు. అందువల్లే విదేశాల నుంచి ముడిచమురు దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది.ఇక మనదేశంలో విస్తారంగా సముద్రాలు ఉన్నాయి. అయితే ఇలాంటి సముద్రతీరం ఉన్న ప్రధాన ప్రాంతాలలో అండమాన్ ఒకటి. ఈ అండమాన్ సముద్రంలో కొంతకాలంగా మన శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. ఆ ప్రయోగాలు ఇప్పుడు సత్ఫలితాన్ని ఇచ్చినట్టు కనిపిస్తోంది. ఎందుకంటే అండమాన్ సముద్రంలో దాదాపు 11.6 బిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. వీటిని కనుక వెలికి తీస్తే మన ఎకానమీ 3.7 ట్రిలియన్ డాలర్ల నుంచి 20 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు.. మన దేశం ముడిచమురు దిగుమతుల్లో ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. ఈ చమురు కోసం భారీగా విదేశీ మారక నిల్వలను ఖర్చు చేస్తోంది. ఒకవేళ ఈ చమురు గనుక వెలికి తీసినట్టయితే.. అప్పుడు దేశ అవసరాలతో పాటు.. ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశం ఉంటుంది. అప్పుడు మన దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుంది. ప్రపంచ దేశాలను అధిగమించి.. రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా.. అన్ని అనుకూలిస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది.

# పాకిస్తాన్, ఇరాన్ కకావికలం

న్యూఢిల్లీ, జూన్ 17, (న్యూస్ పల్స్) ప్రపంచంలో అగ్రదేశాలతో సమానంగా తమ వద్ద కూడా అన్వాయుధాలు ఉండాలని ఇస్లామిక్ దేశాలు కలలు కన్నాయి. అయితే ఇందులో కేవలం మూడు దేశాలు మాత్రమే ఒక అడుగు ముందుకు వేశాయి. కానీ వాటి కలలను అమెరికా, భారత్, ఇజ్రాయెల్ కల్లలు చేశాయి.

ఇరాక్, ఇరాన్, పాకిస్తాన్ దశాబ్దాలుగా అణు శక్తి ఆయుధాల రంగంలో తమ ఆధిపత్యాన్ని స్థాపించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ మూడు దేశాల అణు కార్యక్రమాలు వివాదాస్పదంగా, అంతర్జాతీయ ఒత్తిళ్లకు కేంద్రంగా ఉన్నాయి. అయితే, అమెరికా ఇరాక్ అణు కార్యక్రమాలను ఆదిలోనే తుంచేసింది. సద్దాం హుస్సేన్‌ను చంపడంతోపాటు అక్కడి ప్రభుత్వం మార్చడం, అమెరికా సైనిక చర్యలతో ఇరాక్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైంది. దీంతో అణ్వయుధం తయారు చేయాలన్న ఇరాక్ కల చెదిరిపోయింది. ఇక ఇటీవలి పరిణామాలు ఇరాక్, పాకిస్తాన్ దేశాల అణు ఆశలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.ఇరాన్ అణు కార్యక్రమం, 2015లో జాయింట్ కాంప్రహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. అయితే, 2018లో యునైటెడ్ స్టేట్స్ ఈ ఒప్పందం నుంచి వైదొలగడం, కఠిన ఆంక్షలు విధించడం వల్ల ఇరాన్ అణు కార్యక్రమం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. ఆర్థిక సంక్షోభం, అంతర్జాతీయ ఒడంబడికలలో విశ్వాసం కోల్పోవడం వల్ల ఇరాన్ అణు ఆకాంక్షలు దెబ్బతిన్నాయి. ఇటీవలి చర్చలు ఏఅఖూం ని పునరుద్ధరించడంలో విఫలమవడం, ఇజ్రాయెల్ నుంచి సైనిక ఒత్తిడి ఇరాన్‌ను మరింత ఇరుకున పెట్టాయిపాకిస్తాన్ 1998లో అణు పరీక్షలు నిర్వహించి, అణు శక్తి దేశంగా గుర్తింపు పొందింది. అయినప్పటికీ, ప్రస్తుత ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత, అంతర్జాతీయ ఆంక్షల భయం పాకిస్తాన్ అణు కార్యక్రమాన్ని దెబ్బతీస్తున్నాయి. అణు ఆయుధాల నిర్వహణ, ఆధునీకరణకు అవసరమైన ఆర్థిక వనరులు కొరవడటం, చైనాపై ఆధారపడటం పాకిస్తాన్‌ను ఒక గండిలో పడేసింది. అంతర్జాతీయ సమాజం నుంచి నిరంతర పరిశీలన, భారత్‌తో ఉద్రిక్తతలు ఈ సవాళ్లను మరింత తీవ్రతరం చేస్తున్నాయి.ఇరాన్, పాకిస్తాన్‌లు అంతర్జాతీయ సమాజం నుంచి విభిన్న ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ఆంక్షలు, సైనిక బెదిరింపులు ఉండగా, పాకిస్తాన్‌పై ఆర్థిక సంక్షోభం, ఉగ్రవాద ఆరోపణలు ఒత్తిడి తెస్తున్నాయి. అణు ప్రసార నిరోధక ఒప్పందం వంటి అంతర్జాతీయ చట్రంలో ఈ దేశాలు సమర్థవంతంగా సహకరించలేకపోవడం వాటి అణు కార్యక్రమాలకు అడ్డంకిగా నిలుస్తోంది.ఇరాన్, పాకిస్తాన్ అణు కార్యక్రమాలు విఫలమవడం దక్షిణాసియా, మధ్యప్రాచ్య ప్రాంతాలలో శక్తి సమతుల్యతను ప్రభావితం చేస్తుంది. ఇరాన్ విషయంలో, అణు కార్యక్రమం ఆగిపోవడం ఇజ్రాయెల్, సౌదీ అరేబియా వంటి దేశాలకు వ్యూహాత్మక ప్రయోజనం కల్పిస్తుంది. పాకిస్తాన్ విషయంలో, అణు ఆయుధాల ఆధునీకరణలో వెనుకబడటం భారత్‌తో రక్షణ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఈ రెండు దేశాలూ తమ అణు ఆకాంక్షలను కొనసాగించాలంటే, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ సహకారం కీలకం.

పాకిస్థాన్‌ను దెబ్బకొట్టిన భారత్..

పహల్గాం ఉగ్రదాడకి ప్రతీకారంగా భారత్ చేపిట్టిన ఆపరేషన్ సిందూర్‌తో 9 ఉగ్రస్థావరాలతోపాటు 11 ఎయిర్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. కిరాణా హిల్స్‌లోని పాకిస్థాన్ అణు మానిటరింగ్ సిస్టం దెబ్బతిన్నది. నూర్‌ఖాన్ ఎయిర్ బేస్‌పై దాడితో అమెరికాకు నష్టం కలిగింది.ఇక ఇజ్రాయెల్ దాడితో ఇప్పుడు ఇరాన్ అణ్వాయుధాలు కూడా దెబ్బతిన్నాయి. కనీసం మూడు దశాబ్దాలు వెనక్కి వెళ్లింది. అంటే అణ్వాయుధాలు పునరుద్ధరించుకోవాలంటే మరో 30 ఏళ్లు పడుతుంది. అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ టెహ్రాన్‌తోపాటు అణుస్థావరాలను ధ్వంసం చేసింది.

ఆర్థికంగానూ ఇరాన్‌ను దెబ్బతీసింది.ఇరాక్, ఇరాన్, పాకిస్తాన్‌ల అణు కార్యక్రమాలు రాజకీయ, ఆర్థిక, అంతర్జాతీయ ఒత్తిళ్ల వల్ల చిన్నాభిన్నమవుతున్నాయి.

ఈ దేశాలు తమ అణు ఆకాంక్షలను సాకారం చేసుకోవాలంటే, దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరచడం, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడం అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశాల అణు కలలు అంతర్జాతీయ ఒత్తిళ్ల నీడలో కమిలిపోతున్నాయి.

# ఎనిమిదేళ్ల నుంచి నరకం

హైదరాబాద్, జూన్ 17,నగరంలో ట్రాఫిక్ తగ్గించే చర్యల్లో భాగంగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టారు. 8 ఏండ్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు సాగడంతో అంబర్ పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎట్ట కేలకు ఇటీవలే ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చినా? పక్కా ప్రణాళిక కుండా ఏర్పాటు చేసిన ఫ్లై ఓవర్ నిర్మాణంతో స్థానిక ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు.కనీసం సర్వీసు రోడ్లు వేయకుండానే ఫ్లై ఓవర్‌ను కేంద్ర, రాష్ట్ర మంత్రులు అధికారికంగా ప్రారంభించి చేతులు దులుపేసుకున్నారు. ప్రధానంగా అంబర్ పేట చే నంబరు చౌరస్తా నుంచి గోల్నాక వెళ్లే సర్వీసు రోడ్డు అందుబాటులోకి రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు.అంబర్ పేట ఫ్లై ఓవర్ నిర్మాణానికి మొత్తం రూ.415 కోట్ల ఖర్చు కాగా, అందులో భూ నిర్వాసితుల కోసం జీహెచ్ఎంసీ నిధులు రూ.192 కోట్ల వాటాగా ఉంటే.. దాదాపు రూ.323 కోట్ల నిధులు నేషనల్ హైవే అథారిటీ వెచ్చించింది. 8 ఏండ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న అంబర్ పేట వాసులకు ఇటీవల ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇదిలా ఉంటే అంబర్ పేట చే నంబరు చౌరస్తా నుంచి గోల్నాక చౌరస్తా వరకు ప్రతి నిత్యం వేలాదిగా వాహన దారులు ప్రయాణిస్తుంటారు.ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా ఈ సర్వీసు రోడ్డు కొన్నేండ్లుగా మూసి వేశారు. దీంతో చే నంబరు చౌరస్తా నుంచి జిందా తిలస్మాత్ మీదుగా గోల్నాక చౌరస్తా వరకు దాదాపు కిలో మీటరు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీంతో స్థానికులతో పాటు సర్వీసు రోడ్డు వైపు మీదుగా ఉన్న షాపుల్లో వ్యాపారాలు లేక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

## అనుమానాస్పద స్థితి లో గుర్తు తెలియని శవం

రాయచోటి పట్టణ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లో అనుమానాస్పద స్థితి లో గుర్తు తెలియని శవం ఉన్నట్లు మంగళవారం ఉదయం పోలీసులు గుర్తించారు. తల, ముఖం, చేతి పై రక్త గాయాలు ఉన్నాయన్నారు. ఇక్కడ చంపారా లేదా బయట చంపే ఇక్కడికి తీసుకొచ్చి పడేసారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పంచనామా నిమిత్తం బాడీని మార్చురీకి వైద్య సిబ్బంది తరలించారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది..

# ఆసిఫాబాద్ జిల్లాలో భారీగా నకిలీ విత్తనాలు

అదిలాబాద్, జూన్ 17,వర్షాకాలం మొదలైంది. రైతులు పంటలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కానీ నకిలీ విత్తనాల సమస్య అన్నదాతలను వెంటాడుతోంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ విత్తనాల దందా యథేచ్ఛగా కోనసాగుతోంది. కొందరు అక్రమార్కులు అమాయక రైతులకు మాయమాటలు చెప్పి నిండా ముంచుతున్నారు. నకిలీ విత్తనాల విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీసులు అక్కడక్కడా మాటు వేసి పట్టుకుంటున్నా మోసాలు మాత్రం ఆగడంలేదుకుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏటా వానాకాలంలో అత్యధికంగా 3.35 లక్షలకు పైగా ఎకరాల్లో రైతులు పత్తి పంట సాగు చేస్తుంటారు. దీనిని ఆసరా చేసుకున్న దళారులు జిల్లాలో కొన్నేళ్లుగా పత్తి విత్తనాల నకిలీ దందాను మొదలుపెట్టారు.

ఈ దందా జిల్లాలోని సరిహద్దు మండలాల్లో మూడు పూవులు ఆరు కాయలుగా కోనసాగుతోంది. జిల్లాలో గత రెండు నెలల్లో సుమారు రూ.కోటి విలువైన దాదాపుగా 3 వేల కిలోలకు పైగా నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. దీంతో జిల్లాలో ఏస్థాయిలో నకిలీ విత్తనాల దందా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానెపల్లి మండలంలో ఎల్,బిక్షపతి వద్ద రూ.10.50 లక్షల విలువైన మూడు క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు గత నెలలో పోలీసులు పట్టుకున్నారు. బెజ్జూర్ కు చెందిన కె.చంద్రశేఖర్ విజయవాడ నుంచి కాగజ్ నగర్ కు నకిలీ విత్తనాలు తరలించారు. ఏప్రిల్ 4న కాగజ్ నగర్ పట్టణంలో నవతా ట్రాన్స్ పోర్ట్ లో రూ.1.57 లక్షల విలువైన 45 కిలోల నకిలీ విత్తనాలు పట్టుకున్నారు. అందవెల్లి బోడపల్లి గ్రామాల్లో రూ.3.50 లక్షల విలువైన 100 కిలోల నకిలీ బీటీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. మే 7న పెంచికల్ పేట్ మండలంలో రెండు వాహనాల్లో తరలిస్తున్న రూ.12 లక్షల విలువైన 4 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకుని నలుగురిని అరెస్టు చేశారు.మే 24న కాగజ్ నగర్ మండలం పెద్దవాగు సమీపంలో ఐచర్ వాహనంలో తరలిస్తున్న రూ.60 లక్షల విలువైన 20 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. మే 25న బెజ్జూర్ మండలం సుశ్మీర్ లో రూ.6 లక్షల విలువైన 170 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు పట్టుకున్నారు. జిల్లాలో ఈసారి మొత్తం రూ.కోటి విలువ చేసే నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానెపల్లి, బెజ్జూర్, కౌటాల, సిర్పూర్(టీ), సరిహద్దు మండలాల కేంద్రంగా ఈ దందా జోరుగా సాగుతుందని ఆరోపణలున్నాయి. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దళారులు ఖరీఫ్ సీజన్ కు ముందే నకిలీ విత్తనాలను జిల్లాకు సరఫరా చేస్తున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల మండలాలైన కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూర్, పెంచికల్పేట్, సిర్పూర్(టి), తదితర మండలాల్లో సబ్ ఏజెంట్లను నియమించుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి నకిలీ పత్తి విత్తనాలు నిషేధిత గడ్డిమందును పలు ప్రైవేట్ ట్రాన్స్పోర్టులు, లారీల్లో జిల్లాకు చేరవేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పలువురు దళారులు గోదాంలను ఏర్పాటు చేసుకుని నకిలీ విత్తనాలు నిల్వ చేస్తున్నారు.

అక్కడి నుంచి కౌటాల మండలాల సరిహద్దులోని వార్ధా ప్రాణహిత నదుల మార్గాన నాటు పడవల్లో మండలాల్లోని సబ్ ఏజెంట్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ దందా ఏటా జిల్లాలో కొనసాగుతున్నప్పటికీ కేవలం చిన్న మొత్తంలో కొనుగోలు చేసి విక్రయిస్తున్న వారిని మినహా అసలు సూత్రధారులను పట్టుకున్న దాఖలాలు లేవు. ఆయా శాఖల అధికారులకు దందా చేసే అసలు వ్యక్తులు తెలిసినప్పటికీ మామూలుగానే వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో నకిలీ విత్తనాల వ్యాపారం రైతులను కలవర పెడుతోంది.

వానాకాలం సీజన్ ప్రారంభం కానుండటంతో అన్నదాతలు పోలాలను సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. భూసారం దెబ్బతినడంతో పాటు వాతావరణ కాలుష్యానికి కారణమవుతుందన్న శాస్త్రవేత్తల సూచనల మేరకు దేశంలో బీజీ 3 రకాలను నిషేధించారు. నాణ్యమైన బీటి2 విత్తనాలే నాటాలని ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని, నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

హైదరాబాద్, జూన్ 17, అసాంఘిక కార్యకలాపాలకు ప్రభుత్వ పాఠశాలలు నిలయాలుగా మారుతున్నాయి. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శిర్లాయిల్స్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, లెనిన్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో గంజాయి రాయుళ్లు స్వైర విహారం చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సేవించిన మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. పాఠశాలలో ఉన్న లైట్లు, ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు ధ్వంసం చేస్తున్నట్లు ఉపాధ్యాయుల పేర్కొంటున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగేందుకు ప్రయత్నం చేస్తున్న తమపై గంజాయి రాయుళ్లు ఎదురుదాడికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, వాటర్ పైప్ లైన్లు, నల్లాలను సైతం ఎత్తుకుపోయినట్లు టీచర్లు పేర్కొంటున్నారు.జిల్లాలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు లక్షల వరకు నష్టం జరిగినట్లు మండల విద్యాధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. గంజాయి రాయుళ్లు చేస్తున్న అరాచకాలపై మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా టీచర్లకు, విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శిర్లాహిల్స్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సైతం సైతం ఇలాంటి ఘటనలు పునరావృత్తం అవుతున్నట్లు టీచర్లు పేర్కొంటున్నారు. గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు రక్షణ లేకపోతే ఇక సుదూర ప్రాంతాలలో ఉన్న పాఠశాలల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఉపాధ్యాయులు ఫిర్యాదులు చేస్తున్న పోలీసులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. గంజాయి రాయుళ్లు ప్రభుత్వ పాఠశాలలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి.ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నిరోధించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని పదేపదే చెప్తున్నప్పటికీ ఎక్కడ కూడా సత్ఫలితాలు వచ్చిన సందర్భాలు కనిపిస్తలేవు. ప్రభుత్వ పాఠశాలలే కాకుండ, చెరువుల సమీపంలోనూ గంజాయి రాయుళ్లు తిష్ట వేస్తున్నారని కాలనీవాసుల నుంచి సైతం పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసినా గంజాయి రాయుళ్లను నియంత్రించడంలో పోలీసులు విఫలం చెందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదులకు స్పందించి గంజాయి రాయుళ్లపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడంపై పలు అనుమానాలకు తావిస్తున్నట్లు ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. జిల్లెల్లగూడ చల్లాలింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గంజాయి రాయుళ్లు ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. లైట్లు, సీసీ కెమెరాలు, పైపులు ధ్వంసం చేశారు. రెండు లక్షల వరకు నష్టం జరిగింది. మళ్లీ రూ. 1,50,000 పెట్టి అన్ని రిపేర్ చేయించాం. మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశాం. ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ కల్పించాలి. సాయంత్రం అయిందంటే గంజాయి రాయుళ్లు తిష్ట వేస్తున్నారు అని ఎంఈవో పేర్కొన్నారు.

# నార్త్ రింగరోడ్డుకు మహర్ధశ

హైదరాబాద్, జూన్ 17, తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగు రోడ్డు నుంచి సుమారు 40 కి.మీ దూరంతో ఈ ప్రాజెక్టుని నిర్మిస్తున్నారు. అయితే ఉత్తర భాగం పనుల టెండర్లపై ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతోంది. బిడ్లు సమర్పించడానికి జూన్ 18 వరకు మాత్రమే గడువు ఉండగా.. 19న టెండర్లను తెరవాల్సి ఉంటుంది. గతేడాది డిసెంబరు 27న భారత జాతీయ రహదారుల అధికార సంస్థ ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం పనుల కోసం ఐదు ప్యాకేజీలుగా టెండర్లను ఆహ్వానించింది. కానీ ఆరు నెలలుగా ప్రతి నెలా టెండర్ల గడువును పొడిగిస్తూ వస్తోందిఇక ఉత్తర భాగాన్ని ముందుగా నాలుగు వరుసల రహదారిగా నిర్మించాలనుకున్నా.. ఆరు వరుసల రహదారిగా విస్తరించే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే ఆరు వరుసల విస్తరణకు కేంద్ర మంత్రివర్గం నుండి ఇంకా ఆమోదం లభించలేదు. ఆరు వరుసల రహదారికి మార్చాల్సి వస్తే.. ఎన్‌హెచ్‌ఏఐ మళ్లీ టెండర్లను పిలవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇప్పటికే ట్రాఫిక్ సర్వేతో పాటు మరోసారి డీపీఆర్‌పై అధ్యయనం చేసింది. రెండు రోజుల్లో బిడ్ల దాఖలు గడువు ముగియనుండటంతో ఎన్‌హెచ్‌ఏఐ గడువును మళ్లీ పొడిగిస్తుందా? లేక కొత్త ప్యాకేజీలతో ఆరు వరుసల రహదారికి టెండర్లను పిలుస్తుందా? అనే సందిగ్ధత కొనసాగుతోంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం పనులను వేగవంతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇవాళ మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో ఆర్‌ఆర్‌ఆర్ పనులపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగం పనులను కూడా చేపట్టాలని కేంద్రాన్ని తరచుగా కోరుతోంది. ఒకవేళ కేంద్రం ఆమోదించకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం.హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు విషయానికొస్తే.. మె?త్తం పొడవు సుమారు 340 కిలోమీటర్లు. ఉత్తర భాగం సుమారు 161 కిలోమీటర్లు (సంగారెడ్డి - నర్సాపూర్ - తూప్రాన్ - గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ - యాదాద్రి - భువనగిరి - చౌటుప్పల్) వరకు దక్షిణ భాగం పనులు సుమారు 182 కిలోమీటర్లు (చౌటుప్పల్ - శివన్నగూడెం - కందుకూరు - ఆమన్‌గల్ - చేవెళ్ల - శంకర్‌పల్లి - సంగారెడ్డి) వరకు నిర్మించనున్నారు.

మొత్తం ప్రాజెక్టుకు సుమారు రూ.17 వేల కోట్ల నుంచి రూ.21 వేల కోట్లు. 2026 నాటికి ఉత్తర భాగం, 2027-2028 నాటికి దక్షిణ భాగం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నగరం చుట్టూ కనెక్టివిటీ మెరుగుపడి, ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. అంతేకాకుండా హైదరాబాద్ చుట్టూ స్థిరాస్థి రంగం పుంజుకుంటుంది.

### షాద్ నగర్ రాజకీయం లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

షాద్ నగర్ రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఫోన్ టైపింగ్ వ్యవహారం షాద్ నగర్ పట్టణం రాజకీయానికి తగిలింది. బీజేపీ నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుండి టికెట్ ఆశించి, టికెట్ రాకపోవడంతో ఫార్వార్డ్ బ్లాక్ నుండి ఎన్నికల బరిలో దిగారు. ఎన్నికల అనంతరం తిరిగి బీజేపీ గూటికి చేరారు.విష్ణువర్ధన్ రెడ్డి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... ఈనెల 14వ తేదీన తనకు జూబ్లీహిల్స్ పోలీసుల నుండి నోటీసు అందిందని, పోలీసు విచారణ జాబితాలో తన ఫోన్ నెంబర్ ఉందని, దీనిపై విచారించాలని పిలుపురాగా ఆ నోటీసు అందుకొని విచారణకు హాజరైనట్లు తెలిపారు. నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు సంబంధించిన మీ ఫోన్ డేటా వివరాలు తమ వద్ద ఉన్నాయని, అంతకు ముందు ఉన్న డేటా లేదని పోలీసులు విచారణలో చెప్పినట్లు తెలిపారు. తన నెంబర్ 9618567566 నెంబర్ ట్యాపింగ్ జరిగిందని పోలీసులు ధ్రువకరించినట్లు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఆ మధ్య కాలంలోనే తనపై 8 ఎన్నికల కేసులు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు కూడా విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంలో తన ఫోన్ ను చట్ట విరుద్ధంగా ట్యాపింగ్ చేసిన వారు ఎవరైనా సరే, ఎంత పెద్దలైనా సరే, ఏ పార్టీ వారు అయినా సరే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన గోప్యతను భంగపరిచే హక్కు ఎవరికీ లేదన్నారు. ముఖ్యంగా తన ఫోన్ ట్యాపింగ్ జరిగాక తాను ఎవరెవరితో ఏం మాట్లాడానో, ఎన్నికల్లో జర్నలిస్టులు, ముఖ్య నేతలు, అధికారులు, తన బంధువులు, పార్టీ కార్యకర్తలు, తన భార్యాపిల్లలు ఎవరెవరితో సంభాషించానో వీటన్నింటినీ దొంగచాటుగా విని తన ప్రాథమిక హక్కును హరించారని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను ఇంకా దీనికి సంబంధించిన నాయకులు ఎవరైనా సరే చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# సెహోభాష్... సరిత

నల్గొండ జూన్ 17, ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ రాణించి చరిత్ర సృష్టిస్తున్నారు. తాజాగా.. సరిత అనే తెలంగాణ ఆర్టీసీ తొలి మహిళా బస్ డ్రైవర్‌గా రికార్డు సృష్టించారు. జూన్ 14న డ్యూటీలో చేరిన ఆమె.. మొదటి రోజు హైదరాబాద్ నుంచి నల్గొండ జిల్లా మిర్యాలగూడకు ఆర్టీసీ బస్సు నడిపారు. ఢిల్లీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తించిన సరిత.. ప్రత్యేక అనుమతితో తెలంగాణ ఆర్టీసీలో చేరారు. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు సరికొత్త చరిత్రను లిఖిస్తున్నారు. అన్ని రంగాల్లోనూ తమదైన ముద్రవేస్తున్నారు. తమ నైపుణ్యాలు, ప్రతిభతో గొప్ప విజయాలు సాధిస్తున్నారు. తాజాగా.. తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా సరిత అనే మహిళ విధుల్లో చేరి రికార్డు సృష్టించింది.

డ్యూటీలో చేరిన ఆమె.. మె?దటి రోజు హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు ఆర్టీసీ బస్ నడిపారు. ఇన్నిరోజులు దేశ రాజధాని ఢిల్లీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తించిన సరిత ప్రత్యేక అనుమతితో తెలంగాణ ఆర్టీసీలో చేరారు. పురుషాధిక్య రంగంగా భావించే రవాణా రంగంలో సరిత లాంటి మహిళలు అడుగుపెట్టి సమర్థవంతంగా విధులు నిర్వర్తించడం స్త్రీ సాధికారతకు నిలువెత్తు నిదర్శనం.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సీత్య తండాకు చెందిన వాంకుడోతు సరిత జీవితం ఎన్నో కష్టాలు, సవాళ్లతో కూడుకున్నది. వాంకుడోతు రాంకోటి, రుక్కా దంపతులకు ఆరుగురు సంతానంలో ఐదో అమ్మాయి సరిత. నలుగురు అక్కల పెళ్లి కోసం తన తండ్రి ఉన్న మూడెకరాల భూమిని అమ్మివేయడంతో కుటుంబ పోషణ భారమైంది. దీంతో పదో తరగతి మధ్యలోనే చదువు ఆపేసి తండ్రికి చేదోడు వాదోడుగా నిలిచింది. వేసవి సెలవుల్లో దేవరకొండలోని అక్క ఇంటికి వెళ్లిన సరిత తన బావ వద్ద ఆటో నడపడం నేర్చుకుంది. దురదృష్టవశాత్తు కొన్నాళ్లకే బావ అనారోగ్యంతో మరణించడంతో తల్లిదండ్రులు, తమ్ముడితో పాటు అక్క బాధ్యతను కూడా సరిత తన భుజాలపై వేసుకుంది. దేవరకొండ ప్రాంతంలో ఆటో నడపడం మొదలుపెట్టింది.ఆటో నడుపుతున్నప్పుడు ఆకతాయిల అల్లరి ఎక్కువ కావడంతో సరిత తన ఆహార్యాన్ని మార్చుకుంది. జుట్టు కత్తిరించుకుని, ప్యాంటు, షర్టు ధరించి పురుషుడిలా తయారైంది. ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తూ.. ప్రైవేట్‌గా పదో తరగతి పాసై హెవీ మోటార్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా పొందింది. 2010లో నల్లగొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కాగా.. సరిత దరఖాస్తు చేసుకుంది. మహిళల నుంచి వచ్చిన ఏకైక దరఖాస్తు ఆమెదే. అయితే ఆ సమయంలో అధికారులు ఆడవారిని డ్రైవర్లుగా తీసుకోలేమని ఆమె దరఖాస్తును తిరస్కరించారు. అయినా సరిత వెనకడుగు వేయలేదు. ఆమె పట్టుదల, ఆత్మవిశ్వాసంతో తన కలను నిజం చేసుకోవడానికి మరింత దృఢంగా ప్రయత్నించింది.కొన్ని సంవత్సరాల పాటు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాల బస్సును కూడా నడిపారు. 2014లో ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ లో డ్రైవర్‌గా ఎంపికయ్యారు. దేశంలోనే ప్రభుత్వ రంగంలో బస్సు నడిపిన మొదటి మహిళా డ్రైవర్‌గా ఆమె గుర్తింపు పొందారు. ఆమె సరోజిని నగర్ డిపోలో పనిచేస్తూ రోజుకు సుమారు 135 కి.మీ బస్సు నడిపేవారు. ఢిల్లీలో ఆమె సేవలకు మంచి గుర్తింపు లభించింది. ఆమె అనేక అవార్డులు, రివార్డులు అందుకున్నారు. 2018లో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారం, కిరణ్ బేడీ వంటి ప్రముఖుల చేతుల మీదుగా 'ఉమెన్ అచీవర్స్' అవార్డును అందుకున్నారు.ఢిల్లీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా ఉండటం, ఖర్చులు ఎక్కువగా ఉండటంతో సరిత తెలంగాణకు తిరిగి రావాలని భావించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి తనకు ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆయన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌లతో మాట్లాడి.. స్పెషల్ రిక్రూట్‌మెంట్ కింద ఆమెకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

ఆమె విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఆర్టీసీలో అవకాశం కల్పించింది.తాజాగా.. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు బస్సును నడిపి ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్‌గా రికార్డు సృష్టించారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా సవాళ్లతో కూడిన రంగంలో రాణించగలరని నిరూపించి అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు. సరిత ప్రయాణం మహిళా సాధికారతకు ఒక ఉదాహరణ. ఆమె సాహసం, సంకల్పం అనేక మందికి ఆదర్శంగా నిలిచాయి

# తెలంగాణలో పోస్టుల భర్తీకి జాప్యం దేనికి..

నల్గొండ జూన్ 17, తెలంగాణ కాంగ్రెస్ విషయంలో ఏఐసీసీ పెద్దలకు క్లారిటీ లేకుండా పోయిందా? తొమ్మిది నెలల నుంచి పోస్ట్‌ల భర్తీలో ఎందుకు కన్ఫ్యూజ్ అవుతోంది? అరకొర కమిటీతో ఇంకెన్నాళ్ళు బండి లాగిస్తారు? అత్యంత కీలకమైన పదవుల భర్తీకి ఇంకెన్నేళ్ళు పడుతుంది? పార్టీ పెద్దల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదా? లెట్స్ వాచ్. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా?.మహేష్ గౌడ్‌ను నియమించిన ఏఐసీసీ ఆయనకి టీంని సమకూర్చడానికి తొమ్మిది నెలలు పట్టింది. అయినాసరే? ఇప్పటికీ పూర్తి స్థాయిలో పీసీసీ కమిటీ నియామకం జరగలేదు. కేవలం ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను మాత్రమే నియమించి చేతులు దులుపుకుంది పార్టీ అధిష్టానం. ఇంకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్, వర్కింగ్ ప్రెసిడెంట్స్, కార్యదర్శుల్ని నియమించాల్సి ఉంది. ప్రచార కమిటీ చైర్మన్‌ని కూడా నియమిస్తారని చెప్పుకున్నా? అదికూడా పెండింగ్‌లోనే ఉంది. ఈ పోస్టులన్నిటినీ ఎప్పుడు భర్తీ చేస్తారో కూడా ఇప్పటికీ క్లారిటీ లేదు. అటు అతి ముఖ్యమైన వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఎంపిక కూడా పేచీలతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూనే ఉంది. పార్టీ నాయకత్వానికి, సీనియర్ లీడర్స్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో?.వర్కింగ్ ప్రెసిడెంట్స్ నియామకం కొలిక్కి రావడం లేదట.పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచించిన ఓ పేరును ఆమోదించేందుకు ఇన్చార్జ్? ససేమిరా అంటున్నట్టు సమాచారం. అటు పార్టీ వర్కింగ్ ప్రెసిడింగ్ పోస్టుల్లో కూడా సామాజిక న్యాయం కోసం ప్రయత్నిస్తోందట అధిష్టానం. ఈ క్రమంలో ఎస్టీల నుంచి ఎంపీ బలరాం నాయక్, మరోనేత బెల్లయ్య నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. మాదిగ సామాజిక వర్గం నుంచి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ పేర్లు పరిశీలనలో ఉన్నాయట. ఇక రెడ్ల నుంచి రోహిణ్ రెడ్డి పేరు దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఇప్పుడు పేచీ అంతా మైనార్టీ విభాగం నుంచి ఎవరిని తీసుకోవాలన్న దగ్గరేనట. అట్నుంచి ఫయాం, ఫిరోజ్ ఖాన్‌తో పాటు మరో ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల్ని వీలైనంత త్వరగా భర్తీ చేసి ప్రజల్లోకి వెళితేనే? పార్టీకైనా, ప్రభుత్వానికైనా ఉపయోగమని, ఇక ఎంత ఆలస్యం అయితే? అంత నష్టం జరిగినట్టేనని అంటున్నాయి తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు.

# సొంత సామాజిక వర్గంలో అసంతృప్తులు

హైదరాబాద్, జూన్ 17, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద ఆ సామాజికవర్గం అలకబూనిందా? ఎప్పుడూ పైచేయిగా ఉండే?. మమ్మల్ని ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ నారాజ్ అవుతున్నారా? ఇటీవల జరిగిన పరిణామాలను ఆ కుల పెద్దలు అస్సలు జీర్ణించుకోలేకపోతున్నారా? అధికార పార్టీ మీద కోపంగా ఉన్న ఆ సామాజికవర్గం ఏది? ఎక్కడ తేడా కొట్టింది? తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంటేనే?. రెడ్ల పార్టీ అని ఓ ముద్ర ఉంది. రాజకీయ వర్గాల్లో కూడా ఇదే విస్తృతాభిప్రాయం. లెక్కల ప్రకారం చూసుకున్నా కూడా? ఆ సామాజిక వర్గం ఓటు బ్యాంక్ ఎప్పుడూ? కాంగ్రెస్ పార్టీకే అండగా ఉంటుంది. అలాగే?. పార్టీలో కూడా రెడ్డి నాయకులదే పైచేయిగా నడుస్తూ ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అయినా? విభజన తర్వాత తెలంగాణలో అయినా? ఇది అనాదిగా వస్తున్నదే. తెలంగాణలో కూడా ఇప్పటిదాకా జరిగిన అన్ని పరిణామాల్లో రెడ్డి నేతలదే పైచేయి అయిందిగానీ?? ఇటీవల జరుగుతున్న పరిణామాలతో ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యత తగ్గుతోందా అన్న అనుమానాలు వస్తున్నాయట. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిన తర్వాత? సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ఇవ్వాలని డిసైడ్ అయినట్టు చెప్పుకుంటున్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా మాల, మాదిగ, బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేసింది ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఏ పదవుల భర్తీ అయినా అందులో కచ్చితంగా రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఉండేది. కానీ?తాజాగా జరిగిన మంత్రివర్గ విస్తరణలో రెడ్లకు చోటు లేకుండా పోయింది. దీంతో ఆ సామాజికవర్గం అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. పైగా ఆశావహుల్లో రెడ్డి నాయకులే ఎక్కువగా ఉండటంతో అసంతృప్త స్థాయి కూడా ఎక్కువగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇది రోజురోజుకూ పెరిగిపోతున్న క్రమంలో మరో కొత్త వాదన వినిపిస్తోంది పార్టీ వర్గాల్లో. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత జరిగే విస్తరణలో రెడ్లకు ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందని అంటున్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీలో పదవుల భర్తీ కూడా జరిగింది. ఉపాధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శి పదవుల భర్తీలో కూడా జనాభఆ ప్రాతిపదికన తీసుకున్నారు. ఇందులో 68 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు కేటాయించారు. అంతవరకు బాగానే ఉందిగానీ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు కొందరు పార్టీ నాయకులు. సామాజిక న్యాయం చేయాలన్న ఆలోచన మంచిదే గానీ పార్టీకి వెన్నెముకగా ఉన్న సామాజిక వర్గాలను దూరం చేసుకోవడం కూడా మంచిది కాదంటూ సలహాలిస్తున్నారట. అటు సోషల్ జస్టిస్ పేరుతో కనీసం ప్రభుత్వం కానీ? పార్టీ నాయకత్వం గానీ జనంలోకి వెళ్లి చర్చించే ప్రయత్నం చేయడం లేదు. తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం పనులు చేసుకుంటూ పోతోందిగానీ ఆ విషయాన్ని ఆయా వర్గాలకు చేర్చాల్సిన పార్టీ మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి కార్యాచరణ తీసుకోలేదు. దీంతో కొత్తగా అమలు చేస్తున్న సామాజిక న్యాయం కారణంగా ఏయే వర్గాలు ఎంత బెనిఫిట్ అవుతాయన్న వివరాలు కనీసం ఆ కులాలకు కూడా చేరడం లేదు. ఇలాంటి వాటిని పూర్తిస్థాయిలో చెప్పుకోగలిగినప్పుడే ఇటు పార్టీకి, అటు ప్రభుత్వానికి ఉపయోగం అన్నది నేతల అభిప్రాయం. కానీ అంతా అలా మాట్లాడుకునే వాళ్ళేగానీ క్షేత్ర స్థాయిలో చెప్పే ప్రయత్నం మాత్రం ఎవ్వరూ చేయడం లేదన్న అసంతృప్తి పెరుగుతోంది.

పార్టీకి వెన్నంటి ఉన్న సామాజిక వర్గాలకు దగ్గరవడం ఒక ఎత్తయితే మారుతున్న పరిస్థితుల్లో అనుసరించే వ్యూహాలను జనంలోకి విస్తృతంగా తీసుకుపోవడం మరో ఎత్తు. కానీ? ఆ పని మాత్రం జరగడం లేదని చెప్పుకుంటున్నారు. పార్టీ నాయకత్వం ఆ దిశగా ఆలోచిస్తేనే ఉపయోగం అన్న అభిప్రాయం బలపడుతోంది. సామాజిక న్యాయం పరంగా మెజార్టీ జనాభాకు మెజార్టీ పదవులన్న సూత్రాన్ని పాటిస్తూ పార్టీకి వెన్నుదన్నుగా ఉండే కులాలను సంతృప్తి పరచడం కత్తిమీద సామే అయినా చాలా జాగ్రత్తగా చెయ్యక తప్పదని అంటున్నారు పరిశీలకులు. దీంతో ప్రస్తుతం నారాజ్‌గా ఉన్న రెడ్లను కాంగ్రెస్ అధిష్టానం ఎలా సంతృప్తి పరుస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

### కుప్పం ఘటనపై సీఎం మండిపాటు

### నిందితులపై కఠిన చర్యకు ఆదేశం

అమరావతి కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సిఎం చంద్రబాబు ఆదేశం జారీ చేసారు. అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి చేసి ఆమెను చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ విషయంపై ముఖ్యమంత్రి జిల్లా ఎస్పీతో మాట్లాడారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశం ఇచ్చారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని జిల్లా అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశం ఇచ్చారు

# లీడర్ అంటున్న కవిత



హైదరాబాద్, జూన్ 17, (న్యూస్ పల్స్)బీఆర్ ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'లీడర్' పేరుతో ఆమె యువతకు ఆహ్వానం పలుకుతున్నారు. రాష్ట్ర స్థాయిలో యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా తాజాగా తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిం చారు. ఇప్పటి వరకు లేని ఈ కార్యక్రమానికి యువత నుంచి మహిళల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి. అయితే.. ఈ కార్యక్రమం వెనుక చాలా పెద్ద వ్యూహమే కవిత రచించి ఉంటారని తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఆమె ప్రారంభించారు. అయితే..త్వరలోనే దీనిని జిల్లాల స్థాయికి కూడా తీసుకువెళ్లనున్నట్టు కవిత చెప్పుకొచ్చారు. ఈ శిక్షణలో భాగంగా ప్రశ్నించే తత్వాన్ని, రాజకీయాలను కూడా యువతకు నేర్పనున్నారు. వాస్తవానికి బీఆర్ ఎస్ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం లేదు. కేవలం కవిత నేతృత్వంలోని జాగృతి తరఫునే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో ఆమె బీఆర్ ఎస్ నాయకత్వంపై ఎదురు దాడి చేస్తుండడం.. ఆమె తండ్రి మాజీ సీఎం కేసీఆర్ ను దేవుడు అనడం.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పడం తెలిసిందే.ఈ క్రమంలో ఆమె బీఆర్ ఎస్ జెండాను పక్కన పెట్టి జాగృతి పతకాన్ని ధరిస్తుండడం.. కార్యకర్తలు, నాయకులను కలిసినప్పుడు కూడా ఇదే పంథాలో ముందుకు సాగుతుండడం వంటివి ఆమె కొత్త అజెండాకు ఏదో పునాదులు వేస్తున్నారన్న చర్చకు బలాన్నిచేకూరుస్తున్నాయి. అయితే.. దీనిపై స్పష్టత లేకపోయినా.. ప్రస్తుతం చేపట్టిన 'లీడర్' కార్యక్రమం ద్వారా తన సైన్యాన్ని ఆమె స్వయంగా తీర్చిదిద్దుకుంటున్నారన్న చర్చ అయితే రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇలా చేయడం ద్వారా కవిత భవితను రూపొందించుకుంటున్నారని కూడా పరిశీలకులు చెబుతున్నారు. మరి ఇది నిజంగానే ఆమెకు బలాన్ని చేకూరుస్తుందా? లేక.. వ్యూహం ఏంటి? అనేది చూడాలి. ఏదేమైనా.. కవిత ప్రారంభించిన లీడర్ కార్యక్రమం ఏమేరకు సక్సెస్ అవుతుందో కూడా చూడాలి.

# కొత్తగా ఆటో రిక్షా పర్మిట్లు జారీ, రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రతిపాదన పై హర్షం

**ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ**

**దీర్ఘకాలికంగా పెండింగ్ లోఉన్న ఆటో మీటర్ చార్జీలు తక్షణమే పెంచాలి**

**కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చిన రూ.12.000/- ఆర్థిక సహాయం వెంటనే అందజేయాలి**

**బైక్ టాక్సీ లను వెంటనే నిషేధించాలి**

హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో రిక్షా పర్మిట్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం జిఓ జారీ చేసినందుకు మరియు రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వ ప్రతిపాదన ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ నేతలు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం (ఎఐటియుసి), వి.మారయ్య, మహేష్ (బిఆర్టియు,) పి.శ్రీకాంత్, అజయ్బాబు (సిఐటియు), వి.ప్రవీణ్ (టియుసిఐ), ఎం.ఎ.సలీం, నజీర్, రఫీక్ (యుటిఎడిడబ్ల్యుఎ,) పి.రాంరెడ్డి (ఐఎఫ్టియు), పి. యాదగిరి (టీఎన్టీయూసీ) ఎస్.కె.పి. జమ (జిహెచ్ఎడియు) లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. వెంకటేష్ మాట్లాడుతూ కొత్తగా ఆటో రిక్షా పర్మిట్లు జారీకి, రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు గత రెండు దశాబ్దాలుగా అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించామని, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, ఎమ్మెల్సీ ప్రో. ఏం. కోదండరాం లు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, పలుమార్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేర్చలు జరిపి జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా 60 వేల ఆటో రిక్షా పర్మిట్లు ఇవ్వడానికి ప్రభుత్వ జిఓ జారీ కృషి చేసారని అలాగే రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రతిపాదన ప్రకటింపజేశారని తెలిపారు. 2023 సంవత్సరం నుండి ఆటో మీటర్ చార్జీలు నాటి ప్రభుత్వాలు పెంచకుండా నిర్లక్ష్యం వహించడంతో ఆటో డ్రైవర్లు అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆటో మీటర్ చార్జీలు మినిమం ఛార్జి రూ.50/-, కిలోమీటర్ కు రూ. 20/- పెంచాలని, ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చిన రూ.12.000/- ఆర్థిక సహాయం వెంటనే అందజేయాలని అలాగే ఆటో డ్రైవర్ల పొట్టకొడుతున్న ఓలా, ఊబర్, రాపిడోల బైక్ టాక్సీ లను నిషేధించాలని బి.వెంకటేశం విజ్ఞప్తి చేసారు. .

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలయ్యి ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య



మంచిర్యాల ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలయ్యి ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ లోని జయశంకర్ కాలనీకి చెందిన అక్షయ్ అనే విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ గణితం సప్లిమెంటరీ పరీక్షలో ఫెయిల్ అయ్యాడు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం దాస్ తండాకు చెందిన గుగులోత్ హారిక (17) ఇంటర్ మొదటి సంవత్సరంలో బాటనీ పరీక్ష ఫెయిల్ అయ్యి సప్లిమెంటరీ రాయగా అందులోనూ ఫెయిల్ అయింది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహబత్ పూర్ గ్రామానికి చెందిన వెంకటరమణ (18) కుడా ఇంటర్ సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి అందులో ఒక్క సబ్జెక్టు ఫెయిల్ అయ్యాడు. ముగ్గురూ మనస్తాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.

## వినాయకసాగర్ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి.

## కమిషనర్ ఎన్.మౌర్య

వినాయక సాగర్ అభివృద్ధి పనుల్లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం వినాయక సాగర్ ను, కొర్లగుంట వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో స్విమ్మింగ్ పూల్, గ్లో గార్డెన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాగర్ వాకింగ్ ట్రాక్ నందు పెరిగిన మొక్కలు కత్తిరించి వాకర్స్ కు ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు. అక్కడ ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటాలని అన్నారు. సాగర్ ను పరిశుభ్రంగా ఉంచి, ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ.రవి, డి.ఈ. రమణ, రాజు, వెంకట ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## అమరావతిలో యోగా అకాడమీ

విశాఖపట్నం ఈ నెల 21న జరిగే యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా నేర్చుకోవాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. విశాఖలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతిలో యోగా అకాడమీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యకర్తలను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు అనిత, సంధ్యారాణి, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

**మాది పనిచేసే ప్రభుత్వం..**

**సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేస్తున్నాం..**

**తల్లికి వందనం పథకాన్ని ,చిత్తశుద్ధితో అమలు చేశాం.**

**.చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

చిత్తూరుసుపరిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని ఆయన తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దివాలా తీసినా.., సి.యం.చంద్రబాబు అపార అనుభవం.., పాలనా దక్షతతో తల్లికి వందనం పథకం అమలయ్యిందనీ కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని.., ఫలితంగా సర్వత్రా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.అందుకనే మాది పనిచేసే ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ఉద్ఘాటించారు.

తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు.వేసవి సెలవులు ముగిసిన తక్షణం.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ..,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చెప్పినట్టుగానే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఒకుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారో.. వారందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసి.,జూన్ 12వ తేదీనే.. విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసి, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ప్రజలకు జవాబు దారిగా పనిచేస్తున్న మా ప్రభుత్వం పనితీరును , చూసి ఓర్వలేని వైకాపా నాయకులు పనికట్టుకొని పనిచేసే ప్రభుత్వం పై బురదజల్లడం సరికాదని హితవు పలికారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారు పని చేయడం శుభపరిణామమన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తాము కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను రాబట్టి నవ్యాంధ్ర నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తామన్నారు

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.

# పార్టీ కోసం అంకితభావంతోపనిచేస్తానాగ సుబ్బారెడ్డి

**నాకు పదవి ఇచ్చిన పార్టీ నాయకులకు ధన్యవాదములు**

**కష్టపడ్డ వారికి పార్టీ గుర్తిస్తుంది :**

**ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి**



పోరుమామిళ్ల (బ్రహ్మంగారిమఠం) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో నిబద్ధతతో నిజాయితీతో పని చేస్తానని కాశీనాయన మండలం, సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన యువకుడు ఎలిచెర్లనాగ సుబ్బారెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి పదవి చేపడుతున్న ఈ సందర్భం లో తెలిపారు .సోమవారం రాత్రి పోరుమామిళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారి కి,రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గార్లు కుపూలమాల మరియు శాలువాలతో నాగ సుబ్బారెడ్డి తో పాటు ఇతర నాయకులు సత్కరించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు స్పందిస్తూ, నాగ సుబ్బారెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు కావడంతో అతనికి ఈ పదవి రావడం హర్షణీయం అని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పార్టీ అధిష్టానానికి తీసుకెళ్లి తగిన పరిష్కారాలు తీసుకురావాలని సూచించారు.ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పార్టీకి విధేయంగా పనిచేసే వారికి పదవులు తప్పకుండా వస్తాయన్నారు.

×పదవి బాధ్యత స్వీకరించిన నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి కడప జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి గారికి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారికి శాసనసభ్యురాలు వెంకట సుధా గారికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి గారికి ఇతర నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా, విబద్ధతతో అంకితభావంతో కృషి చేస్తానని నాగ సుబ్బారెడ్డి తెలిపారు

ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి , నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, కాశి నాయన మండలం జెడ్పిటిసి దేవసాని సత్యనారాయణ రెడ్డి, కాశి నాయన మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ పంగా గురివి రెడ్డి, పోరుమామిళ్ల మండలం జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్,పోరుమామిళ్ల మండల కన్వీనర్ సీఎం భాష, కాశి నాయనమండలం పార్టీ ఎం కృష్ణారెడ్డి , నరసింహారెడ్డి, గురువు రెడ్డి, గంటా రమణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ మనీ, వార్డు మెంబర్ తులసి సురేష్, బాబు, పెసల గణేష్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ షర్మిల ఫోన్ సైతం ట్యాప్ !!



హైదరాబాద్ తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలు బయటకు వస్తున్నాయి. వైకాపా అధినేత, ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లు ట్యాప్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ట్యాపింగ్ వ్యవహారంతా అత్యంత గోప్యంగా జరిగింది.వైసిపి అధికారంలో ఉన్న సమయంలో షర్మిల వాయిస్ రికార్డులు అయినట్లు సమాచారం . షర్మిల ఎవరెవరితో మాట్లాడుతుంది అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు " అన్నకు " చేరవేసారు. షర్మిల మాట్లాడే ప్రతి ఒక్కరిపై నిఘా వుంచారు. షర్మిల దగ్గరి మనుషులను పిలిపించినా ఓ సీనియర్ పోలీస్ అధికారి ద్వారా వార్నింగ్ ఇచ్చినట్లు కుడా వార్తలు వస్తున్నాయి. తన ఫోన్లు ట్యాప్ అవుతున్నట్లు అప్పట్లోనే షర్మిల గుర్తించారు.

# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం



ఏలూరు మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ప్రత్యేకంగా శక్తి టీంను ఏర్పాటు చేసిందని ,శక్తి టీం ఇన్చార్జి సీఐ సుబ్బారావు అన్నారు .ఏలూరు లోని సత్రంపాడు ప్రాంతంలో ఉన్న సాయి శ్రీ పారామెడికల్ కళాశాలలో మంగళవారం మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిఐ సుబ్బారావు శక్తి యాప్ గురించిన విషయాలపై పారా మెడికల్ విద్యార్థినులకు అవగాహన కల్పించారు

## నందవరం మండల కేంద్రంలో "వెన్నుపోటు" పుస్తక ఆవిష్కరణ చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



నందవరం, జూన్ 17: మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రంలో "వెన్నుపోటు" పుస్తక ఆవిష్కరణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే. శివారెడ్డి గారి ఆధ్వరంలో మండలంలోని మూడు రోడ్ల కూడలిలో రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, మండల సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష, మండల ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏడాది గడుస్తున్నా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని విమర్శించారు. సంక్షేమ పాలనను విస్మరించి కక్షసాధక ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.అభివృద్ధి, సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చి, అరాచక పాలనకు తెరలేపిన ప్రభుత్వం రాష్ట్రాన్ని హత్యలు, అత్యాచారాలు, నేరాలకు కేంద్రంగా మార్చిందని పేర్కొన్నారు. ప్రజలపై దాడులు చేసిన టీడీపీ నేతలపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, వైయస్సార్ కాంగ్రెస్ నేతలపై పాత కేసులను తెరచి జైళ్లకు పంపిస్తూ ప్రజలను రెడ్ బుక్ పాలన పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

ప్రభుత్వం సదుపాయాలైన పింఛన్ పెంపు, రైతు భరోసా, నేతన్న నేస్తం, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు సేవలు వంటి హామీలను పూర్తిగా విస్మరించిందని, హామీలు కేవలం మాటలకే పరిమితమైపోయాయని తెలిపారు. ఉచిత బస్సు సేవలు జిల్లాలకే పరిమితమై ఉండటం దారుణమని పేర్కొన్నారు. నాడు-నేడు, ఆరోగ్యశ్రీ వంటి ప్రజాప్రయోజన పథకాలు సక్రమంగా అమలుకావడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఒకే ఏడాదిలో రూ. 1.54 లక్షల కోట్ల అప్పు చేసిన ఈ ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. గతంలో కోవిడ్ వంటి సంక్షోభ సమయంలోనూ సంక్షేమంపై రాజీపడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పాలనను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నాశనం చేసిందని విమర్శలు గుప్పించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండాలని, పాలనలో పారదర్శకత, ప్రజా అనుకూల ధోరణి పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నందవరం సర్పంచ్ తోట సావిత్రి, మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు, పెద్ద కొత్తిలి సర్పంచ్ శివన్న, ఎంపీటీసీ కోతి ఈరన్న, హెచ్. బాపురం హరి రెడ్డి, గురూజాల నరసింహ రెడ్డి, రాయిచోటి నరసింహ రెడ్డి, పల్లె శంకర్ రెడ్డి, చిన్న కొత్తిలి సోమన్న, జగ్గాపురం నరసరాజు,ఎల్లా గౌడ్,మీసలా సంపత్ గౌడ్,ధర్మపురం సుధాకర్,యువనాయకులు సూర్యప్రకాష్ రెడ్డి,ఇబ్రహీంపురం ప్రకాష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

## గోనెగండ్లలో "వెన్నుపోటు" పుస్తక ఆవిష్కరణ చేసిన వైసీపీ శ్రేణులు




గోనెగండ్ల, జూన్ 17: గళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మెరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏడాదైనా అమలు చేయకపోవడం ద్వారా ప్రజలకు నిజమైన వెన్నుపోటు పొడిచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోనెగండ్ల మండల అధ్యక్షులు కె.వి. కృష్ణ రెడ్డి ,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు టి.మురళి నాయుడు ,యువ నాయకులు ఇమ్రాన్ నవాజ్ "వెన్నుపోటు" పేరుతో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను పేర్కొంటూ ప్రచురించిన పుస్తకాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన కె.వి. కృష్ణ రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు టి.మురళి నాయుడు, యువనాయకులు టి. ఇమ్రాన్ నవాజ్ లు... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ఏడాది కాలంగా ప్రజలను మోసం చేస్తోందని, సంక్షేమం అనే మాట మరిచి కక్షపూరితంగా పాలన సాగిస్తోందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చి.. అరాచకాలు, హత్యలు, అత్యాచారాలు, నేరాలకు ఆస్థానంగా రాష్ట్రాన్ని మార్చేసిన పరిస్థితిని ప్రస్తావించారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై దాడులు జరగడంతోనూ టీడీపీ నేతలపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, అదే వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులపై పాత కేసులను తిరిగి తెరచి జైళ్లకు పంపిస్తూ రెడ్ బుక్ పాలన పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు.పింఛన్ పెంపు ఒక్కటే 'సూపర్ సిక్స్' అని చెప్పే చంద్రబాబు ప్రభుత్వానికి మిగిలిన హామీల పరిసరాలే తెలియవా? అంటూ మండిపడ్డారు. తల్లికి వందనం పథకం, రైతు భరోసా, నేతన్న నేస్తం, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు సేవలు... ఇవన్నీ కేవలం మాటలకే పరిమితమై ఉన్నాయని, ఉచిత బస్సు కూడా జిల్లాలకే పరిమితం అని వివరించారు. నాడు-నేడు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మొత్తానికి ఏడాదిలోనే రూ.1.54 లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలకు ఏ సంక్షేమ పథకాన్ని నెరవేర్చలేకపోయిందని, ఇకనైనా కూటమి ప్రభుత్వం మాట తప్పకుండా పరిపాలన సాగించాలని సూచించారు. గతంలో కోవిడ్ వంటి సంక్షోభ పరిస్థితులలోనూ సంక్షేమ కార్యక్రమాలపై రాజీపడని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను గుర్తు చేస్తూ, ప్రస్తుత పాలన అంతా ప్రజల నమ్మకాన్ని విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చికెన్ రాజా, మాజీ మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, కే మాబూ వలి, మాజీ ఉప సర్పంచ్ నద్దిముల్లా, బదిలీ ఉస్మాన్ సాబ్, కమల్ భాష, హైదరాబాద్ వలి, రంగన్న నాయుడు, బి మన్సూర్, మునెప్ప తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపిటీసీ ఆత్మహత్యాయత్నం

రాజన్న సిరిసిల్ల తంగళ్ళపల్లి మండలం అంకుశాపూర్ మాజీ ఎం.పి.టి.సి.కుంటయ్య ఆత్మహత్యాయత్నం చేసాడు. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తన భూమిని కబ్జాచేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించాడు. వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్ రాసి వాట్సాప్ స్టేటస్ లో పెట్టి కుంటయ్యపురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో లొకేషన్ ట్రేస్ చేసి అపస్మారక స్థితిలో ఉన్న కుంటయ్యను పోలీసులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమం గా వుండడంతో ప్రైవేట్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వేధింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ ను కోరుతు సూసైడ్ నోట్ నాసాడు. కుంటయ్యకు భార్య విజయ ఇద్దరు కూతుర్లు భార్గవి, దీక్షిత ఉన్నారు.

## కొండాపూర్ మల్టీ లెవల్ ఫ్లై ఓవర్ ను పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్

హైదరాబాద్ గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి టూ కొండాపూర్ మల్టీ లెవల్ ఫ్లైఓవర్ త్వరలో అందుబాటులోకి రానుంది. ఆ పనులను జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ మంగళవారం పరిశీలించారు. త్వరలో ఈ ఫ్లైఓవర్ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. జీహెచ్ంఎసి 178 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్ నిర్మాణం చేసింది. 1.2 కిలోమీటర్ల పొడవు. 24 మీటర్ల వెడల్పు.ఆరు లేన్ల తో ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే గచ్చిబౌలి ప్రాంతం లో ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన థర్డ్ లెవెల్ ఫ్లైఓవర్ ఇది. ఓఆర్ఆర్ నుండి కొండాపూర్, హఫీజ్ పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు రాకపోకలు ఈజీ కానున్నాయి. ఫ్లైఓవర్ ద్వారా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు కనెక్టివిటీ మెరుగయింది. కొండాపూర్ నుంచి ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే వారికి గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా ఫ్లైఓవర్ పై నుంచి జర్నీ సులభం కానుంది..

### రేషన్ షాపుల ముందు నిరుపేదల పడికాపులు

రామాయంపేట మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రేషన్ షాప్ ల వద్ద నిరుపేదలు ఇబ్బందులు పడి కాపులు కా స్తున్నారు. మూడు నెలల రేషన్ బియ్యం కోసం ఉదయం 6 గంటల నుండి కాళీ బస్తాలు క్యూ లైన్ లో పెట్టి బియ్యం కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. షాపులో బియ్యం ఉన్నప్పటికీ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో రేషన్ సరఫరా చేయడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులు స్పందించి తమకు రేషన్ బియ్యం సరఫరా చేయాలని కోరుతున్నారు..

## కాంగ్రెస్ వి అవగాహన లేకుండా కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు

### విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం జరిగింది.





బీజేపీ ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన ఒక సువర్ణ అధ్యాయం గా అభివర్ణించారు . జాతీయ స్థాయిలో కాంగ్రెస్, రాష్ట్రంలో వైసీపీ ఉనికిని కోల్పోతున్నాయి . వికసిత్ భారత్ కి అమృత కాలం. పేదల సంక్షేమం భారత దేశం గౌరవం నిలబెడుతూ ప్రధాని పాలన కొనసాగుతుంది. రైతుల సంక్షేమం కొరకు ప్రధాన ధ్యేయం గా పాలన ఉంటుంది. ఆర్థిక రంగంలో 4వ స్థానానికి ప్రధాని మోదీ తీసుకొచ్చారన అన్నారు. సేవా,సంక్షేమ కార్యక్రమాలతో ఆత్మ నిర్భర్ భారత్ గా మోదీ పరిపాలిస్తున్నారు .జల జీవన్, ఆయుష్మాన్ భారత్, ఇలా అనేక కేంద్ర పథకాలతో పేదలకి మంచి చేస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటంలో గత ప్రభుత్వలకి భిన్నంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తో రక్షణ రంగంలో ఎంత ప్రగతి సాధించామో ప్రపంచ దేశాలకి చాటి చెప్పామని అన్నారు. మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా లో భాగంగా రక్షణ రంగంలో కావలసిన పరికరాలని మనం సమకుర్చుకున్నాం. చినాబ్ నది పై సాంకేతిక పరిజ్ఞానం తో వంతెన నిర్మాణం చేపట్టడం జరిగింది. మోదీ పాలన లో ఆర్థిక వ్యవస్థ రాబోయే రోజుల్లో 3వ స్థానానికి రానుంది. నారీ వ్యవస్థలో మైనారిటీ మహిళలకి, మహిళలకి సముచిత స్థానాన్ని కలిపించారు. ఆపరేషన్ సింధూర్ లో ఇద్దరు మహిళలు నాయకత్వం వహించి సుదీర్ఘ కాలం తరువాత జనగణన కి గజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కులగణన చేపట్టడం జరిగింది. వీటిపై అవగాహన లేకుండా కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తుంది. ప్రపంచం దేశాలకి భారత దేశాన్ని విశ్వ గురు దేశంగా చూపించేలా మోదీ చేసారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం నాయకత్వం లేదు. దేశ అభివృద్ధి పై కాంగ్రెస్ అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. యోగా దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు భారత దేశం వైపు చూసేలా మోదీ చేసారు . ప్రపంచ రికార్డ్స్ లో అరుదైన రికార్డు సొంతం చేసుకునేలా మోదీ ప్రణాళికలు చేసారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే ఎక్కువ సంఖ్యలో యోగా చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు .

రాష్ట్ర ప్రజలందరూ యోగా లో భాగస్వామ్యం అవ్వాలని బీజేపీ పిలుపినిస్తుందని అన్నారు.

ఈ పాత్రికేయుల సమావేశంలో బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం తదితరులు పాల్గొన్నారు

### భాషల ఆధారంగా భారతదేశం విడిపోవడాన్ని భరించలేం: ఉపరాష్ట్రపతి.జగదీప్ ధన్ఖడ్

### ౨ జాతీయ విద్యా విధానం ఒక గేమ్ ఛేంజర్- అన్ని రాష్ట్రాలు దాన్ని అమలు చేయాలి



న్యూఢిల్లీ, జూన్ 17ప్రపంచంలోనే అత్యంత ఉత్కృష్టమైన భారతదేశాన్ని భాషల ఆధారంగా విడదీయడాన్ని భరించలేమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్?ఖడ్? అన్నారు. దేశ భవిష్యత్తు, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుని ఈ భయంకరమైన 'తుఫాన్?'ను అధిగమించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం 2020ని అమలుచేయాలనిపిలుపునిచ్చారు. ఎందుకంటే ఇది విద్యారంగంలో ఒక ?'గేమ్? ఛేంజర్?' అవుతుందని, దేశాభివృద్ధిని మరింతగా పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఎందుకు ఇతర భాషలంటే వ్యతిరేకత?పుదుచ్చేరి విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్?గా ఉన్న జగదీప్ ధన్?ఖడ్? ఎవరి పేరు చెప్పకుండా పరోక్ష విమర్శలు చేశారు. దేశంలో కొంత మందికి ఇతర భాషలు అంటే వ్యతిరేకత ఉందని విచారం వ్యక్తం చేశారు."గత దశాబ్దకాలంలో జరిగిన అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్? ప్రపంచంలోనే అత్యంత ఆకాంక్షాత్మక దేశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశాన్ని భాష పేరిట ఎలా విభజించగలుగుతాం?" అని ఆయన ప్రశ్నించారు.ఇండియా గ్రేట్?

ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారత్?లో ఉన్నన్ని భాషలు లేవు. సంస్కృతానికి ప్రపంచ ప్రాముఖ్యత ఉంది. మన దేశంలో పాలీ, ప్రాకృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, బెంగాలీ, అస్సామీ అనే 11 శాస్త్రీయ భాషలు ఉన్నాయి.

"పార్లమెంట్?లో సభ్యులు 22 భాషల్లో ప్రసంగించడానికి అనుమతిస్తారు. మన భాషలు దేశ సమగ్రతను సూచిస్తాయి. సనాతన ధర్మం ఒకే ఉన్నత లక్ష్యం కోసం కలిసి పనిచేయడానికి బోధిస్తుంది" అని జగదీప్? ధన్?ఖడ్ అన్నారు. 'మన దేశ గమ్యస్థానాన్ని చూడండి. భవిష్యత్?ను పరిగణనలోకి తీసుకోండి. భాషల పేరిట దేశాన్ని విడదీయాలనే వాదనను అధిగమించండి' అని ఆయన కోరారు.గేమ్? ఛేంజర్?

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని, ఇది ఒక గేమ్ ఛేంజర్ అవుతుందని అన్నారు."జాతీయ విద్యా విధానంలో ఏమి ఉందో గ్రహించాలి. దీనిని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మన అబ్బాయిలు, అమ్మాయిలు వర్క్?షాప్?ల ద్వారా ఈ జాతీయ విద్యా విధానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పూర్తిగా తెలుసుకోవాలి.

'జాతీయ విద్యావిధానం ప్రపంచంలోనే అత్యుత్తమ విధానం. ఇది విద్యార్థులు తమ ప్రతిభను, సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ఒకటి కంటే ఎక్కువ కోర్సులు నేర్చుకోవడానికి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని ఆయన అన్నారు.

రాజ్యాంగ నిర్మాతలు భాషల విషయంలో రాజకీయ ఘర్షణలు అవసరం లేకుండా విధానాన్ని రూపొందించారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు

## బడి బయట పిల్లలు పనిలో కాదు పాఠశాలలో ఉండాలి



ఆదిలాబాద్ బడి బయట పిల్లలు పనిలో కాదు పాఠాశాలల్లో ఉండాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల కార్మికులను గుర్తిస్తున్నామని చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ తెలిపారు. బాల కార్మికులను గుర్తించడానికి మంగళవారం పట్టణంలోని రెస్టాంటరెన్స్, పండ్లు దుకాణాల్లో, స్క్రప్ దుకాణాల్లో ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన బాల కార్మికులను గుర్తించి తల్లిదండ్రులతో పాటు వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గుర్తించిన బడి బయట పిల్లలను వారు ఉంటున్న కాలనీల్లోని సమీప ప్రభుత్వ పాఠశాలు, కేజీబీవీల్లో చేర్పించారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మిలించేందుకు బాలల పరిరక్షణ సమితి కృషి చేస్తుందని అన్నారు. కలెక్టర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దుకాణాల్లో తనిఖీ చేసి వారిని గుర్తిస్తున్నామని అన్నారు. బడి బయట ఉండకుండా వారి భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. వ్యాపారులు కూడా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారు చట్ట పరంగా శిక్ష అర్హులు అవుతారని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను పాఠశాల్లో చేర్పించి వారికి విద్య, బుద్దులు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పై అనిత, కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ సుదీప్ రెడ్డి, అవుట్ రిచ్ వర్కర్ ఆశ్వీని, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ రామకృష్ణ, సీఆర్పీ భానుప్రకాష్, షూర్ ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ కె.వినోద్, కానిస్టేబుల్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ రీజినల్ సెంటర్ లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము). జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 17 : ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు జిల్లా కేంద్రం లోని టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, పి.జి. విద్యార్థులకు, ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 19-06-2025 గురువారం నాడు ఉదయం. 10.00 గంటలకు జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ కార్యాలయంలో నందు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా కేంద్రం లో టాస్క్ రీజినల్ సెంటర్ ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతలో ప్రతిభ నైపుణ్యాలు పెంపొందించడానికి టాస్క్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు హైదరాబాద్, ములుగు, వరంగల్ లలోని సాబిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, %జాూాూ4ఖ, %టాటా స్ట్రైవ్, జస్ట్‌డియల్, జప్సొవి కమ్యూనికేషన్, %ఎఔఔ% ఫైనాన్స్, పాన్యుక్ బయో ఆర్గానిక్స్, ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్ %ఖుఎ%, ఆదిత్య ఆర్గానిక్ ఈ సి ఓ టెక్నాలజీ, %హాూాఎ% సొల్యూషన్స్, %ఖ్రూ=% డెవలప్మెంట్ కంపెనీ లలో.....ట్రైనీ, ప్రాసెస్ అసోసియేట్, హెచ్ఆర్ రోల్స్, ట్రైనీలు, బిడిఇ, ప్లేస్‌మెంట్ మేనేజర్, నాన్ వాయిస్ ప్రాసెస్, సాఫ్ట్వేర్ డెవలపర్, డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్స్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్, ఫుడ్ అండ్ పానీయాలు స్టీవార్డ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ మరియు బిడిఇ, %ఔఙ ఎ% టెలి సేల్స్, హెచ్ఆర్ రిక్రూటర్లు %ఎ% బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఆఫీసర్లు, టెలి-మార్కెటింగ్ ఆఫీసర్లు, %ఎ% ఫీల్డ్ సేల్స్ ఆఫీసర్లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ %ఎ% అడ్మిన్ ఎగ్జిక్యూటివ్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, గ్రూప్ లీడర్, %ఎ% టీమ్ లీడర్, ట్రైనీ %ఎ% అసోసియేట్, టెలి-కాలర్లు, మార్కెటింగ్ మేనేజర్లు, %ఎ% బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ కు తెలియజేసినారు.

ఈ యొక్క జాబ్ మేళా అవకాశాన్ని జిల్లా కేంద్రం లోని టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వారి యొక్క కుటుంబానికి తోడ్పాటుగా ఉండి సమాజంలో ఒక గౌరవప్రదంగా గుర్తింపుతో జీవించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఇతర సమాచారం కొరకు ములుగు టాస్క్ సెంటర్ కోఆర్డినేటర్ మురళి సెల్ నెంబర్. 96184 49360 కు సంప్రదించగలరు.

## పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక.

### రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లు.

### పేదవాడి కలను సాకారం చేస్తున్నాం.

### ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 17 : పారదర్శకంగా, పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం వాజేడు రైతు వేదిక లో, వెంకటాపురం మార్కెట్ యార్డులో వేరు వేరు గా వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అందజేశారు.

ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. వాజేడు, వెంకటాపురం మండలాలలో ఏ ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మండలంలలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామం లో ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మొదటి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందని, రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.



ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీ దృష్టిలో ఉంచాలని అన్నారు.

ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని, ఇందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ల చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి సూర్య నారాయణ, మండల ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 61 వేల 666 మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలురైతు భరోసా నిధులు జమ.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 17 : చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్న దని.. ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 61 వేల మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటన లో తెలిపారు

జిల్లాలో 86234 మంది రైతులకి గాను 103 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా 61666.( 48 కోట్లు) మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని, మిగిలిపోయినటువంటి రైతులకు వారం పది రోజులు లోపల వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు జమ చేయబడతాయని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

హైదరాబాద్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని పలు బీసీ, కుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ విషయమై రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచేందుకు 18న నగరంలోని ధర్నా చౌక్ మహా దీక్ష చేపట్టనున్నట్లు తెలిపాయి. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామన్నాయి. బషీర్ బాగ్ లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు డి. సురేశ్, కె. జనార్దన్ గౌడ్, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## సర్క్యులర్ ఎకానమీపై సీఎం చంద్రబాబు సమీక్ష

విజయవాడ సర్క్యులర్ ఎకానమీపై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై సమీక్షలో చర్చ జరిగింది. రాష్ట్రంలో 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ యోచన చేస్తోంది. 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 11 రంగాలపై రాష్ట్రం దృష్టి పెట్టింది. మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల నుంచి సర్క్యులర్ ఎకానమీ సృష్టించేలా కేంద్రం కార్యాచరణ రూపొందించింది. వీటికి అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.

## యోగా శరీరాన్ని, మనస్సును, శ్వాసను ఆలోచనలను ఏకం చేస్తుంది: శ్రీ ఓం ప్రకాశ్ స్వర్ణ

### యోగా సంగం కార్యక్రమాన్ని నిర్వహించిన పీఐబీ, సీబీసీ కార్యాలయం

### మహిళల ఆరోగ్యంపై యోగా ప్రభావం' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం 'వార్త' నిర్వహణ






17 జూన్ 2025యోగా అనేది భారతీయ ప్రాచీన సంప్రదాయాన్ని ప్రతిబింబించే గొప్ప ఆధ్యాత్మిక పరిచయం అని, ఇది శరీరాన్ని, మనస్సును, శ్వాసను, ఆలోచనలను ఒకే దారిలో ఉంచేలా చేస్తుందని ప్రముఖ యోగా గురువు శ్రీ ఓం ప్రకాశ్ స్వర్ణ అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పత్రికా సమాచార కార్యాలయం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయాలు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు యోగా అవగాహన కార్యక్రమం 'యోగా సంగం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ లోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యోగా అనేది కేవలం వ్యాయామంగా కాకుండా, సంపూర్ణ జీవన విధానంగా పనిచేస్తుందని ఆయన స్పష్టంగా వివరించారు.యోగా అనేది కేవలం శారీరక సాధనమే కాకుండా, మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుంది. యోగాను రోజువారీ జీవనశైలిలో భాగంగా చేస్తే శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. యోగా అనేది మనకు ఆరోగ్యాన్ని,మానసిక ప్రశాంతతను కలిగించే సమగ్ర సాధన పద్ధతి.యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యకర జీవన శైలిని అలవరుచుకోవటం, మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవటం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయంలోని అధికారులు, ఉద్యోగులకు అవగాహన కల్పించినట్లు పిఐబి , సిబిసి అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ తెలిపారు.

మహిళా జర్నలిస్టులు, ఉద్యోగుల కోసం 'హార్మోన్ల నుండి హృదయం వరకు: మహిళల ఆరోగ్యంపై యోగా ప్రభావం' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం 'వార్త' నిర్వహించారు. శారీరక, మానసిక శ్రేయస్సుపై దృష్టి సారించిన ఈ సమావేశానికి దాదాపు 50 మంది జర్నలిస్టులు, మహిళా ఉద్యోగులు హాజరయ్యారు. పిఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి స్వాగతం పలుకుతూ, యోగా వంటి సంపూర్ణ ఆరోగ్య అభ్యాసాల ప్రాముఖ్యతను తెలిపారు.

నేచర్ క్యూర్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు డా.వైష్ణవి మహిళల ఆరోగ్య సమస్యలకు సంబంధించి ప్రాణాయామం, ఆసనాలు సహా యోగా పద్ధతులను ప్రదర్శించారు. నాడి శోధన, అనులోమ్ విలోమ్ వంటి శ్వాస పద్ధతుల ద్వారా ఒత్తిడి నుంచి ఏ విధంగా ఉపశమనం కలిగుతుందో వివరంగా తెలిపారు.

# మణికొండ ముష్కిన్ చెరువును కాపాడండి




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 17 జూన్ 2025**మణికొండ మునిసిపాలిటి పుప్పాలగూడ పరిధి లోని ముష్కిన్ చెరువు ఒకప్పుడు సర్వే నెంబర్ 376, 255, 257, 258, 259 మరియు 260 ల ప్రకారం 52 ఎకరాలు ఉండవలసిన చెరువు అన్యక్రాంతమై 12 ఎకరాలకు కుదించుకు పోయిందనీ స్థానికులు తెలియ చేశారు. హైడ్రా మరియు హెచ్.ఎం.డి.ఏ వారు చేపట్టిన ముష్కిన్ చెరువు అభివృద్ధి పనులను మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, సంగం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, యాలాల కిరణ్, జై రామ్, సుమనళిని, బాబురావు, కందడ ప్రవీణ్ కుమార్, చెరుకూరి బాలాజీ, రమణ మూర్తి తది తరులు పరిశీలించడం జరిగింది. ఈ విషయమై మూడు నెలల క్రితం పర్యటించి నప్పుడు ముష్కిన్ చెరువును కాపాడాలని దీన్ని అభివృద్ధి చేసి ప్రజలకు పర్యాటక ప్రాంతంగా అందుబాటు లోకి తీసుకు రావాలని కోరడమైనది. ప్రస్తుతము సర్వే నెంబర్ 259లో ముష్కిన్ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ బండు నిర్మించి అభివృద్ధి చేస్తున్నారని, ఈ బండ్ కడుతున్న కారణంగా సహజ నీటి ప్రవాహానికి అడ్డుకట్టగా మారే ప్రమాదం ఉంది. ఇకపోతే ఈ బండ్ ఆనుకొని వర్షపు నీరు పారడానికి కాలువ తవ్వుతున్న దృశ్యాలు కనపడ్డాయి. ఈ కాలువ ద్వారా వర్షపునీరు కన్నా రాబోయే కాలంలో ఆ పక్కనే చిన్న మురికి కాలువ ద్వారా ప్రవహిస్తున్న మురుగు నీరు పొంగి ఈ కాలువలో ప్రవేశించి రాబోయే కాలం ముష్కిన్ చెరువు మొత్తం మురుగు నీరు నిండే అవకాశం ఉంది. చుట్టు పక్కల నుంచి ప్రవహించే మురుగు నీరుకి సరియైన వ్యవస్థ నిర్మించకుండా వదిలేస్తే ఆ మురుగు నీరు



మొత్తం ముష్టి చెరువును ముంచెత్తే అవకాశం ఉంది. ఇకపోతే చుట్టుపక్కల తుమ్మ చెట్లు పెరిగిన కారణంగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు తెలియ జేయడం, వారిని నివారించడానికి వెళ్ళినప్పుడు వారు స్థానికుల మీద మరియు ఇప్పుడు అభివృద్ధి పనులు చూస్తున్న సూపర్వైజర్ల మీద దాడి చేయ బోయినట్టు తెలిసింది. గతంలో కూడా ఈ అసాంఘిక కార్యక్రమాల గురించి మరియు అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రం గురించి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి నప్పటికీ ఏ రకమైన చర్యలు చేపట్టక పోవడం అసాంఘిక కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్టు ఉంది. హాల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ ఎదురుగుండా ఉన్న రెడీ మిక్స్ ప్లాంట్ ను గౌరవ హైకోర్టు మూసి వేయమని ఒక నెలన్నర క్రితం తీర్పు ఇచ్చినప్పటికీ ఆ రెడీ మిక్స్ ప్లాంట్ ముందు ఉన్న రోడ్డును వారు ధ్వంసం చేసిన దానికి వారిపై మణికొండ మున్సిపాలిటీ వారు ఏ రకమైన చర్యలు చేపట్టక పోవడం మరియు ఆ రోడ్డును పునర్నిర్మించక పోవడం వారి పరిపాలన తీరును తెలియ జేస్తుంది. కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న మురుగునీటి వ్యవస్థ, అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టడం మరియు రోడ్డును పునర్ నిర్మించాలని చెప్పి బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేస్తోన్నారు.

## అల్లాపూర్ డివిజన్ వార్డు ఆఫీస్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు..ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 17 :** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి వార్డు ఆఫీస్ నందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా యూసఫ్ నగర్ స్మశాన వాటిక పరిశీలించి మౌలిక సదుపాయాలకి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు అక్కడే సూచనలు చేశారు. అనంతరం రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాన్ని పరిశీలించి జరుగుతున్న పైప్లైన్ పనులు పూర్తి చేసి దానిపై మట్టి వేసి ఎక్కడి కక్కడ చెట్లు వేసి సుందరీకరణ చేసే విధంగా మొక్కలు నాటాలని సూచన చేశారు. అనంతరం వార్డ్ ఆఫీసు నందు జరిగిన అధికారులతో సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి అందించగా సంబంధిత అధికారులకు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ ఒకప్పుడు ట్రాఫిక్ సమస్య, వర్షం వస్తే బురదతో అస్తవ్యస్తంగా ఉండేదని కానీ నేడు ఎక్కడికక్కడ సిసి రోడ్లు నిర్మించుకుని నీటి పైప్లైన్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకున్నాం అని అన్నారు. ఇంకా కొన్ని కొన్ని చోట్ల ఉన్న పెండింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.మైసమ్మ చెరువును అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు 66 కోట్ల రూపాయలతో పనులు కూడా చేపట్టామని డ్రైనేజ్ వాటర్ ఎట్టి పరిస్థితుల్లో చెరువుల్లో కలవకుండా పటిష్ట ప్రణాళికలు చేపట్టామని ఈ సందర్భంగా వివరించారు.శబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో కట్ట నిర్మించడం వల్ల అక్కడ నీరు నిలవకుండా ఉంటుందని వర్షాలు వచ్చినా కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు . గత పది ఏళ్ల కాలంలోనే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి మంత్రి కేటీఆర్ సహకారంతో అల్లాపూర్ లో ముస్లిం, హిందూ స్మశాన వాటికలు.. ఎక్కడికక్కడ కమ్యూనిటీ హాల్స్, పార్కులు, ఇండోర్ స్టేడియంలు, సిసి రోడ్లు, నీటి పైప్లైన్లు డ్రైనేజ్ వ్యవస్థను దాదాపు 80% పూర్తి చేసుకోగలిగామని ఆనాడు అంత వేగంగా చేసుకోబట్టే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉందని గుర్తు చేశారు. ఇంకా పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ,అన్ని విభాగాల అధికారులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వేములవాడ రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భక్తుల రాకపోకల నేపథ్యంలో ఈ మార్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ భద్రత చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సూపరింటెంట్ మహేష్ బి గీతే మంగళవారం రోజున స్వయంగా రంగంలోకి దిగారు. రోడ్డు వెడల్పు జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. ఆయా ప్రాంతాల్లో విధుల్లో నిమగ్నమైన పోలీస్ సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. రహదారి విస్తరణకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ, యాత్రికులకు అవగాహన, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురు కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ప్రజల క్షేమమే తమకు ప్రథమ ప్రాధాన్యమని, ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# అమృత్ కాల్ అభియాన్ సంబరాలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 17 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలంలో అమృత్ కాల్ సంబరాలు, ఘనంగా పార్టీ నాయకులు జరుపుకున్నారు, గడిచిన 11 సంవత్సరాలలో నరేంద్ర మోడీ పాలనలో, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో, భాజపా నాయకులు, అమృత్ అభియాన్ సంబరాలు ఘనంగా జరుపుకుంటున్నారు, ఇందులో భాగంగా పుల్కల్ మండల పరిధిలో గల ముది మాణిక్యం, గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో, పలు రకాల మొక్కలు నాటి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, అనంతరం స్థానిక విలేకరులతో, బిజెపి మండల అధ్యక్షుడు నవీన్, మాట్లాడుతూ, 11, సంవత్సరాల కాలంలో మోడీ నేతృత్వంలో, దేశం అగ్రరాజ్యాల సరసన నిలిచిందని ఆయన అన్నారు, భారతదేశ అభివృద్ధిని పరుగులు పెట్టేస్తున్న, నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు, అంతేకాకుండా శత్రు దేశాలు మన దేశంపై, కన్నెత్తి చూడకుండా, ఉలిక్కిపడేల ఆపరేషన్ సింధూర్, వారు సంతోషం వ్యక్తం చేశారు,సబ్ క సాత్, సబ్ క వికాస్, అన్న నినాదంతో కొనసాగుతున్న, నినాదంతో అన్ని వర్గాల వారికి, సమన న్యాయం జరిగే విధంగా, తమ మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో, బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని, ఆయన ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నవీన్, ఉపాధ్యక్షులు నర్సింలు, గ్రామ మాజీ ఉప సర్పంచ్, చంద్రారెడ్డి, మాజీ డైరెక్టర్ బ్యాతలు, ఓబిసి మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.....

# కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

### ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 17:**ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వానికి పెను భారమైన పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రగతి కోసం సంక్షేమ కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో అమలవుతాయని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షామీర్పేట్ మండలంలోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లో మంగళవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరైనారు. మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడుతూ ఆర్థిక భారం ఉన్న పేదల సంక్షేమం విడువమని, ఇచ్చిన హామీలను పక్కాగా నెరవేరుస్తామని అన్నారు. అన్ని పార్టీలకతీతంగా ఎంతో పెద్దఎత్తున ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావడంఈ కార్యక్రమాన్ని పండుగగా చేసుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. జిల్లాలో మొత్తం 805 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 5 లక్షల 93 వేల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఛీఫ్ విప్ పంపిణీ చేసారు. మేడ్చల్ మండలంలో 139 లబ్దిదారులకు రూ. 1,39,16,124/-, శామీర్ పేట్ మండలంలో 71 మంది లబ్దిదారులకు రూ.71,08,236/-. మూడుచింతలపల్లి మండలంలో




27 మంది లబ్దిదారులకు గాను రూ.27,03,132/-, కీసర మండలంలోని 136 మంది లబ్దిదారులకు రూ.1,36,15,776/-, కాప్రా జవహార్ నగర్ మండలానికి గాను 81 మంది లబ్దిదారులకు రూ.81,09,396/-, ఘట్కేసర్ మండలంలో 131 మంది లబ్దిదారులకు రూ.1,31,15,196/-, మేడ్ పల్లి మండలానికి గాను 220 మంది లబ్దిదారులకు రూ. 2,20,25,520/-ల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి మేడ్చల్ జిల్లా కళాకారులు ప్రభుత్వ పథకాలపై పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.



ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, ఘట్కేసర్ తహసీల్దారు రజిని, కీసర తహసీల్దారు అశోక్, మూడుచింతపల్లి తహసీల్దారు నర్సింహారెడ్డి, కాప్రా తహసీల్దారు సుచరిత, మేడ్పల్లి తహసీల్దారు హసీన, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ.

### ఇప్పటివరకు మొత్తం 150 మందికి చెక్కులు అందజేశాం. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టుతున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, వేములవాడ ఆర్టీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటివరకు వేములవాడలోని 150 మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడ పట్టణంలోని ఇంకా చాలామంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారని, వారికి అట్టి చెక్కులు అందజేస్తామని ఆర్డిఓ చెప్పారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ తో వ్యక్తి గత స్వేచ్ఛను భంగం కలిగించడం దుర్మార్గమైన చర్య..సత్యం శ్రీరంగం

### తప్పు చేసిన వారెవరైనా శిక్షార్హులే చట్టం నుండి తప్పించుకోలేరు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 17 :** జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫోన్ ట్యాపింగ్ లో భాగంగా నా వ్యక్తిగత మరియు పొలిటికల్ నెంబర్ రెండు ఫోన్ నెంబర్లు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో 2023 ఎన్నికల సమయంలో నవంబర్ 14 నుండి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 600 ఫోన్లు ట్యాపింగ్ చేసారని కాంగ్రెస్ పార్టీ నాయకులవి 450 పైన మిగితావి వివిధ రంగాల వారివి ట్యాపింగ్ చేసారని సిఐ చెప్పారని అన్నారు. అందులో నా నెంబర్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో కేసీఆర్, ఆనాటి పాలకుల ఆలోచన ప్రతిపక్ష పార్టీలు బ్రతకొద్దని, ట్యాపింగ్ ఆయుధంతో రాజకీయ నేతలను, సినీ ప్రముఖులను, వ్యాపారవేత్తలను, న్యాయ మూర్తులను అందరిని బ్లాక్ మెయిల్ చేసి అందరి జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని బ్లాక్ మెయిల్ చేసి రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్టంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. రాష్టంలో బిఆర్ఎస్ గత 8 ఏళ్లపాటు ఫోన్ ట్యాపింగ్ లు చేసారని, ఆ నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అని,అదే జరుగుతుంది అని అన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ లో ఎస్ బిఐ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుని మిగితా నిందితులందరిని వెంటనే శిక్షించాలి డిమాండ్ చేసారు.

## సింగరేణి హై స్కూల్ స్వర్ణోత్సవాల థీమ్ సాంగ్ ఆవిష్కరణ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 17:**సింగరేణి ఎయిడెడ్ హై స్కూల్, కళ్యాణిఖని స్వర్ణోత్సవాలు – (50 సంవత్సరాలు) సేవా పథం పురస్కరించుకొని మంగళవారం మందమర్రి ఏరియా కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యంత వైభవంగా థీమ్ సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ హాజరై, సింగరేణి విద్యా సంస్థలను ప్రతిబింబించే, విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రతిఫలించే ఈ థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్. శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు జె పురుషోత్తం తదితర ఎడ్యుకేషన్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవంతం చేశారు. ఈ థీమ్ సాంగ్ ద్వారా సింగరేణి పాఠశాలల విలువలు, విద్యా విధానం, సేవా గమనాన్ని ప్రతిబింబించే సందేశాన్ని విద్యార్థులకు అందించే విధంగా రూపొందించబడిందని నిర్వాహకులు తెలిపారు.

## వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ చౌరస్తాలో " వికసిత్ భారత్ సంకల్ప సభ "





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున ప్రధాన మంత్రిగా 11 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి, అభివృద్ధి పనుల గురించి, కరపత్రాలు పంపిణీ చేస్తూ బిజెపి నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వేములవాడ అర్బన్ మండల బిజెపి అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ 81 కోట్ల మందికి గరీబ్ కళ్యాణ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్ బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నాలుగు కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం, 15 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు హర్ ఘర్ జల్ యోజన ద్వారా మంచినీటి నల్ల కలెక్షన్లు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 51 కోట్లకు పైగా ప్రజలకు బీమా, ప్రధానమంత్రి స్వనిధి యోజన ద్వారా 68 లక్షల కు పైగా వ్యాపారులకు పూచికత్తు లేని రుణాలు, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు 6000 ల చొప్పున 3.7 లక్షల కోట్ల పంపిణీ, ఫసల్ బీమా యోజన ద్వారా 1.7 లక్షల కోట్లకు పైగా బీమా క్లెయిమ్, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం, రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టారని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయని, కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తామే కట్టిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిని గుర్తించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగోజు శంకర్, గుండె కర్ల లక్ష్మణ్, గోనె భాస్కర్, రేగుల పరుశురాం, ఏరుగొక్కుల రమేష్, రెడ్డి వేణి శ్రీనివాస్, కొలనూరి సంజీవరెడ్డి, పోచంపల్లి భాను, ముదాం శ్రీనివాస్, కంసాని రాము, దామోదర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ నూతన ఈవోకు ఆలయ ఉద్యోగుల యూనియన్ ఘన సన్మానం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఇటీవల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడకు నూతనముగా కార్యనిర్వాణాధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి రాధాబాయిని రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో కూరగాయల శ్రీనివాస్ అధ్యక్షతన ఉద్యోగులందరూ కలిసి ఘనంగా సన్మానించారు.

అర్చక ఉద్యోగుల బృందం ఈవో రాధా బాయ్ కి వేదొక్త ఆశీర్వచనం అందజేయగా, మినిస్టీరియల్ సిబ్బంది నూతన ఈవోకు పుష్ప గుచ్చం అందజేశారు.

ఇట్టి కార్యక్రమంలో వివిధ కేడర్లకు చెందిన ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లల చదువుకు 50% రాయితీ కల్పించాలి..ఎర్ర యాకన్న



**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 17:**మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ పిల్లలకు చదువులో 50% రాయితీ కల్పించాలని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని విద్య శాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర యాకన్న మాట్లాడుతూ జిల్లాలో పనిచేసే జర్నలిస్టులందరికి ఎలాంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని, కావున జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో చదువు కొరకు 50% రాయితీ కల్పించాలని ఆమెను కోరారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీలు నాగుల అంజిబాబు, సుజాత, సభ్యులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో 3 వ రోజు కొనసాగుతున్న కూల్చివేతలు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో రాజన్న దేవాలయం నుండి మూల వాగు బ్రిడ్జి వరకు మంగళవారం మూడవ రోజు కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులు. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు. రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో సోమవారం ఉదయం 6:00 నుండి నిరంతరాయంగా కొనసాగుతున్న144 వ సెక్షన్. రోడ్డు వెడల్పు లో భాగంగా భూ నిర్వాసితులు ఇప్పటికే 100 మందికి పైగా నష్టపరిహార చెక్కులు తీసుకున్న బాధితులు. విద్యుత్ సరఫరా నిలిపివేసి నిర్మాణాలు తొలగిస్తున్న సిబ్బంది.

## బద్ది పోచమ్మ ఆలయంలో కిక్కిరిసిన భక్తులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం రోజున భక్తులతో కిక్కిరిసిపోయింది. సోమవారం రోజున తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది రాజన్న భక్తులు మంగళవారం రోజున బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం మొక్కలు సమర్పించి వేలాది మంది భక్తులు బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం రోజున వేకువజాము నుండే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి, డప్పు చప్పుల మధ్య లయబద్ధంగా నృత్యాలు చేస్తూ, ఊరేగింపుగా బద్ది పోచమ్మ ఆలయ వద్దకు చేరుకుని క్యూలైన్ల ద్వారా వెళ్లి, నెత్తిన బోనంతో సుమారు రెండు గంటల సమయం పిల్లాపాపలతో సమయాన్ని వెచ్చించి బద్ది పోచమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, అమ్మవారిని దర్శించుకుని తరించినారు. భారీ సంఖ్యలో బద్ది పోచమ్మ ఆలయానికి భక్తులు చేరుకోవడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో సందడిగా మారినాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రాజన్న ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసినారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన -మందమర్రి ఎస్.ఐ శివనీతి రాజశేఖర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, జూన్ 17:** ప్రతి ఒక్కరికీ ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉండాలని మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ పోలీసులు నిర్వర్తించే విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మరియు



మైనర్ డ్రైవింగ్ వల్ల ఎదురయ్యే నష్టాలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.అదేవిధంగా, హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి విద్యార్థుల చేత మామిడి పండ్లను పంపిణీ చేయించారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే ప్రయత్నం చేశారు.

ఈ కార్యక్రమంలో మందమర్రి ఏఎస్ఐ మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం )** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణోత్సవం ఆలయంలో 13-06-2025 శుక్రవారం నుండి తేదీ17-06-2025 మంగళవారం వరకు లోక కళ్యాణర్ధం అధ్యయనోత్సవాలు నిర్వహించారు. మంగళవారం రోజు17-06-2025 న ఉదయం 11.55 నిమిషాలకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణోత్సవం " భక్తోత్సవం ఆలయ అర్చక స్వాములు ప్రధాన అర్చకులు నమిలికొండ ఉమేష్ శర్మ ( స్థానాచారి ఇంచార్జ్ ), ప్రధాన అర్చకుడు సురేష్, గణేష్ శర్మ, శివశర్మ, మరిగంటి గిరీలు, వైభవంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి - సదస్యం నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు. రాత్రి 8.30 నిమిషాల నుండి ఏకాంత సేవలో ఉత్సవ సమాప్తి జరుగును.



ఈ కార్యక్రమంలో కన్యాదాతలుగా రాచకొండ భాను- క్రాంతి దంపతులు వ్యవహరించారు. ఆలయ ఇన్చార్జి ఈవో రాధా బాయ్, పర్యవేక్షకులు ఊడెపు రాజు పాల్గొన్నారు

# భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్నటువంటి ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గారు




**పరకాల నియోజకవర్గం ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 17 :** రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నూతన చట్టం తీసుకు వస్తామని హామి ఇచ్చినట్లుగా రాష్ట ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం , పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కార్యక్రమం లో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చందుపట్ల రాజిరెడ్డి గారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

సన్నచిన్నకారు రైతులను ద్రృష్టిలో ఉంచుకొని,రైతులకు హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు,రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు నూతన భూ భారతి చట్టం తీసుకు రావడం జరిగింది అని,తరాలుగా సాగు చేసుకుంటూ పట్టాలు లేని రైతులందరికి ప్రజా ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వబోతుందని,గత ప్రభుత్వ హయంలో రైతులందరికి సబ్సిడిలను ఇవ్వకుండా మోసం చేసిందని,ప్రజా ప్రభుత్వం రైతుల మేలుతో పాటు ప్రతి రైతు శ్రేయస్సు కు కృషి చేస్తుందని ప్రజల కోసం పరితపించే ప్రజా ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు..ఈ కార్యక్రమంలో పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి గారు, రెవెన్యూ సిబ్బంది,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక రైతులు తదితరులు పాల్గోన్నారు.

# అమ్మబాట అంగన్వాడి బాటలో కార్యక్రమంలో అక్షరాభ్యాసం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా: సదాశివపేట/అమ్మ బాట అంగన్వాడి బాట అనే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామంలో సదాశివపేట సిడిపిఓ చంద్రకళ ఆధ్వర్యంలో 36 మంది పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజి ఐఐసి చైర్మన్ శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి,సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి,హాజరయ్యారు,నిర్మల జగ్గారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి

సరస్వతి దేవి పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు,అనంతరం వారు చదువు యొక్క ప్రాముఖ్యత తాను చిన్న వయసులో చదివిన విధానము వివరించారు,ఒత్తిడితో కూడిన విద్య వద్దు ఆటపాటలతో కూడిన అంగన్వాడి ముద్దు అని ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి ప్రతి ఒక్క తల్లిదండ్రు కూడా తన చిన్న పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేయటం జరుగుతుంది చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు,సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడీలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం గురించి పిల్లల తల్లిదండ్రుల ఉద్దేశించి మాట్లాడారు,ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ పోషణ అభియాన్ డిస్టిక్ కోఆర్డినేటర్ సౌమ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్ధన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇసుఫ్ సొసైటీ డైరెక్టర్ శంకర్,ఆత్మకూర్ లోకల్ సూపర్వైజర్ లింగమణి ఇతర సూపర్వైజర్లు,పంచాయతీ కార్యదర్శి మౌనిక, మాజీ సర్పంచ్ గంగన్న,అంగన్వాడీ టీచర్లు,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా మలేరియా డెంగు రాకుండా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము, ములుగు.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 17 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు నిర్వహించారు. గత సంవత్సరం మలేరియా డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో ఫీవర్ సర్వే, ఆంటీ లార్వా స్ప్రే, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నీటి నిలువలపై మూతలు పెట్టడం, నీటి గుంటలలో ఆయిల్ బాల్ వేయడం లాంటి చర్యలతో మలేరియా డెంగు వ్యాధులపై నిరంతర నిఘా పెట్టాలని, జిల్లాలో ఏ గ్రామంలోనైనా మలేరియా, డెంగు వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే లార్వాలను తొలగించడం, ఆంటీ లర్వస్ప్రే చేయడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం లాంటి చర్యలు వెంటనే చేపట్టాలని, కీటక జనిత నియంత్రణ కార్యక్రమంలో పనిచేస్తున్న సబ్ యూనిట్ ఆఫీసర్స్ కు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆంటీ లార్వాస్ప్రే టీనోపాస్ మరియు మలేరియా చికిత్స మందులను అందుబాటులో ఉండేటట్లు చూడాలని తెలిపారు. అంతేగాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా పరీక్షలు చేసే మైక్రోస్కోప్ ల పనితీరును సమీక్షించాలని వివరించారు. మండలాల వారిగా పంచాయతీరాజ్ శాఖలోని గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులకు కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగు దోమల పుట్టుక మరియు అరికట్టే చర్యలపై , మీటింగ్ నిర్వహించి వివరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి అవసరమైన వారికి శిక్షణ కూడా ఇప్పించాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు దోమలు కుట్టకుండా మరియు పుట్టకుండా చేయు చర్యలపై నిరంతర అవగాహన కల్పించే బాధ్యత సబ్ యూనిట్ ఆఫీసర్లదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీటకజనిత నియంత్రణ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్ తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ డెమో సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు , సురేష్ బాబు సబ్ యూనిట్ ఆఫీసర్స్ డిఇఓ సతీష్ పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలతో చేతినిండా ఉపాధి

**గడువులోగా మొదటి చీర అందించాలి**

**రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలి**

**బతుకమ్మ చీరల బకాయిలు 280 కోట్లు చెల్లించాం**

**రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసాము**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమలో ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించిన విప్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ - 17 (ప్రజాబలం ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని గణేష్ నగర్ లో ఉన్న మామిడాల నారాయణ, కొండ సుభాష్ కు మరమగ్గాల యూనిట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి మంగళవారం చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడారు. వేముల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తదితర కార్మికులతో ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ మాట్లాడారు. ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారని? వారానికి ఎంత ఆదాయం వస్తుందని? అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతున్నాయని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు.

కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామని వెల్లడించారు.ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు 280 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారు అని ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు అవసరమైన ఆర్డర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

**టెక్స్టైల్స్ పార్క్ యజమానులతో సమావేశం**

సిరిసిల్ల సమీపంలోని టెక్స్టైల్స్ పార్క్ యజమానులతో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా టెక్స్టైల్స్ పార్క్ యజమానులు తమకు ప్రభుత్వం నుంచి మరిన్ని వస్త్రం ఉత్పత్తి ఆర్డర్లు ముందస్తుగా ఇవ్వాలని, తమ సమస్యలు పరిష్కరించాలని

చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ ను కోరారు. వివిధ శాఖలకు అవసరమైన ఆర్డర్స్ అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నాణ్యతతో వస్త్రాలు ఉత్పత్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్ వెంకటేశ్వర్ రావు,

ఏడీ రాఘవరావు, వివిధ మ్యాక్స్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు యజమానులు ఆసాములు, టెక్స్టైల్స్ పార్క్ యజమానుల సంఘం అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com